# నిజం చెప్తుతాం

Nijam Cheputham

తెలుగు దినపత్రిక





## అమెజాన్‌కు కర్నూలు ఫోరం షాక్

ఆన్‌లైన్ షాపింగ్ దిగ్గజం అమెజాన్‌కు కర్నూలు జిల్లా వినియోగదారుల ఫోరం గట్టి షాకిచ్చింది. ఓ వినియోగదారుడికి తప్పుడు ఉత్పత్తిని పంపి, ఆ తర్వాత కోర్టు ఆదేశాలను సైతం బేఖాతరు చేసినందుకు తీవ్రంగా స్పందించింది. ఈ కేసులో ఏకంగా ముగ్గురు అమెజాన్ డైరెక్టర్లపై నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ చేస్తూ సంచలన తీర్పు వెలువరించింది.


సూర్యాపేట | శుక్రవారం | 24-10-2025 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 4 | సంచిక:254 | పేజీలు: 4 | వెల: రూ.1/-




### బీఆర్ఎస్ అభ్యర్థి గెలుపు లక్ష్యంగా

# పని చేయాలి

- జూబ్లీహిల్స్ ఉపఎన్నిక.. ఎర్రవల్లిలో కేసీఆర్ కీలక సమావేశం
- పార్టీ అభ్యర్థి గెలుపు దిశగా ఇప్పటికే ప్రజల్లో సానుకూల స్పందన
- అనుసరించాల్సిన వ్యూహాలు, ఎత్తుగడలు, కార్యాచరణకు సంబంధించి, అధినేత కేసీఆర్ సమావేశంలో సమీక్షించి నేతలకు దిశానిర్దేశం

**హైదరాబాద్,అక్టోబర్23,(నిజం చెప్తుతాం)**
జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉప ఎన్నిక నేపథ్యంలో బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత గోపీనాథ్ గెలుపు లక్ష్యంగా పార్టీ అధినేత కేసీఆర్ అధ్యక్షతన సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఉప ఎన్నిక కోఆర్డినేటర్లుగా ఉన్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, సహా పార్టీ సీనియర్ నేతలు మాజీ మంత్రులు హరీశ్ రావు, తలసాని శ్రీనివాస్ యాదవ్, టి. పద్మారావు, మహ్మద్ మహమూద్ అలీ పాల్గొన్నారు. వీరితో పాటు జూబ్లీహిల్స్ నియోజకవర్గ పరిధిలోని అన్ని డివిజన్ల, క్లస్టర్ల ఇంచార్జులు పాల్గొన్నారు. ఈ సమావేశం సందర్భంగా పార్టీ అభ్యర్థి గెలుపు దిశగా ఇప్పటికే ప్రజల్లో సానుకూల స్పందన వ్యక్తమవుతున్న నేపథ్యంలో క్షేత్రస్థాయిలో ఇప్పటి వరకు కొనసాగుతున్న ప్రచారం సంబంధిత అంశాల మీద అధినేత కేసీఆర్ కు ఇంచార్జీలు రిపోర్ట్ చేయనున్నారు.

### రేవంత్ జూబ్లీహిల్స్ నివాసం

# సెటిల్మెంట్లకు అడ్డా

- మంత్రి వేధింపుల వల్లే.. ఐపీఎస్ అధికారి రిజ్వీ వీఆర్ఎస్ తీసుకున్నారు.
- అధికారులను వేధించడం కాంగ్రెస్ ప్రభుత్వానికి అలవాటు.
- సీఎం రేవంత్ రెడ్డి నివాసం.. సెటిల్ మెంట్లకు అడ్డా: కేటీఆర్
- నీకింత.. నాకింత అనే సెటిల్ మెంట్లు తప్ప.. రాష్ట్రంలో పాలన లేదు.
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



అధికారులను వేధించడం కాంగ్రెస్ ప్రభుత్వానికి అలవాటని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. మంత్రి జూపల్లి వేధింపుల వల్లే ఐపీఎస్ అధికారి రిజ్వీ వీఆర్ఎస్ తీసుకున్నారని స్పష్టం చేశారు.

**హైదరాబాద్,అక్టోబర్23,(నిజం చెప్తుతాం)**
మంత్రుల విభేదాల మధ్య అధికారులు నలిగిపోతున్నారని కేటీఆర్ సూచించారు. మిగిలిన అధికారులు కూడా జాగ్రత్తగా ఉండాలని కేటీఆర్ కోరారు. మంత్రుల ఒత్తిడికి తలొగ్గి అధికారులు తప్పులు చేస్తే తర్వాత మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందని ఆయన హెచ్చరించారు. అవినీతికి పాల్పడిన ఒక ఓఎస్ డీని స్వయంగా మంత్రి తన కారులో తీసుకెళ్లి రక్షించారని కేటీఆర్ ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాసం సెటిల్ మెంట్లకు అడ్డాగా మారిందని కేటీఆర్ ఆరోపించారు. నీకింత.. నాకింత అనే సెటిల్ మెంట్లు తప్ప.. రాష్ట్రంలో పాలన లేదని మాజీ మంత్రి కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పారిశ్రామికవేత్తను తుపాకీతో బెదిరించినట్లు స్పష్టంగా తెలుస్తోందని ఆయన వెల్లడించారు. తుపాకీతో బెదిరించిన మాట వాస్తవమని మంత్రి కూతురు స్వయంగా చెప్పారని తెలిపారు.



### ఢిల్లీలో భారీ

# ఎన్‌కౌంటర్

- బీహార్‌కు చెందిన నలుగురు మోస్ట్ వాంటెడ్ గ్యాంగ్‌స్టర్ల హతం
- మృతులు సిగ్మా గ్యాంగ్ సభ్యులుగా గుర్తింపు
- బీహార్ ఎన్నికల వేళ భారీ కుట్రకు ప్లాన్ చేస్తున్నట్లు ఆరోపణలు

**న్యూఢిల్లీ,అక్టోబర్23,(నిజం చెప్తుతాం)**
దేశ రాజధాని ఢిల్లీలో ఈ తెల్లవారుజామున భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. బీహార్ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో పెద్ద కుట్రకు పథకం రచిస్తున్నారన్న ఆరోపణలు ఎదుర్కొంటున్న నలుగురు మోస్ట్ వాంటెడ్ గ్యాంగ్‌స్టర్లను పోలీసులు మట్టుబెట్టారు. ఢిల్లీ, బీహార్ పోలీసులు సంయుక్తంగా ఈ ఆపరేషన్ నిర్వహించారు.



### ఆర్బీఐ బంగారం

# కొనుగోళ్ల జోరు

- 880 టన్నుల మైలురాయిని దాటిన ఆర్బీఐ పసిడి నిల్వలు
- ఈ ఆర్థిక సంవత్సరం తొలి ఆరు నెలల్లో 600 కిలోల బంగారం కొనుగోలు

**న్యూఢిల్లీ,అక్టోబర్23,(నిజం చెప్తుతాం)**
భారత రిజర్వ్ బ్యాంక్ (ఆర్బీఐ) తన పసిడి నిల్వలను భారీగా పెంచుకుంటోంది. ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న అనిశ్చిత పరిస్థితుల నేపథ్యంలో, సురక్షితమైన పెట్టుబడిగా భావించే బంగారం కొనుగోళ్లను వేగవంతం చేసింది. ఫలితంగా, ఆర్బీఐ వద్ద ఉన్న బంగారం నిల్వలు 880 మెట్రిక్ టన్నుల మైలురాయిని దాటాయి. ఇందులో జూన్ నెలలో 0.4 టన్నులు, సెప్టెంబర్ నెలలో 0.2 టన్నులు (200 కిలోలు) సమీకరించింది.

### జర్నలిస్టులకు కేటాయించిన స్థలాన్ని

# కాపాడిన హైడ్రా

- 38 ఎకరాల భూమి చుట్టూ కంచె నిర్మాణం
- పేట్‌బషీరాబాద్‌లో జర్నలిస్టుల భూమికి హైడ్రా కంచె
- సర్వే నంబర్ 25/2లోని 38 ఎకరాల స్థలానికి భద్రత




**హైదరాబాద్,అక్టోబర్23,(నిజం చెప్తుతాం)**
మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కుత్బుల్లాపూర్ మండలం పేట్‌బషీరాబాద్‌లో జర్నలిస్టులకు కేటాయించిన విలువైన ప్రభుత్వ భూమి అన్యాక్రాంతం కాకుండా అధికారులు చర్యలు చేపట్టారు. సర్వే నంబర్ 25/2లో ఉన్న 38 ఎకరాల స్థలం చుట్టూ హైడ్రా బుధవారం కంచె ఏర్పాటు చేసింది. అక్రమ కట్టడాలు, కబ్జాలు పెరిగిపోతున్నాయన్న ఫిర్యాదుల నేపథ్యంలో హైడ్రా రంగంలోకి దిగింది. ఈ 38 ఎకరాల భూమిని 2008లో రాష్ట్ర ప్రభుత్వం జవహర్‌లాల్ నెహ్రూ జర్నలిస్ట్స్ మ్యూచువల్లీ ఎయిడెడ్ కోఆపరేటివ్ హౌసింగ్ సొసైటీకి కేటాయించింది.

### మా దేశ భద్రతను మేమే

# చూసుకుంటాం

- ఇజ్రాయెల్ అమెరికా రక్షిత ప్రాంతం కాదన్న ప్రధాని నెతన్యాహు



**అక్టోబర్23,(నిజం చెప్తుతాం)**
ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు కీలక వ్యాఖ్యలు చేశారు. ఇజ్రాయెల్ తన భద్రతను తానే చూసుకుంటుందని ఆయన స్పష్టం చేశారు. “ఇజ్రాయెల్ అమెరికా రక్షిత ప్రాంతం కాదు, మా భద్రతా నిర్ణయాలను మేమే తీసుకుంటాం” అని ఆయన వ్యాఖ్యానించారు.

### ఏపీ దశ మార్చనున్న

# హైస్పీడ్ రైల్వే..

- రూ.5.42 లక్షల కోట్లతో రెండు భారీ కారిడార్లు
- హైదరాబాద్ నుంచి బెంగళూరు, చెన్నైకి రెండు హైస్పీడ్ రైల్ కారిడార్ల ప్రతిపాదన
- రాష్ట్రంలోని 11 జిల్లాలను కలుపుతూ 15 కొత్త స్టేషన్ల ఏర్పాటు



**అమరావతి,అక్టోబర్23,(నిజం చెప్తుతాం)**
ఏపీలో రవాణా వ్యవస్థ రూపురేఖలను మార్చేసేందుకు దక్షిణ మధ్య రైల్వే (ఎస్సీఆర్) ఒక భారీ ప్రణాళికను సిద్ధం చేసింది. హైదరాబాద్ నుంచి బెంగళూరు, చెన్నై నగరాలను కలుపుతూ రెండు ప్రతిష్ఠాత్మకమైన హైస్పీడ్ ఎలివేటెడ్ రైల్ కారిడార్ల నిర్మాణానికి రూట్ మ్యాప్‌ను ఖరారు చేసింది. గంటకు 350 కిలోమీటర్ల వేగంతో రైళ్లు ప్రయాణించేలా ఈ ప్రాజెక్టులను రూపొందించారు. ఈ రెండు ప్రాజెక్టుల మొత్తం అంచనా వ్యయం రూ.5.42 లక్షల కోట్లు కాగా, ఇందులో సింహభాగం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచే వెళ్లనుండటం విశేషం. మొత్తం 1,365 కిలోమీటర్ల పొడవైన ఈ రెండు కారిడార్లలో సుమారు 767 కిలోమీటర్ల మార్గం ఏపీ భూభాగంలోనే నిర్మితం కానుంది. ఈ ప్రాజెక్టులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా 15 ప్రత్యేక రైల్వే స్టేషన్లను కూడా ఏర్పాటు చేయనున్నారు హైదరాబాద్-బెంగళూరు మార్గానికి రూ.2.38 లక్షల కోట్లు, హైదరాబాద్-చెన్నై మార్గానికి రూ.3.04 లక్షల కోట్ల వ్యయం అవుతుందని అధికారులు అంచనా వేశారు.




### రష్యాపై కఠిన వైఖరి ప్రదర్శించిన

# అమెరికా

- రెండు అతిపెద్ద చమురు కంపెనీలపై భారీ ఆంక్షలు
- పుతిన్ నిజాయతీగా లేరంటూ ట్రంప్ తీవ్ర అసంతృప్తి
- బుడాపెస్ట్‌లో జరగాల్సిన పుతిన్-ట్రంప్ భేటీ రద్దు

**అక్టోబర్23,(నిజం చెప్తుతాం)**
ఉక్రెయిన్‌తో శాంతి చర్చల విషయంలో రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ నిజాయతీగా, నిక్కచ్చిగా వ్యవహరించడం లేదని నిర్ధారణకు వచ్చిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, రష్యాపై కఠిన చర్యలకు ఉపక్రమించారు. రష్యాకు చెందిన రెండు అతిపెద్ద చమురు సంస్థలపై భారీ ఆర్థిక ఆంక్షలు విధిస్తున్నట్లు బుధవారం ప్రకటించారు.



### రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా

# క్షీణించాయి

- గోరక్ష చేస్తున్న ప్రశాంత్ సింగ్ పై కాల్పులు జరపడం బాధాకరం
- ఓట్లు, డబ్బుల కోసమో ప్రశాంత్ సింగ్ ఇలా చేశారని చెప్పడం సరికాదు
- కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్

**హైదరాబాద్,అక్టోబర్23,(నిజం చెప్తుతాం)**
ఘట్‌కేసర్‌లో కాల్పుల ఘటనలో గాయపడిన ప్రశాంత్‌సింగ్ (సోను)ని కలవడానికి కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్, కె. లక్ష్మణ్, ఇతర బీజేపీ నాయకులతో కలిసి సికింద్రాబాద్‌లోని యశోద ఆసుపత్రికి వెళ్లారు. అనంతరం బండి సంజయ్ మీడియాతో మాట్లాడుతూ... గోరక్ష చేస్తున్న ప్రశాంత్ సింగ్ పై కాల్పులు జరపడం బాధాకరం అన్నారు. ఓట్లు, డబ్బుల కోసమో ప్రశాంత్ సింగ్ ఇలా చేశారని చెప్పడం సరికాదని ఆగ్రహం వ్యక్తం చేశారు.




### ఉగ్రవాదులు స్వాతంత్ర్య

# యోధులా?

- ఐరాసలో మరోసారి పాకిస్థాన్ వక్రబుద్ధి
- ఉగ్రవాదులను స్వాతంత్ర్య యోధులుగా అభివర్ణన
- పాక్ ద్వంద్వ నీతిని తీవ్రంగా ఖండించిన భారత్

**అక్టోబర్23,(నిజం చెప్తుతాం)**
అంతర్జాతీయ వేదికపై పాకిస్థాన్ మరోసారి తన వక్రబుద్ధిని ప్రదర్శించింది. భారత్‌పై దాడులకు పాల్పడుతున్న ఉగ్రవాదులను ‘స్వాతంత్ర్య యోధులు’గా చిత్రీకరించి, వారి చర్యలను సమర్థించేందుకు విఫలయత్నం చేసింది. అయితే, పాకిస్థాన్ కుటిల ప్రయత్నాన్ని భారత్ తీవ్రంగా తిప్పికొట్టింది.

# బీసీ జేఏసీ చైర్మన్‌గా ఆర్ కృష్ణయ్య అనర్హుడు..

**- తక్షణమే కృష్ణయ్య బీజేపీ ఎంపి పదవికి రాజీనామా చెయ్యాలి.**

**- తమిళనాడు తరహాలో బీసీ రిజర్వేషన్ల సాధన కోసం పోరాటం...**



సోమాజిగూడ, అక్టోబర్ 23(నిజం చెప్తాం): స్థానిక సంస్థల ఎన్నికల్లో 42శాతం రిజర్వేషన్ల కోసం రాజకీయ ప్రమేయం లేని నిస్వార్ధ పోరాటం కోసం బీసీ లకు ఒక కార్యాచరణ రూపొందించడమే లక్ష్యంగా తమిళనాడు తరహాలో ఉద్యమాన్ని రూపొందించనున్నట్లు మహాజన సేన అధ్యక్షుడు తీగల ప్రదీప్ గౌడ్ తెలిపారు. గురువారం రోజు సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తమిళనాడులో పార్టీలు ఏవైనా, సంఘాలు ఏవైనా బీసీ రిజర్వేషన్ సాధనకు ఏకతాటిపైకి వచ్చారు అన్నారు. తెలంగాణలో పార్టీల నాయకత్వాలకు బీసీ రిజర్వేషన్ల కల్పన విషయంలో చిత్తశుద్ధి కరువైందన్నారు.తెలంగాణ ప్రభుత్వం సైతం న్యాయ సలహాలు తీసుకోకుండా కోర్టును సంప్రదించడం ఎంతవరకు సమంజసం అన్నారు.కేంద్ర ప్రభుత్వానికి అవకాశం ఉన్నా ఎందుకు ముందుకు రావట్లేదో సమాధానం చెప్పాలన్నారు. ఇక్కడి పరిస్థితులను కేంద్రంకు తెలియజేయడంలో స్థానిక బీజేపీ నాయకత్వం వైఫల్యం కనిపిస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్రం నుండి ఒక అఖిల పక్షాన్ని కేంద్ర ప్రభుత్వం వద్దకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకెళ్లాలని, తెలంగాణ కు చెందిన కేంద్ర మంత్రులు,బీజేపీ ఎంపి లు అందుకు చొరవ తీసుకోవాలన్నారు.బీసీ జేఏసీ చైర్మన్ గా ఆర్ కృష్ణయ్య అనర్హుడు అని అన్నారు. బీజేపీ ఎంపి గా కొనసాగుతూ బీసీ జేఏసీ ని ఎలా నడిపిస్తారని ప్రశ్నించారు. వర్కింగ్ చైర్మన్ పదవి ఎక్కడి నుండి వచ్చింది అన్నారు. తక్షణమే బీజేపీ ఎంపి పదవికి కృష్ణయ్య రాజీనామా చెయ్యాలని, ఏదో ఒక పార్టీకి కొమ్ము కాసే విధంగా బీసీ జేఏసీ ఉండొద్దని జాజుల శ్రీనివాస్ గౌడ్ కు విజ్ఞప్తి చేశారు. రిజర్వేషన్ల సాధనతో పాటు,బీసీ లకు రాజ్యాధికారమే లక్ష్యంగా మహా జన సేన పోరాటం చేస్తుందని ఆయన తెలిపారు. తీగల ప్రదీప్ గౌడ్, షణ్ముగరావు తదితరులు పాల్గొన్నారు.

# ఉన్నత విద్యాభివృద్ధికి ఎన్ఎంఎంఎస్ స్కాలర్షిప్లు దోహదం

**- జిల్లా సైన్స్ అధికారి సిద్ధారెడ్డి**




సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ ప్రతినిధి అక్టోబర్ 23(నిజం చెపుతాం)పట్టుదలతో చదివి ఎన్ఎంఎంఎస్ స్కాలర్షిప్ సాధన దిశగా విద్యార్థులు నిరంతరం ప్రయత్నం చేయాలని జిల్లా సైన్స్ అధికారి సిద్ధారెడ్డి అన్నారు . గురువారం నాడు జడ్పిహెచ్ఎస్ నారాయణఖేడ్ పాఠశాలలోని ఎనిమిదో తరగతి విద్యార్థులకు యూత్ ఫర్ సేవా వాలంటీర్ చంద్ర శేఖర్ ఆచార్య ఆధ్వర్యంలో పరీక్ష సామాగ్రిని అందజేశారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ విద్యార్థులకు వివిధ స్కాలర్షిప్లు అందజేయడం కోసము అనేక పరీక్షలు ఉంటాయని అలాంటి పరీక్షలలో విద్యార్థులు తమ ప్రతిభను చాటి ఆర్థిక ఇబ్బందులు లేకుండా ముందుకు సాగాలన్నారు. ఎన్ఎంఎంఎస్ పరీక్ష ద్వారా ఎంపికైన విద్యార్థులకు 12వ తరగతి వరకు ప్రతి సంవత్సరం స్కాలర్షిప్లు అందజేస్తారన్నారు . ఈ కార్యక్రమంలో ఎంఈఓ విశ్వనాథ్ ,పాఠశాలల హెచ్ఎంలు మన్మధ కిషోర్ , యాదవ రెడ్డి , ఉపాధ్యాయులు యాదగిరి, రాజయ్య, రాజశేఖర్ ,చంద్రశేఖర్ ఆచార్య, ధన్ సింగ్ ,చరణ్ సింగ్ , సత్తయ్య,శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ డి. ఓంప్రకాష్‌కు ఘన సన్మానం



సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ ప్రతినిధి అక్టోబర్ 23(నిజం చెపుతాం) ఇటీవల గౌరవ డాక్టరేట్ పట్టా అందుకున్న డాక్టర్ డి. ఓంప్రకాష్ గారిని గురువారం నారాయణఖేడ్ పట్టణంలో ఇండియన్ నేషనల్ హ్యూమన్ రైట్స్ స్టేట్ కోఆర్డినేటర్ డాక్టర్ డిగ్గే బాబు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డాక్టర్ డిగ్గే బాబు మాట్లాడుతూ..డాక్టర్ ఓంప్రకాష్ గారు సామాజిక సేవా కార్యక్రమాల్లో ఎప్పుడూ ముందుండి పనిచేస్తున్నారు. అన్నదాన కార్యక్రమాలు, రక్తదానం, మానవ హక్కుల పరిరక్షణ, సేవా కార్యక్రమాలతో పాటు అన్ని రంగంలో ఆయన చేస్తున్న కృషి ప్రశంసనీయమన్నారు. నారాయణఖేడ్‌లో సామాజిక సేవ అనగానే గుర్తుకొచ్చేది ఓంప్రకాష్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో స్టేట్ సెక్రటరీ ఆనంద్, ఖైసార్, సురేష్ గౌడ్, పండరి, రాహుల్, నవీన్, రాకేష్, హఫీజ్ తదితరులు పాల్గొన్నారు.

# సోయాబీన్ కొనుగోలు వెంటనే ప్రారంభించాలి



నేరడిగొండ అక్టోబర్23(నిజం న్యూస్, ప్రతినిధి) : సోయాబీన్ పంట కొనుగోలును ప్రభుత్వం తక్షణమే ప్రారంభించాలని భారతీయ జనతా పార్టీ (బీజేపీ) నేరడిగొండ మండల అధ్యక్షులు ఆకుల రాజశేఖర్ డిమాండ్ చేశారు. ఈ రోజు నిర్వహించిన పత్రికా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, రైతులకు పంట చేతికి వచ్చి 20 రోజులు గడుస్తున్నప్పటికీ ప్రభుత్వం కొనుగోలు ప్రక్రియను ప్రారంభించకపోవడంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు."రైతులు స్థానిక మార్కెట్ యార్డులలో పంటను ఆరబోసి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు," అని రాజశేఖర్ అన్నారు. కొనుగోలు ఆలస్యం కావడంతో కొందరు రైతులు తప్పనిసరి పరిస్థితుల్లో ప్రైవేటు వ్యాపారులకు తక్కువ ధరకే పంటను అమ్ముకుని నష్టపోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.రైతులు మరింత నష్టపోకుండా ఉండేందుకు ప్రభుత్వం వెంటనే సోయాబీన్ కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని ఆయన కోరారు. లేనిపక్షంలో, రైతులతో కలిసి ఆందోళనలు చేపడతామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# గుత్పాల గ్రామంలో గాలి కుంటూ వ్యాధి టీకాలు వేస్తున్న డాక్టర్లు



నేరడిగొండ అక్టోబర్ 23(నిజం న్యూస్, ప్రతినిధి) : అదిలాబాద్ జిల్లా నేరడిగొండ మండలంలోని గుత్పాల గ్రామంలో ఈరోజు ఉదయం నేరడిగొండ మండల పశు వైద్య డాక్టర్ రాథోడ్ జీవన్ ఆధ్వర్యంలో పశు వైద్య శాఖ సిబ్బందితో కలిసి గ్రామంలో గల ఆవులకు,బర్రెలకు,దూడలకు,మేకలకు,గొర్రెలకు, పశువులకు గాలికుంటు వ్యాధి టీకాలను వేశారు. పశు వైద్య డాక్టర్ రాథోడ్ జీవన్ గ్రామ ప్రజలతో మాట్లాడుతూ గాలు కుంటివ్యాధి నివారించడానికి పశువులకు ప్రతి ఒక్కరూ టీకాలు వేయించాలని సూచించారు. ఇందులో వి ఎల్ ఓ వెంకటరమణ, గోపాలమిత్ర కూన సురేష్, ఎల్ ఎస్ ఏ అరుణ్, ఓఎస్ శివ ఉన్నారు.

# ఘనంగా సినీ హీరో ప్రభాస్ జన్మదిన వేడుకలు




నేరేడుచర్ల, 23/నిజం చెపుతాం న్యూస్: పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ జన్మదిన వేడుకలను నేరేడుచర్ల ప్రభాస్ ఫ్యాన్స్ అసోసియేషన్ మండల అధ్యక్షులు కాల్వ సైదులు నాయుడు ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా నేరేడుచర్ల పట్టణం లోని వెంకట్రామా సినిమా థియేటర్లో అభిమానులు అందరు కేక్ కట్ చేశారు.అనంతరం పట్టణంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సుమారు 50 మంది గర్భిణీలకు,వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు.కార్యక్రమం లో ప్రభాస్ అభిమానులు దేవిరెడ్డి నాగిరెడ్డి,ఇంజమూరి అజయ్,మచ్చ శ్రీకాంత్,ఇంజమూరి శ్రీనివాస్,నన్నెపంగ ఉదయ్,కరుణాకర్ రెడ్డి,ఆలంపెల్లి రామకృష్ణ,వీరబాబు తదితరులు పాల్గొన్నారు

# శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో ఘనంగా అన్నదాన కార్యక్రమం



నేరేడుచర్ల, 24/నిజం చెపుతాం న్యూస్:నేరేడుచర్లలో శ్రీహరి హర పుత్రుడు అయ్యప్ప స్వామి దేవాలయంలో ఘనంగా కార్తీకమాస అన్నదాన కార్యక్రమం ప్రారంభించడం జరిగింది

నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలో శ్రీ హరిహర పుత్రుడు అయ్యప్ప స్వామి దేవస్థానం ఆధ్వర్యంలో మాలలు వేసుకున్న స్వాములందరికీ అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో భాగంగా మొదటి రోజు గురువారం గుంజ తిరుపతి రావు గారు తండ్రి యాలాద్రి అన్నదానం చేయడానికి ముందుకు వచ్చారు కార్తీక మాసం మొత్తం అన్నదానం చేయడానికి దాతలు ఎవరైనా ముందుకు రావాలని కమిటీ వారు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కొనతం కృష్ణారెడ్డి, లక్ష్మారెడ్డి, గురు స్వాములు చిన్న పల్లి శ్రీనివాస్ , చిట్యాల శ్రీనివాస్, బూజునురు సైదిరెడ్డి , ఒంటెద్దు ప్రభాకర్ రెడ్డి దుర్గారావు,యారవ సురేష్, దొంతి రెడ్డి వెంకటరమణారెడ్డి, గుంజ సురేష్, సత్తిరెడ్డి , రాకేష్,రవి, గొడిశాల వెంకన్న, విజయ్ , మంగళగిరి కిషోర్ , శ్యాంసుందర్ రెడ్డి ,నాగార్జున రెడ్డి, మల్లారెడ్డి వెంకన్న,పోనుగోటి శ్రీను, కసిరెడ్డి రామ్ రెడ్డి, మచ్చ శ్రీను , గేల్లి రాంప్రసాద్, నాని, సుఖేందర్ , కొండ రాము, మహేష్, చారి తదితరులు పాల్గొన్నారు.

# రెండు లక్షల ఉద్యోగాల నోటిఫికేషన్లు వెంటనే అమలు చేయాలి

**- నిరుద్యోగ జే.ఏ.సీ. సంఘం నాయకులు.**




నేరేడుచర్ల, 23/నిజం చెపుతాం న్యూస్:రెండు లక్షల ఉద్యోగ నోటిఫికేషన్లు వెంటనే విడుదల చేయాలని గురువారంనేరేడుచర్ల గ్రంథాలయంలో నిరుద్యోగులుకు కాంగ్రెస్ పార్టీ ఇవ్వాల్సిన ఉద్యోగ బాకీ కార్డు పోస్టర్ విడుదల చేయడం జరిగింది ఉద్యోగ నోటిఫికేషన్లు విడుదల చేయకపోతే స్థానిక సంస్థల ఎన్నికలలో నిరుద్యోగులు సత్తా చూపిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించడం జరిగింది ఈ కార్యక్రమంలో నిరుద్యోగ జేఏసీ నాయకులు దామోదర్ రెడ్డి ,వినోద్ మహేష్,ఖాసీం, క్రాంతి తదితర నిరుద్యోగులు పాల్గొన్నారు

# పార్థివ దేహానికి నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



నాగారం సెప్టెంబర్ 23. నిజం చెపుతాం %అ%నాగారం మండల పరిధిలోని ఫణిగిరి గ్రామంలో బుక్కరాజు తిరుపతి గురువారం మృతి చెందగా పలువురు కాంగ్రెస్ నాయకులు ఆయన కుటుంబాన్ని సందర్శించి పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించినారు. పరామర్శించిన వారిలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు ఎర్ర యాదగిరి, జిల్లా నాయకులు పానుగంటి నరసింహా రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు రాంరెడ్డి, వీరమల్లు,కరుణాకర్, బాలకృష్ణ,రవి, అవిలయ్య, శేఖర్ రెడ్డి, నాతి వెంకన్న, భాను ప్రకాష్, వెంకట్ రెడ్డి, మందుల వెంకన్న,దారం రమేష్, మల్లేష్, వెంకటయ్య, అంబేద్కర్, సోమయ్య, గ్రామ కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# సువెన్ ఫార్మసీ కోహాన్స్ ప్రైవేట్ లిమిటెడ్ గా పేరు మార్చిన యాజమాన్యం




అక్టోబర్ 23 సూర్యాపేట (నిజం చెప్పుతాం) సూర్యాపేటలో (సువెన్ ) కో హాన్స్ ఫార్మా కంపెనీకి కార్మిక చట్టాలు వర్తించవా? సూర్యాపేట:కార్మికుల చెమటతో ,వాళ్ల కడుపు నింపుకుంటున్న అమానీయ ఘటన సూర్యాపేట శివారులోని సువెన్ ఫార్మా కంపెనీలో వెలుగు చూసింది.కార్మిక శాఖ నిబంధనలు,చట్టాలను ఏమాత్రం పట్టించుకోకుండా,ఈ యజమాన్యం చేస్తున్న శ్రమ దోపిడి" తీరు చూస్తే గుండె తరుక్కుపోతుంది.

**20 రోజులకే జీతం!నెలంతా పనిచేసింది దేనికి...**

వేతన భద్రతకు శఠగోపం: కనీస వేతన చట్టం (2019) ప్రకారం జీతాలు చెల్లించాల్సిన యజమాన్యం,నెలంతా పనిచేసిన కార్మికులకు కేవలం 20 రోజులకు మాత్రమే వేతనం ఇస్తుందన్న ఆరోపణలు కంపెనీపై ఉన్నాయి.మిగిలిన 10 రోజుల శ్రమ ఎక్కడికి పోతుంది? ఇది బహిరంగ దోపిడీ కాదా? సమాన పనికి సమాన వేతనం"అన్న సూత్రం ఇక్కడ కేవలం కాగితాలకే పరిమితమైంది..

**పీఎఫ్,ఈఎస్ఐ,నిధులే మాయం!భవిష్యత్తుపై కొట్టి?...**

సామాజిక భద్రతే లేదు:కార్మికుల జీతాల నుండి ప్రతి నెల కోత విధించే పీఎఫ్ (%ాఖీ%) మరియు ఈఎస్ఐ (%జుూ×%) వాటాలను సకాలంలో ప్రభుత్వానికి జమ చేయడం లేదనేది అత్యంత తీవ్రమైన ఆరోపణ.ప్రభుత్వ నిధుల గోల్ మాల్:కష్టపడి సంపాదించిన డబ్బును,ఆరోగ్య,భవిష్యత్తు, అవసరాల కోసం దాచుకున్న నిధులను యాజమాన్యం తమ జేబుల్లో వేసుకుంటుందా?ఈ నిధుల వివరాలను యాజమాన్యం ఎందుకు పారదర్శకంగా ఉంచడం లేదు? కార్మికులకు పీఎఫ్,ఈఎస్ఐ, పాస్ బుక్కు లను ఎందుకు ఇవ్వడం లేదు?.

**కార్మికులకు ఉద్యోగ భద్రత లేదా?...**

కార్మికుల డిమాండ్ ఉన్నత అధికారులు తక్షణమే స్పందించాలికార్మిక శాఖ,జిల్లా కలెక్టర్,స్థానిక రాజకీయ నాయకులు తక్షణమే ఈ వ్యవహారంపై దృష్టి సారించాలి, సువెన్ ఫార్మా కంపెనీలో జరుగుతున్న కార్మిక చట్టాల ఉల్లంఘనపై వెంటనే సమగ్ర విచారణ జరపాలి.కార్మికులకు చెల్లించాల్సిన బకాయి వేతనాలు పీఎఫ్,ఈఎస్ఐ నిధులను వెంటనే ఇప్పించాలి.యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలి.కార్మిక చట్టాలను పకడ్బందీగా అమలు అయ్యేలా చూడాలని కార్మికులు కోరారు.ఇది కేవలం ఒక కంపెనీ సమస్య కాదు.కార్మికుల హక్కుల సమస్య.అధికారుల నిర్లక్ష్యం దీనికి పరాకాష్టగా మారకుండా తక్షణమే చర్యలు తీసుకోవాలి:

# హుజూర్ నగర్ మెగా జాబ్ మేళా భద్రత ఏర్పాట్లు పరిశీలించిన జిల్లా ఎస్పీ నరసింహ

హుజూర్ నగర్ అక్టోబర్ 23 నిజం చెపుతాం న్యూస్ యువత నైపుణ్యం ఉన్న రంగంలో విజయం సాధించాలి -నరసింహ ఐపిఎస్, ఎస్పి సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ పట్టణంలో ఈనెల 25వ తేదీన ప్రభుత్వం ఆధ్వర్యంలో రాష్ట్ర మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డిసారథ్యంలో నిర్వహిస్తున్న మెగా జాబ్ మేళా కార్యక్రమానికి సంబంధించి ఈరోజు జిల్లా ఎస్పీ నరసింహ ఐపిఎస్ గారు పోలీస్ బందోబస్తు, పోలీసు భద్రత ఏర్పాట్లను పరిశీలించారు. 20 వేలకు పైగా యువతీ యువకులు హాజరయ్యే అవకాశం ఉన్నందున పూర్తిస్థాయి భద్రత ఏర్పాటు చేస్తున్నట్లు ఎక్కడ కూడా అవాంఛనీయ ఘటన జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకున్నామని ఎస్పీ నరసింహ ఐపిఎస్ తెలిపారు. సమయం సమీపిస్తున్నందున అన్ని భద్రత ఏర్పాట్లను పటిష్టంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఉద్యోగమేలాకు హాజరయ్యే అభ్యర్థులకు సరైన మార్గాన్ని పోలీసు సిబ్బంది చూపించాలని అన్నారు250 కంపెనీల తో నిర్వహిస్తున్న ఈ ఉద్యోగ మేళా సువర్ణ అవకాశాన్ని నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా పోలీస్ శాఖ తరపున ఎస్పీ నర్సింహ ఐపీఎస్ కోరారు. యువత నైపుణ్యం ఉన్న రంగం వైపు వెళ్లి విజయం సాధించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ వెంట జాబ్ మేళా నిర్వహణ ఏర్పాటు చేస్తున్న సిబ్బంది, అధికారులు, అదనప ఎస్పీ రవీందర్ రెడ్డి, డిఎస్పీలు ప్రసన్నకుమార్, రవి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రామారావు, సర్కిల్ ఇన్స్పెక్టర్లు చరమందరాజు, రామకృష్ణారెడ్డి, ప్రతాప్ లింగం, మరియు సర్కిల్ ఎస్సైలు మోహన్ బాబు, నరేష్, రవీందర్, బాబు, కోటేష్ తదితరులు పాల్గొన్నారు



# ప్రభుత్వ పాఠశాలకు రూ.40 వేల విలువైన కంప్యూటర్ ప్రింటర్, మైకు బహుకరణ

హుజూర్ నగర్ అక్టోబర్ 23 నిజం చెపుతాం న్యూస్ హుజూర్నగర్ పట్టణంలోని ఎన్ఎస్పి క్యాంపు ప్రాథమిక పాఠశాలకు 40 వేల విలువైన కంప్యూటర్ ప్రింటర్ మైకును ఎన్ఎస్పీ క్యాంప్ యోగా టీమ్ కు చెందిన పట్టణ ప్రముఖులు గురువారం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రాథమిక స్థాయి నుంచే విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత స్థాయిలో ఉండాలని ఆశీర్వదించారు. పాఠశాల హెచ్ఎమ్ సుహాసిని మాట్లాడుతూ... మైకు ప్రింటర్ అందజేసిన దాతలను అభినందించి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం విద్యార్థులకు స్వీట్స్ పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్పీ క్యాంప్ యోగా టీమ్ సభ్యులు మట్టపల్లి సత్యనారాయణ, గెల్లి రంగారావు, గుండా(శ్రీనివాస్, పొలిశెట్టి. వెంకటేశ్వర్లు, తొడుపునూరి శేఖర్, బీరవెల్లి పిచ్చిరెడ్డి, ఉప్పాల రామకృష్ణా రావు, ఆత్కూరి. ఆంజనేయులు, చేపూరి. లక్ష్మణరావు, పసుమర్తి శ్రీనివాస్ రావు, బోగాల భాస్కర్ రెడ్డి, వూటుకూరి బాలాజి,



పాపరావు, గుండా.భద్రయ్య, వల్లపుదాసు దుర్గయ్య, చేపూరి నరసింహారావు, గుడిపాటి అనిల్ కుమార్, ఏలూరి రాంబాబు, ఉప్పాల రామ్ నరేష్, పాఠశాల హెచ్ఎం సుహాసిని నాగమణి, అరుణ కుమారి సుధారాణి, అరుణ ఎన్.శ్రీను విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజా భవన్ లో ఉప ముఖ్యమంత్రిని కలిసిన కాంగ్రెస్ నాయకులు.

**- గ్రామాల అభివృద్ధి మరియు రాజకీయ పరిణామాల మీద చర్చ.**

**- దూప దీప నైవేద్యం పథకం అమలు చేసినందుకు కృతజ్ఞతలు తెలిపిన నాయకులు.**

పాలేరు, కృష్ణాపురం, ముత్తారం. అక్టోబర్ 23 ( నిజం చెపుతాం న్యూస్ )23-10-2025 గురువారం తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు ని జిల్లా కాంగ్రెస్ నాయకులు మల్లెల అజయ్ ఆధ్వర్యంలో వనం వారి కృష్ణాపురం,ముత్తారం గ్రామాల అభివృద్ధి మీద గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పొదిలి తిరపయ్య, మాజీ ఎంపీటీసీ ఏటుకూరి వెంకటేశ్వర్లు దేవాలయ కమిటీ సభ్యులు చెన్ను అమ్మయ్య, కాకి వీరభద్రం లు మాట్లాడి పలు అభివృద్ధి కార్యక్రమాలను కొనసాగించేందుకు పలు అభివృద్ధి కార్యక్రమాలు కొరకు వినతి పత్రాలు ఇచ్చారు. ఈ సందర్భంగా గ్రామాల్లో ప్రస్తుతం ఉన్న రాజకీయ పరిస్థితుల పై అడిగి



తెలుసుకున్న ఉప ముఖ్యమంత్రి కష్టకాలంలో పార్టీకి వెన్నుదన్నుగా ఉన్న మీకు అండగా ఉంటాను అని హామీ ఇచ్చారు. దూప దీప నైవేద్యం పథకం, గ్రామాల్లో అనేక అభివృధి కార్యక్రమాలు చేస్తున్నందుకు భట్టి విక్రమార్క కి నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.

# హ్యూమన్ రైట్స్ ఆధ్వర్యంలో తేజశ్రీకి గొప్ప సన్మానం

హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ తెలంగాణ స్టేట్ ప్రెసిడెంట్ డాక్టర్ తేలూరి చిన్న ఏసు..... తల్లాడ అక్టోబర్ 22 (నిజం చెప్తాను) ఈరోజు ఖమ్మం జిల్లా తల్లాడ మండలం బిల్లుపాడు గ్రామంలో తెల్లూరి తేజశ్రీ సన్నాఫ్ చిన్న యేసు నాగమణి భాను తేజ వారి కుటుంబం నుంచి తేజశ్రీ చిన్నతనం నుండి సమాజం పట్ల ఏదో మంచి చేయాలనే ఒక దృఢ సంకల్పంతో గత 20 సంవత్సరాల నుండి వృద్ధులు పట్ల దివ్యాంగుల పట్ల దుప్పట్ల పంపిణీ అన్నదాన కార్యక్రమంలో ఎన్నో చేస్తున్న క్రమంలో హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ వారు గుర్తించి తేజశ్రీకి ఈరోజు హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ నేషనల్ ప్రెసిడెంట్ డాక్టర్ బొడ్డపాటి దాసు



నేషనల్ ఉమెన్స్ వింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ ఎనమల రుక్మిణి తెలంగాణ స్టేట్ ప్రెసిడెంట్ డాక్టర్ చిన్న యేసు మరియు ఎనుముల రాము కుటుంబరావు జయరాజ్ లాజర్ కావ్య నాగమణి భానుతేజ సుశీల జ్యోతి రాహేలు విమలత మరియు ఇంకా పెద్దల సమక్షంలో తేజశ్రీకి సగరువముగా ఈరోజు సన్మానం చేయడం జరిగినది . వచ్చిన శాలరీ నుండి సగం పేదవారిపట్ల సమాజం పట్ల నా వంతు నేను సహాయం చేస్తానని చెప్పినటువంటి తేజ తేజశ్రీకి హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ తరపున ప్రత్యేక కృతజ్ఞతలు

# పెరుగుతున్న బంగారం ధరలు

**- బాధపడుతున్న మహిళా మణులు**

**బంగారు ఆభరణాలు చాలా విలువైనవి కానీ వాటిని ధరిస్తున్న మన ప్రాణాలు అంతకంటే విలువైనవి కంచి రమాదేవి**

అక్టోబర్ 23: నిజం చెపుతాం న్యూస్ వైరా ప్రతినిధికంచి రమాదేవి ఓ ప్రైవేట్ కార్యక్రమంలో మహిళలు ఇష్టపడే బంగారం గురించి మాట్లాడుతూహిందూ సాంప్రదాయంలో బంగారానికి అత్యున్నత స్థానం ఇవ్వబడింది హిందువుల పెళ్లిళ్లు ఫంక్షన్లు మరి ఏ ఇతర కార్యక్రమాలకు పండుగలకు మహిళలు బంగారం కొనుటకు ఎంతో ప్రాధాన్యతనిస్తారుబంగారం లక్ష్మీస్వరూపంమహిళామణులు ప్రతి పండుగకు బంగారు ఆభరణాలు ధరించడం మన హిందూ సాంప్రదాయంగా వస్తూ ఉన్నది ఈ బంగారం ధరించిన మహిళలు అందమైన గాజు బొమ్మలా ఆ ఇంటి అదృష్ట దేవతగా సున్నితమైన మనసుతో ఉంటారు స్త్రీలు బంగారం అందం కోసం ధరిస్తారు కానీ వారికి తెలియదు వారు ధరించిన బంగారం ద్వారా వారి శరీరంలో ఒక లోహశక్తి ఉత్పన్నమవుతోంది అని అందుకే ప్రతి స్త్రీ కూడా బంగారంతో తనకు తాను అలంకరించుకొనుటకు ఆరాటపడుతుంటారు బంగారం భూమిలో నుండి అగ్నిలో కాలి తయారైన ఒక లోహం ఈ బంగారాన్ని ధరించడం వల్ల స్త్రీ తన మనసు స్థిరత్వాన్ని పొందుతుంది ఇది జీవ శక్తి యొక్క స్వరూపం దీన్ని దరించటం వల్ల మానవ శరీరంలో రక్త ప్రసరణను పెరిగి




మనసుకు శాంతిని కలిగిస్తుంది అని మన పురాణాలు తెలుపుతున్నాయిబంగారం ధర విపరీతంగా పెరగుతోంది దాని మూలంగా దాన్ని దొంగిలించే చైన్ స్నాచర్స్,దొంగలు కూడా ఎక్కువయ్యారు బయటకు వెళ్ళినప్పుడుకాని ఇంట్లో ఉన్నప్పుడు ఆడవాళ్లు చాలా జాగ్రత్తగా ఉండండి ముఖ్యంగా ఇంట్లో ఒంటరిగా ఉన్నప్పుడు తప్పకుండా తలుపుకు గడి పెట్టండి ఎవరైనా వచ్చినా వాళ్ళు ఎవరో ఏంటో తెలుసుకున్న తర్వాతే తలుపు తెరవండి తెలియని వాళ్ళు అయితే మాట్లాడి అనుమానం వస్తే100 నెంబర్ కు కాల్ చేసి చెప్పండి పోలీస్ వారి సహాయం అందుతుంది షీ టీమ్స్ వల్ల కూడా మీకు సహాయం అందుతుంది లేదా వెంటనే మన సంబంధితులకు ఫోన్ చేసి చెప్పండి ఎప్పుడు ఎటువైపు నుంచి ఎవడు వస్తాడో తెలియదు ముఖ్యంగా ఒంటరిగా బయటకు నడిచి వెళ్లేవారు అయినా మోటార్ సైకిల్ పై వెళ్లినా మెడలో బంగారం లేకుండా వెళితే మంచిది ఒకవేళ వెళ్లినా చాలా జాగ్రత్తగా ఉండవలసిన అవసరం ఉంది మనం ఎంతో కష్టపడి ప్రేమతో కొనుక్కున్న బంగారం మన ప్రాణహానికి కారణం కాకూడదు చాలా చోట్ల చైన్లను దొంగలించే సమయంలో వాళ్లను పట్టుకుపోయి కిందపడి ప్రాణాలు పోయిన సందర్భాలు చాలా ఉన్నాయి జాగ్రత్తలు పాటించండి ఆనందంగా జీవించండి అని చెప్పగా అక్కడున్న మహిళలంతా తమ సంతోషాన్ని తెలియజేస్తూ బంగారం గురించి బంగారం కంటే విలువైన మాటలు మాట్లాడావని కరతాల ధ్వనులతో ఆ ప్రాంగణమంతా మారుమ్రోగింది.

# ఈ నెల 29న రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయండి

**- నేలకొండపల్లి పోలీస్ స్టేషన్ ఎస్సై సంతోష్.**

పాలేరు, నేలకొండపల్లి. అక్టోబర్ 23 ( నిజం చెపుతాం న్యూస్ )పోలీస్ అమరవీరుల వారోత్సవాల్లో సందర్భంగా ఈనెల 29న నేలకొండపల్లిలో ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయాలని నేలకొండపల్లి పోలీస్ స్టేషన్ ఎస్సై సంతోష్ కోరారు. రోడ్డు ప్రమాద బాధితులు, తలసేమియా, సికిల్ సెల్, డెంగ్యూ వ్యాధుల తీవ్రత ఎక్కువగా ఉండటం వల్ల సమయానికి బ్లడ్ బ్యాంకులో రక్త నిలువలు లేక పోవడం వల్ల మరణాలకు గురవుతున్నారని, అలాంటి వారి సమస్యలను దృష్టిలో పెట్టుకొని రక్తదాన శిబిరం ఏర్పాటు చేస్తున్నామని, ఈ రక్తదాన శిబిరంలో రక్తదానం చేసి ప్రాణ దాతలుగా నిలవాలని సూచించారు. ఈ



రక్తదాన శిబిరానికి మండల ప్రజలు, యువతీ, యువకులు భారీ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# భద్రాచలం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో అరుదైన ఘటన...

**- 5 కేజీల బాల భీముడికి, భద్రాచలం ఏరియా ఆసుపత్రిలో జన్మనిచ్చిన తల్లి రాణి...**

**- తల్లి బిడ్డ, క్షేమంగా ఉన్నారని తెలిపిన భద్రాచలం ఏరియా ఆసుపత్రి సూపరిండెంట్, మరియు వైద్యులు...**

భద్రాచలం అక్టోబర్ 23 (నిజం చెపుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచలం ఏరియా ప్రభుత్వ ఆసుపత్రిలో గురువారంమధ్యాహ్నం అడుగైన ఘటన చోటు చేసుకుంది, మణుగూరు పట్టణానికి చెందిన, జోగునూరు బాబు, అతని భార్య అయిన జోగునూరు రాణి కి పురిటి నొప్పులు రావడంతో, మణుగూరు ఏరియా ఆసుపత్రికి తీసుకువెళ్లగా, అక్కడ వైద్యులు పరీక్షలు నిర్వహించి గర్భిణీ స్త్రీ అయిన రాణి కి, షుగర్ లెవెల్స్ బాగా ఎక్కువగా ఉండడంతో భద్రాచలం ఏరియా ఆసుపత్రికి రిఫర్ చేశారు, భద్రాచలం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ ముదిగొండ రామకృష్ణ ఆధ్వర్యంలో గైనకాలజిస్ట్ డాక్టర్లు పరీక్షలు నిర్వహించి తల్లి బిడ్డ క్షేమంగా ఉ



ండాలని, వెనువెంటనే ఆపరేషన్ నిర్వహించి పండంటి మగ బిడ్డకు కాన్పు చేశారు, పుట్టిన మగ బిడ్డ బరువు చూడగా ఒక్కసారిగా హాస్పటల్ సిబ్బంది మరియు కుటుంబ సభ్యులు ఆశ్చర్యానికి గురయ్యారు పుట్టిన మగ బిడ్డ ఐదు కేజీలు ఉండి బాల భీముడులా ఉండటం కాన్పు చేసిన డాక్టర్, మరియు సిబ్బంది, మరియు కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు, అనంతరం తల్లి బిడ్డను పరీక్షించిన వైద్యులు తల్లి బిడ్డ క్షేమంగా ఉన్నారని, ఇలాంటి ప్రసవాలు ప్రభుత్వ ఆసుపత్రిలో జరగటం ఎంతో ఆనందంగా ఉందని, పేద ప్రజలందరూ ప్రభుత్వ సేవలు వినియోగించుకొని ప్రభుత్వ ఆసుపత్రిలోనే కాన్పులు చేపించుకోవాలని భద్రాచలం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ ముదిగొండ రామకృష్ణ అన్నారు.

# కాంగ్రెస్ హయాంలోనే యువతకు ఉద్యోగాలు

**- రిజిస్ట్రేషన్ శాఖలో కొత్తగా 14 మంది సబ్ రిజిస్ట్రార్లు.**

**- నిజాయితీ, నిబద్ధత, క్రమశిక్షణతో పనిచేయండి.**

**- రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి.**

పాలేరు, అక్టోబర్ 23 ( నిజం చెపుతాం న్యూస్ ) నీళ్లు, నిధులు, నియామకాల ప్రాతిపదికన ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే యువతకు ఉద్యోగావకాశాలు లభిస్తున్నాయని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. పబ్లిక్ సర్వీస్ కమీషన్ ద్వారా గ్రూప్-2 నియామకాలలో ఎంపికై స్టాంప్స్ మరియు రిజిస్ట్రేషన్ శాఖలో సబ్ రిజిస్ట్రార్లుగా నియమితులైన 14మంది అధికారులు గురువారం రాష్ట్ర సచివాలయంలోని మంత్రి పొంగులేటి ని మర్యాద పూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. వారిని మంత్రి అభినందించి ఈ సందర్భంగా కొత్తగా నియమితులైన సబ్ రిజిస్ట్రర్లకు ఇండియన్ స్టాంప్ యాక్ట్ బుక్ లను అందజేశారు. మంత్రి మాట్లాడుతూ గత దశాబ్ద కాలంలో నిరుద్యోగ యువత కన్నకలలు కల్లలై పోయాయని కొత్త ఉద్యోగాలను సృష్టించడం మాట అలా ఉంచితే, ఉద్యోగాల నియామక ప్రక్రియలలో గత ప్రభుత్వం చూపించిన అలసత్వం, నిర్లక్ష్యం కారణంగా నిరుద్యోగ యువత ఆశలు అడుగంటిపోయాయని విమర్శించారు. ఆనాటి ప్రభుత్వం చేపట్టిన అరకొర ఉద్యోగ నియామక ప్రక్రియలలో చోటు చేసుకున్న అక్రమాలు, పేపర్ లీకేజీలు, అసమర్ధ పరీక్షా నిర్వహణ వల్ల అర్హులైన యువతకు ఉద్యోగాలు రాని పరిస్థితి దాపురించిందన్నారు. =ఈ పరిస్థితులలో ఇందిరమ్మ ప్రభుత్వం ఎన్నికల సమయంలో



ఇచ్చిన హామీల మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఉద్యోగాల భర్తీ ప్రక్రియకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చిందన్నారు. అందువల్లే గత 20 నెలల పాలనా కాలంలో ఇప్పటి వరకు సుమారు 70 వేలకు పైగా ఉద్యోగాల భర్తీ జరిగిందని వివరించారు. అంతేగాక నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కల్పించాలన్న ఆలోచన మేరకు వివిధ శాఖల తరపున కార్యాచరణను విస్తృతం చేశామని మంత్రి పొంగులేటి చెప్పారు. తాను ప్రాతినిధ్యం వహిస్తున్న రెవెన్యూ శాఖలో జీపీవోల నియామకం, గృహ నిర్మాణ విభాగంలో అవుట్ సోర్సింగ్ పద్ధతిలో దాదాపు 350 మంది ఇంజనీర్లు, సర్వే విభాగంలో 3465 మంది లైసెన్స్డ్ సర్వేయర్లకు ఉపాధి అవకాశాలు కల్పించామని వివరించారు.కొత్తగా ఉద్యోగాలలో చేరే అధికారులు సామాన్య ప్రజలే లక్ష్యంగా సేవలు అందించాలని, తద్వారా ఉద్యోగానికి న్యాయం చేసి ప్రభుత్వానికి పేరు ప్రతిష్టలు తేవాలని సూచించారు. స్టాంప్స్ మరియు రిజిస్ట్రేషన్ శాఖ చాలా మరియు జాగ్రత్తగా పనిచేయాల్సి ఉంటుందని, ఎటువంటి ప్రలోభాలకు తలొగ్గకుండా నిజాయితీ, నిబద్ధత అంకితభావం, క్రమశిక్షణతో పనిచేసి ప్రభుత్వ పేరు ప్రతిష్టలను ఇనుమడింపజేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా రిజిస్ట్రార్ సంతోష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మండల స్థాయి అధికారులతో రివ్యూ మీటింగ్ లో పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే.

భద్రాచలం అక్టోబర్ 23(నిజం చెపుతాంన్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:దుమ్ముగూడెం మండలం ఎంపీడీవో ఆఫీస్ నందు ఏర్పాటుచేసిన మండల స్థాయి రివ్యూ మీటింగ్ లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు,మాట్లాడుతూ మండలంలోని సమస్యల గురించి




తెలుసుకొని,వాటిని పరిష్కారించడానికి స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు, ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మండల అధికారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజాప్రతినిధులు, యూత్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# అంధకారంలో బోనకల్ మండల కేంద్రం

- పట్టించుకోని అధికారులు

బోనకల్.అక్టోబర్ 23 నిజామ్ చెపుతాం బోనకల్ మండల కేంద్రంలో వీధిలైట్లు లేక సాయంత్రం అయితే చాలు అంధకారంగా మారుతుంది. గత కొన్ని నెలలుగా మండల కేంద్రం పక్కనే గల గిరిజన కాలనీలో వీధిలైట్లు లేక అంధకారంలో మగ్గుతుంది. సంబంధిత అధికారులకు ఎన్నిసార్లు విన్నవించుకున్న వీధిలైట్లు వెయ్యడం లేదని స్థానికులు చెబుతున్నారు. గ్రామపంచాయతీలో పాలకవర్గం లేకపోవడంతో ప్రభుత్వం నుండి సరైన నిధులు




రాక గ్రామాలలో కనీసం బ్లిచింగ్ పౌడర్ వేసే పరిస్థితి కూడా లేకపోవడం, చెత్త కోసం సేకరించే ట్రాక్టర్లు డీజిల్ లేకపోవడం, కనీసం వీధిలైట్లు వేసే పరిస్థితి కూడా లేదనిస్థానికులు చర్చించుకుంటున్నారు. సంబంధిత అధికారులు స్పందించి మండల కేంద్రంలో వీధిలైట్లు వేసి స్థానిక గిరిజన కాలనీనీ చీకట్లో నుండి వెలుగులు నింపాలని స్థానికులు కోరుతున్నారు.

# స్వాతంత్ర సమరయోధుడు ఒడ్డె ఓబన్న,విగ్రహా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే

భద్రాచలం అక్టోపరి 23(నిజం చెపుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచలం,చర్ల రోడ్ మార్కెట్ కమిటీ కార్యాలయం ఎదురుగా స్వాతంత్ర సమరయోధుడు ఒడ్డె ఓబన్న, విగ్రహా అవిష్కరణ కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా పాల్గొని విగ్రహ ఆవిష్కరణ చేసిన అనంతరం పూలమాలలు వేసి ఘనంగా ఆయన చేసిన సేవలను కొనియాడిన స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు,ఎంబీసీ రాష్ట్ర కార్పోరేషన్ చైర్మన్ జరిపేటి



జయపాల్,మాట్లాడుతూ గురువారం స్వతంత్ర సమరయోధుడు ఒడ్డె ఓబన్న, విగ్రహా ఆవిష్కరణ కార్యక్రమంను ఘనంగా ఏర్పాటు చేసిన భద్రాచలం డివిజన్ వడ్డెరరాజుల సంఘం నాయకులను అభినందించారు.అనంతరం స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు,ని వడ్డెర సంఘం నాయకులు శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు, పట్టణ ప్రముఖులు, బీసీ ఐక్యవేదిక నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజాప్రతినిధులు,యూత్ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## జోరుగా వేరుశనగ సబ్సిడీ దందా పట్టించుకోని అధికారులు

వంగూరు అక్టోబర్ 23 ( నిజం చెపుతా%శీ)
%నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం వంగూరు మండలం చౌదర్పల్లి గ్రామంలో వేరుశనగ సబ్సిడీ లో అవకతవకలు జరగడంతో రైతులు పెద్ద ఎత్తున ఆందోళన చేశారు. గురువారం చౌదపల్లి గ్రామంలో గత మూడు రోజుల క్రిందట ఎన్జీవోస్ నుండి ఇక్రిసాట్ అనే అంతర్జాతీయ సంస్థ నుంచి 100 క్వింటాళ్ల రీసెర్చ్ వెరైటీ వశిష్ట అనే వేరుశనగ రకం మన మండలానికి పంపించడం జరిగింది. ఈ వంద క్వింటాళ్లకు ఆర్గనైజర్ గా ఒక రైతు మంద అరవింద రెడ్డి ద్వారా రావడం జరిగింది. ఈ రీసెర్చ్ వెరైటీ వశిష్ట అనే వేరుశనగ రకం చిన్న, సన్న కారు రైతులకు సబ్సిడీ రూపంలో ఇచ్చి దాన్ని ఫీల్డ్ విజిట్ చేసి తరువాత వారే కొనుగోలు చేస్తారు.ఈ వేరుశనగ రకం గురించి గానీ ఎటువంటి సమాచారం మండల ఎం ఏ ఓ సమాచారం ఇవ్వలేదు. అంతేకాకుండా అవగాహన సదస్సు నిర్వహించకుండా 100 క్వింటాలలో 60 కింటాలు మాత్రమే చౌదర్పల్లి, పోల్కపల్లి గ్రామాలకు రైతులకు ఇవ్వాలని చౌదర్పల్లి గ్రామంలో ఒక షట్టర్ లో నిల్వ చేయడం జరిగింది. ఆర్గనైజర్ మంద అరవింద్ రెడ్డి తనకు నచ్చిన వాళ్లకు ఇస్తానని చెప్పడంతో రైతులు తీవ్రహగ్రం చెందారు. 100 క్వింటాళ్ల వేరుశనగ లో 40 కింటాలు ఏమయ్యా అని ప్రశ్నించగా కొంతమందికి ఇచ్చారని సరిగా చెప్పకపోవడంతో రైతులు ఆందోళన చేపట్టడంతో వెంటనే వంగూరు మండల ఎం ఏ ఓ ప్రియదర్శిని సంఘటన స్థలానికి చేరుకున్నారు. సబ్సిడీకి సంబంధించిన ఇలాంటి ఆధారాలు తమ వద్ద లేవని ఎక్కడి నుంచి వచ్చాయో తెలుసుకుని రైతులకు న్యాయం చేస్తూనే హామీ ఇస్తూ అప్పటివరకు షట్టర్ తాళాలు తమ వద్దనే ఉంటాయని పేర్కొన్నారు. అలాగే పిఎసిఎస్ సి ₹2000 తీసుకొని కొంతమంది రైతులకు ఒక క్వింట 20 కిలోలు ఇంకొంద మంది రైతులకు 90 కిలోలు ఇస్తున్నారు. కొంతమంది పెద్ద రైతులు చాలా రైతుల పట్టా పుస్తకాలను తీసుకొని వారి పేరు మీద సభ్యత్వం తీసుకొని వారి పేరు మీద వేరుశనగ తీసుకొని అమ్ముకుంటున్నారు. అలా చేయకుండా చిన్న సన్నకారు రైతులకు రైతులు వస్తేనే చూసి ఇవ్వాలని కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో మేనుగొండ వెంకటయ్య మేనుగొండ హుస్సేన, రెడ్డెమోను లింగమయ్య ,రెడ్డి మోని పర్వతాలు, తవిటినాగేష్, ఎద్దుల ప్రదీప్ రెడ్డి, ఎద్దుల శ్రీకాంత్ రెడ్డి గ్రామస్తులు, రైతులు, పోల్కంపల్లి రైతులు ,మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## నిరుద్యోగ యువత మెగా జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలి

**- గుండెపంగు రమేష్ కోదాడ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు**



కోదాడ, అక్టోబర్ 23 ( నిజం చెపుతాం )కోదాడ పట్టణంలోని స్థానిక అమ్మ మెడికల్ ఏజెన్సీ వద్ద కాంగ్రెస్ పార్టీ నాయకులు గంధం పాండు ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళాను విజయవంతం చేయాలని కోరుతూ నిరుద్యోగులు ఈ యొక్క గొప్ప అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరుతూ పోస్టర్లను ఆవిష్కరించడం జరిగింది.కోదాడ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు గుండె పంగు రమేష్, గంధం పాండులు మాట్లాడుతూ ఈనెల 25న తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల మరియు పౌరసరఫ్రాల శాఖ మాత్యులు నలమాద ఉత్తంకుమార్ రెడ్డి గారి సార ధ్యంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న జాబ్ మేళాను ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా ఉన్న నిరుద్యోగులు ఈ యొక్క అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఈ యొక్క కార్యక్రమానికి పెద్ద పెద్ద కంపెనీలు సుమారుగా 205 కంపెనీలు హుజూర్నగర్ మెగా జాబ్ మేళాలో పాల్గొంటున్నాయని, ఇంత పెద్ద ఎత్తున అన్ని కంపెనీలు పాల్గొనటం తెలంగాణ రాష్ట్రంలో ఇదే మొదటిసారి, అని ఇప్పటివరకు 12000 మంది పైగా రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని, ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించి వారి కళ్ళల్లో ఆనందం చూడటమే మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి గారి ఆకాంక్ష అని, ఈ యొక్క గొప్ప అవకాశాన్ని ప్రతి ఒక్క నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాంపాటి. పుల్లయ్య, పాస్టర్ యెషయా, కోదాడ ఎస్సీ సెల్ అధ్యక్షులు కుడుముల రాంబాబు, మాజీ కౌన్సిలర్ కుడుముల లక్ష్మీనారాయణ, ఎస్ కే బాజన్, కాసర్ల రాజు, జోగు సైదులు.మచ్చ. ఉపేందర్, కాంపాటి. యాకోబు, గంధం. రాకేష్, మస్తాన్,శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీ బిల్లును ఆమోదిస్తారా...రాజీనామా చేస్తారా..?

**- బీసీల రాజ్యాధికారానికి రాజ్ భవనే అడ్డు :**
**- బీసీ పొలిటికల్ జెఎసి స్టేట్ చైర్మన్ డాక్టర్ రాచాల యుగంధర్ గౌడ్**



సోమాజిగూడ, అక్టోబర్ 23(నిజం చెప్తాం): బీసీ బిల్లును వెంటనే ఆమోదించాలని లేనిపక్షంలో గవర్నర్ తన పదవికి రాజీనామా చేయాలని బీసీ పొలిటికల్ జెఎసి స్టేట్ చైర్మన్ డాక్టర్ రాచాల యుగంధర్ గౌడ్ డిమాండ్ చేశారు. విద్య, ఉద్యోగ మరియు స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లను కేంద్ర ప్రభుత్వం 9వ షెడ్యూలులో చేర్చాలనే డిమాండుతో బీసీ పొలిటికల్ జేఏసీ ఆధ్వర్యంలో గురువారం “చలో రాజభవన్” కార్యక్రమం నిర్వహించారు. పెద్ద ఎత్తున రాజ్ భవన్ ముట్టడికి బయల్దేరిన నాయకులను పోలీసులు అడ్డుకోవడంతో రోడ్డుపై బైఠాయించి ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా రాచాల యుగేందర్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఆమోదించిన 42% బీసీ రిజర్వేషన్ల ఆర్డినెన్స్‌ను గవర్నర్ తన వద్దనే ఉంచుకుని సంతకం చేయకుండా ఆలస్యం చేస్తున్నారని, గవర్నర్ కేంద్ర ప్రభుత్వానికి ఏజెంట్‌లా వ్యవహరిస్తూ బీసీల హక్కులను అడ్డుకోవడం రాజ్యాంగ విరుద్ధం” అని ఆరోపించారు. బీజేపీ ఎంపీలు కూడా కేంద్రంపై ఒత్తిడి తీసుకురావడం లేదని, బీసీల సామాజిక న్యాయం కోసం రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న చారిత్రాత్మక నిర్ణయాన్ని గవర్నర్ నిలువరించడం దురదృష్టకరమని, ఇది బీసీలను రాజకీయంగా వెనక్కి నెట్టే కుట్ర” అని మండిపడ్డారు. గవర్నర్ వెంటనే ఆర్డినెన్స్‌పై సంతకం చేయాలని, అలాగే కేంద్ర ప్రభుత్వం 42% బీసీ రిజర్వేషన్ల చట్టాన్ని తొమ్మిదవ షెడ్యూల్‌లో చేర్చేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాజ్యాంగ పరిరక్షణ కోసం, బీసీల హక్కుల కోసం పోరాటం కొనసాగుతుందని, ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామన్నారు. ధర్నా అనంతరం నాయకులు గవర్నర్ కార్యాలయానికి వెళ్లి వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో బీసీ మేధావుల ఫోరం చైర్మన్ చిరంజీవులు, అల్ ఇండియా ఓబీసీ స్టూడెంట్స్ అసోసియేషన్ జాతీయ అధ్యక్షులు జి. కిరణ్ కుమార్, బీసీ పొలిటికల్ ఫ్రంట్ చైర్మన్ బాలరాజు గౌడ్, ఉస్మానియా యూనివర్సిటీ ఇంచార్జి గణేష్ గౌడ్, నాయకులు అయిలి వెంకన్న, దుర్గయ్య గౌడ్, సింగం నగేష్, బైరు శేఖర్, వివి గౌడ్, గోటూరి రవీందర్, గూడూషా, అంజన్న యాదవ్, దేవర శివ, ధర్మేంద్ర సాగర్, తదితరులు పాల్గొన్నారు.

## గడ్డిపల్లి, కే.వీ.కే లో పాడి రైతులకు పాడి పశువుల యాజమాన్యంపై శిక్షణ

గరిడేపల్లి అక్టోబర్ 23 (నిజం చెపుతాం) గురువారం రోజు పీ.వీ నరసింహారావు తెలంగాణ వెటర్నరీ విశ్వవిద్యాలయం రాజేంద్రనగర్ మరియు సద్గురు ఫౌండేషన్ వారి సంయుక్త సహకారంతో గడ్డిపల్లి కే.వీ.కే లో పాడి రైతులకు పాడి పశువుల యాజమాన్యం, విచక్షణా పూరిత మైన యాంటీ బయాటిక్ వినియోగం గురించి రెండు రోజుల శిక్షణా కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది అని కే.వి.కే-గడ్డిపల్లి సీనియర్ సైంటిస్ట్ అండ్ హెడ్ ఇంచార్జ్ డి.నరేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పీ.వీ నరసింహారావు పశువైద్య విద్యాలయం విస్తరణ సంచాలకులు, డా. కిషన్ కుమార్ ముఖ్య అతిథి గా హాజరై రైతులు ఈ శిక్షణా కార్యక్రమం ద్వారా పాల ఉత్పత్తి పెంపుదల, పాల ఉత్పత్తుల ద్వారా పాల విలువని పెంచుకోవడం, తక్కువ ధరలో దాణా తయారీ, పునరుత్పత్తి యాజమాన్యం మరియు విచక్షణా పూరితంగా ఔషధ వినియోగం గురించి రైతులు తెలుసుకోవాలని సూచించారు. కేవీకే, మామ్నూరు, వరంగల్ ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ డా. బిందు మాధురి మాట్లాడుతూ పశువులు ఆరోగ్యంగా ఉంటే మనుషులు కూడా ఆరోగ్యంగా ఉంటారని, కాబట్టి రైతులు అన్ని జీవుల ఆరోగ్య రక్షణ కొరకు పాటు పడాలని సూచించారు. పశు సంవర్ధక శాఖ నుండి డా. కిరణ్ కుమార్ పాల్గొని రైతులకు శాఖా పరమైన సబ్సిడీల గురించి, ఇతర స్కీమ్స్ గురించి తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కేవీకే మామ్నూరు శాస్త్రవేత్తలు డా. అరుణ జ్యోతి, డా. సాయికిరణ్, కే.వి.కే – గడ్డిపల్లి శాస్త్రవేత్తలు ఎన్. సుగంధి, సి. హెచ్ నరేష్, ఎ.కిరణ్, పి.అక్షిత్ స్థానిక పశు వైద్యాధికారిణి డా. జయసుధ మరియు 50 మంది రైతులు పాల్గొన్నారు.




## అకాల వర్షానికి రైతులు ఆగమాగం



**- ఈదురు గాలులు వర్షానికి నేల కొరుగుతున్న పంట పొలాలు**
**- మబ్బుల వాతావరణానికి ఎండాకు తెగుళ్లు**

గరిడేపల్లి అక్టోబర్ 23 (నిజం చెపుతాం)సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండల పరిసర ప్రాంతాల పంట పొలాలలో రెండు రోజులుగా కురుస్తున్న తుఫాను వర్షాలకు కోతకొచ్చిన పంట పొలాలు నేలకొరుగుతున్నాయి. అంతేకాకుండా ఈని పాలు పోసుకునే పంట పొలాలు బ్యాక్టీరియా ఎండాకు తెగులుతో వడ్లు పాలు పోసుకోకుండా తాలు గింజలు గా మారుతున్నాయి. ఓవైపు కోతకొచ్చిన పొలాలు నేలకొరకడం మరోవైపు ఈని పాలు పోసుకొని దశలోని పొలాలకు ఎండాకు తెగులు వైరస్ సోకడంతో రైతులు తీవ్రంగా ఆందోళన చెందుతున్నారు. ఏది ఏమైతేనేమి ఈ మబ్బులు ఇలానే కొనసాగితే రైతులు తీవ్రంగా నష్టపోక తప్పదు.

## సాగు నీటి ప్రాజెక్టులకు కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట





**- మాడ్గులలో కళ్యాణ లక్ష్మి,కేఎల్ ఐ భూనిర్వాసితులకు చెక్కుల పంపిణీ...**
**- ప్రతి ఎకరానికి సాగునీరు అందిస్తాం ...**
**- ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి..**

మాడ్గుల అక్టోబర్ 23(నిజం చెపుతం):ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంక్షేమ పథకాలతో పాటు సాగునీటి ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి చేయించేందుకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. గురువారం మాడ్గుల మండల కేంద్రంలోని రైతు వేదికలో కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ లో భూములు కోల్పోయిన 87 మంది రైతులకు రెండు కోట్ల 33 లక్షల రూపాయల పరిహారాన్ని అందించడంతోపాటు 63 మంది మహిళలకు కళ్యాణ లక్ష్మి చెక్కులను ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన ప్రాంతానికి చెందిన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఉండడం మన అందరి అదృష్టమని పాలమూరు జిల్లాలోని పెండింగ్ ప్రాజెక్టులు అయినా పాలమూరు ఎత్తిపోతల పథకం,డిండి లిఫ్ట్ ఇరిగేషన్, దాదాపు పూర్తి అయిన కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ తో కల్వకుర్తి నియోజకవర్గంలోని గ్రామాలకు సాగునీరు అందుతుందని దీంతో గ్రామాలలోని రైతుల దశ దిశ మారుతుందని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. మండలంలోని ప్రధాన సమస్యలన్నిటిని పరిష్కరించేందుకు ఈ ప్రాంతానికి చెందిన ముఖ్యమంత్రి మామ సూదిని పద్మా రెడ్డి,మాజీ ఎంపీపీ కాంగ్రెస్ పార్టీ పిసిసి నాయకులు సూదిని రామ్ రెడ్డిల కృషి అభినందనీయమని అన్నారు.ఈ కార్యక్రమంలో కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ డిఈఈ దేవన్న,ఈఈ శ్రీకాంత్, తహసిల్దార్ వినయ్ సాగర్,డిప్యూటీ తాసిల్దార్ రాజశేఖర్ రెడ్డి, ఎంపీఓ వేజన్న,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బట్టు కిషన్ రెడ్డి,మాడ్గుల విజయ డైరీ చైర్మన్ బొజ్జ సాయి రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యాచారం వెంకటేశ్వర్లు గౌడ్,సూదిని కొండల్ రెడ్డి, కొత్త పాండు గౌడ్,సూదిని శ్రీనివాస్ రెడ్డి,కాట్ల యాదయ్య గౌడ్,అందుగుల తాజా మాజీ సర్పంచ్ జయలక్ష్మి రాజు, ఉపసర్పంచ్ మిద్దె రాములు,సామల నిరంజన్ గౌడ్,డైరెక్టర్ బొజ్జ జగ్పాల్ రెడ్డి,కొప్పుల జగన్ గౌడ్, ఏఎంసి డైరెక్టర్లు పల్లె జంగయ్య గౌడ్, ఉడుతల యాదయ్య గౌడ్, జెల్ల రమేష్ గౌడ్,సంపతుకుమార్, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు కాట్ల యాదయ్య గౌడ్, కల్వకుర్తి యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గాదెమోని దళపతి గౌడ్, బొడ్డు యాదయ్య,మీసేవ శివ, ఆశిరెడ్డిపల్లి కొండల్ రెడ్డి,తాజా మాజీ ప్రజాప్రతినిధులు,గ్రామ కార్యదర్శులు,జిపిఓలు తదితర నాయకులు మహిళలు పాల్గొన్నారు.

## సిపిఎస్ కానిస్టేబుల్ ప్రమోద్ కుటుంబాన్ని పరామర్శించిన అర్బన్ ఎమ్మెల్యే

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 23 (నిజం చెపుతాం):–



నిజామాబాద్ లోఇటీవల హత్యకు గురైన సీసీఎస్ కానిస్టేబుల్ ప్రమోద్ కుటుంబాన్ని అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ ప రా మ ర్శిం చా రు . ప్ర మో ద్ తల్లి,భార్య,కుటుంబ సభ్యులతో మాట్లాడి వారి పరిస్థితిని తెలుసుకున్నారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ విధి నిర్వహణలో ప్రాణత్యాగం చేసిన ప్రమోద్ త్యాగం ఎప్పటికీ మరువలేమన్నారు.ఆయన కుటుంబం ఒంటరిగా లేదని,ప్రభుత్వం,ప్రజలు వారితో ఉన్నారని” ధైర్యం చెప్పారు.ధన్‌పాల్ సూర్యనారాయణ వారి కుటుంబానికి ఆర్థికంగా మరియు విద్యాపరంగా సహాయం అందిస్తానని ప్రకటించారు.అలాగే ప్రమోద్ గారి పిల్లలు పదో తరగతి వరకు చదువుకునే విద్యా ఖర్చులు తానె భరిస్తాను అని హామీ ఇచ్చారు.విధి నిర్వహణలో ఉన్న కానిస్టేబుల్ ని రౌడీషీటర్ రియాజ్ దారుణంగా హతమార్చడం తీవ్ర బాధను కలిగించిందని ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పోలీస్ శాఖ రౌడీ షీటర్ల పై కఠినమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. సిసిఎస్ కానిస్టేబుల్ ప్రమోద్ కుటుంబ పరామర్శలో బీజేపీ సీనియర్ నాయకులు లోక భూపతి రెడ్డి,పెద్దోళ్ల గంగారెడ్డి,బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి. నాగోళ్ళలక్ష్మినారాయణ,బీజేపీ నాయకులు న్యాలం రాజు,శివ,ఆనంద్ రావు బీజేపీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇల్లు వేగంగా పూర్తి చేయాలి

**- జిల్లా కలెక్టర్ రాజర్షి షా**



ఇచ్చోడ అక్టోబర్ 23,(నిజం చెపుతాం): మండల కేంద్రంలోని బోరిగామ గ్రామంలో జరుగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల పురోగతిని జిల్లా కలెక్టర్ రాజర్ష షా గురువారం పరిశీలించారు. నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని లబ్ధిదారులు, అలాగే అధికారులను ఆదేశించారు. పేదలకు ఇల్లు త్వరగా అందించవలసిన బాధ్యత అందరిపై ఉందని ఆయన అన్నారు. పనులను వేగవంతం చేయడంలో ఎలాంటి అలసత్వం వహించ వద్దు అని కలెక్టర్ స్పష్టం చేశారు. కార్యక్రమంలో పలు శాఖల అధికారులు, గ్రామస్తులు, ప్రజలు తదితరులు ఉన్నారు.

## ఎస్సీ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర చైర్మన్ కు సన్మానం



ఇచ్చోడ అక్టోబర్ 23,(నిజం చెపుతాం) మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గురువారం హైదరాబాద్ లో ఆల్ ఇండియా నేషనల్ కాంగ్రెస్ పార్టీ కమిటీ ఏఐసీసీగా అలాగే ఎస్సి కార్పొరేషన్ విభాగం లో నేషనల్ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేషన్ గా నియమితమైన సందర్భంగా నాగరి ప్రీతం అన్నకు శుభాకాంక్షలు తెలుపు అదేవిధంగా హైదరాబాద్ లో ఆయన చాంబర్లో ఇచ్చోడ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు నడుకుంట ఆశన్న, కూసున్న పెల్లి స్వామి, బిక్క గంగన్న, మల్యాల అంజయ్య, దుబ్బాక నరేష్ తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# నవీన్ గోల్డ్ బ్రదర్స్' సౌజన్యంతో హోంగార్డుల పిల్లలకు ఆర్థిక సాయం






అక్టోబర్ 23 (నిర్మల్ జిల్లా ప్రతినిధి నిజం చెపుతాం) పోలీస్ అమరవీరుల వారోత్సవాల సందర్భంగా నిర్మల్ జిల్లా పోలీసులు వినూత్న కార్యక్రమాన్ని చేపట్టారు. ప్రతిభ ఉండి ఆర్థికంగా వెనుకబడిన 20 మంది హోంగార్డుల పిల్లలకు నవీన్ గోల్డ్ బ్రదర్స్ సౌజన్యంతో ఆర్థిక సహాయం అందించారు. నిర్మల్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో గురువారం జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ డా.జి. జానకి షర్మిల ఐపీఎస్, నవీన్ జ్యువెలర్స్ యాజమాన్యంతో కలిసి హోంగార్డు కుటుంబాలకు చెందిన 20 మంది ప్రతిభావంతులైన విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ. 10,000 విలువైన చెక్కులను అందజేశారు. మరణించిన హోంగార్డుల పిల్లలకు కూడా ఈ సహాయం అందించడం విశేషం.నిర్మల్ జిల్లాకు చెందిన పోలీస్ కుటుంబంలో జన్మించిన నవీన్ స్థాపించిన నవీన్ గోల్డ్ బ్రదర్స్ సామాజిక బాధ్యతగా ఈ కార్యక్రమానికి ముందుకు వచ్చింది.ప్రతిభావంతుల ప్రశంససహాయం పొందిన విద్యార్థులలో జాదవ్ దివ్య నీట్ పరీక్షలో 485 మార్కులు సాధించి ప్రస్తుతం ఎంబీబీఎస్ చదువుతోంది. ఆర్. లావణ్య ఇంటర్మీడియట్‌లో 'ఏ' గ్రేడ్ సంపాదించి ఐఐటీ మొదటి సంవత్సరం చదువుతోంది. మెంగ్ అనన్య 8వ తరగతిలోనే 'సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సీ' సీటు దక్కించుకుంది. ఆరుగురు విద్యార్థులు ఇంటర్మీడియట్‌లో ఉత్తమ ప్రతిభ కనబరిచి బీ-టెక్ చదువుతుండగా, ఒకరు ఎల్ఎల్బీ, ఒకరు ఫార్మసీ, ఒకరు డిగ్రీ చేస్తున్నారు. ఎనిమిది మంది విద్యార్థులు ఎస్ఎస్సీలో మెరిట్ గ్రేడ్ సాధించి ఇంటర్ చదువుతున్నారు.ఎస్పీ డా. జి. జానకి షర్మిల వ్యాఖ్యలు:ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, పోలీస్ శాఖలో పేద కుటుంబాల నుంచి వచ్చిన సిబ్బంది ఉన్నారని, వారి పిల్లలు ప్రతిభావంతులైనప్పటికీ కష్టపడి చదువుకుంటున్నారని తెలిపారు. వారి ప్రతిభను గుర్తించి ఉన్నత విద్యలో మరింత రాణించేందుకు ఈ ప్రోత్సాహం అందించామన్నారు. ప్రజల భద్రత కోసం తల్లిదండ్రులు రేయింబవళ్లు కష్టపడుతుంటే, వారి కుటుంబాల పిల్లలకు అందించే ఈ చిన్న ఆర్థిక సహాయం వారి భవిష్యత్తు నిర్మాణానికి దోహదపడుతుందని పేర్కొన్నారు. పేద పోలీస్ కుటుంబాల పిల్లలకు ఆర్థిక సహాయం చేసిన నవీన్ జ్యువెలర్స్ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు.నవీన్ జ్యువెలర్స్ యజమాని మాటలు:"నేను ఒక పోలీస్ కుటుంబానికి చెందిన వ్యక్తిని. చిన్నప్పటి నుంచి పోలీస్ వాతావరణంలో పెరిగిన కారణంగా, మా సిబ్బంది – కానిస్టేబుళ్లు, హోంగార్డులు – ఎదుర్కొనే కష్టాలు నాకు తెలుసు. అందుకే మా పోలీస్ కుటుంబాల పిల్లలను ప్రోత్సహించాలనే ఆలోచనతో, జిల్లా ఎస్పీ మేడమ్‌తో చర్చించి ఈ ఆలోచనను అమలు చేశాను" అని నవీన్ జ్యువెలర్స్ యజమాని తెలిపారు.విద్యార్థి స్పందన:సహాయం పొందిన పోలీస్ పిల్లల్లో ఒకరు మాట్లాడుతూ, తమకు ఇంతవరకు ఎవరూ ఇలాంటి సహాయం చేయలేదని, ఎస్పీ మేడంకు ఇంత గొప్ప ఆలోచన రావడం సంతోషకరమన్నారు. "ఈ ప్రోత్సాహం మాకు ఎంతో ఆత్మవిశ్వాసం కలిగిస్తోంది. మా తల్లిదండ్రుల త్యాగం వృథా కాకుండా చదువులో మెరుగుపడేందుకు కృషి చేస్తాం" అని ఆ విద్యార్థి అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ డా.జి. జానకి షర్మిల ఐపీఎస్ తో పాటు నవీన్ జ్యువెలర్స్ యాజమాన్యం ప్రతినిధులు, పోలీస్ అధికారులు, సిబ్బంది కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఎస్పీ, నవీన్ జ్యువెలర్స్ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు.

# జన్నారం మండలంలో ఘోర రోడ్డు ప్రమాదం..ఇద్దరు మృతి



జన్నారం,అక్టోబర్ 23,(నిజం చెపుతాం న్యూస్) జన్నారం మండలంలోని మొర్రిగూడ గ్రామ సమీపంలోని నిర్మల్-మంచిర్యాల వెళ్లే ప్రధాన రహదారిపైన గురువారం మధ్యాహ్నం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఎదురెదురుగా వస్తున్న బొలెరో,బైక్ ఢీకొన్నాయి.ఈ ప్రమాదంలో బైక్ పై ప్రయాణిస్తున్న ఇద్దరూ అక్కడికక్కడే మృతిచెందారు.విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతి చెందిన ఇద్దరిని ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్ మండలంలోని ఘన్పూర్ చెందిన దోసండ్ల అంకన్న,నాగపూర్ కు చెందిన సీడం మోతీరాం గా గుర్తించారు.సంఘటన స్థలాన్ని లక్షెట్టిపేట సీఐ రమణమూర్తి ఎస్సై అనూష సందర్శించారు.కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై అనూష పేర్కొన్నారు.

# సోయ రైతులకు అండగా ఉంటాం

**- రాష్ట్ర ప్రభుత్వం ప్రతి రైతు పండించిన చివరి గింజ వరకు కొనుగోలు మార్కెట్ కమిటీ చేస్తుందని**

**- బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ భోడ్డు గంగారెడ్డి**

**.కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి మాట్లాడుతూ**



ఇచ్చోడ అక్టోబర్ 23,(నిజం చెపుతాం):గత కొన్ని రోజులుగా బోథ్,ఇచ్చోడ , ఆదిలాబాద్ మార్కెట్ యార్డులలో గురువారం బోథ్ మార్కెట్ చైర్మన్ బొడ్డు గంగారెడ్డి మాట్లాడుతూ సోయా ధాన్యాన్ని ఆరబెడుతున్నారని త్వరగా కొనుగోలు చేయాలని, వర్షం ద్వారా రంగు మారిన, నానిపోయిన ధాన్యాన్ని, అధిక మొత్తంలో దిగుబడి ఉండడం వల్ల ఒక ఎకరానికి 12 క్వింటాళ్ల వరకు కొనుగోలు చేయాలని రైతుల కోరడంతో అదిలాబాద్ జిల్లా కలెక్టర్, మార్క్ ఫెడ్ డిఎం, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సమాచారం అందించి త్వరలో సోయాబీన్ కొనుగోలు చేయాలని కోరారు రెండు మూడు రోజుల్లో సోయాబీన్ పూర్తిస్థాయి కొనుగోలు షెడ్యూలు విడుదల చేసేలా అధికారులకు ఆదేశాలు జారీ చేస్తామని మంత్రి కార్యాలయం తెలిపింది ఆయన అన్నారు.

# మత ఉన్మాదులను అడ్డుకోలేక అరెస్టులా...? సిగ్గుచేటు .





అక్టోబర్ 23 (నిర్మల్ జిల్లా ప్రతినిధి నిజం చెపుతాం) బీజేపీ నిర్మల్ జిల్లా అధ్యక్షులు రితేష్ రాథోడ్. గో"రక్షకుడు ప్రశాంత్ పై కాల్పులు జరిగిన ఘటనకు నిరసనగా... బిజెపి రాష్ట్ర అధ్యక్షులు శ్రీ రామచందర్ రావు గారి ఆధ్వర్యంలో శాంతి యుతంగా నిరసన తెలియజేస్తుంటే, మా నాయకులను, కార్యకర్తలను అరెస్టు చేయడం కాంగ్రెస్ ప్రభుత్వ దౌర్భాగ్యకర విధానాలకు నిదర్శనమని బీజేపీ నిర్మల్ జిల్లా అధ్యక్షులు రితేష్ రాథోడ్ మండి పడ్డారు. గురువారం నిర్మల్ జిల్లా కలెక్టర్ శ్రీమతి శ్రీ.అభిలాష అభినవ్ గారికి నిర్మల్ బీజేపీ నాయకులతో కలిసి మెమొరాండం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చినప్పటి నుండి ఓ వైపు ఆలయాలపై దాడులు పెరుగుతున్నా...మరోవైపు ఉన్మాద మూకలు బహిరంగంగా తుపాకులతో కాల్పులు జరుపుతున్నా ఓ వర్గం ఓట్ల కోసం సిగ్గులేకుండా నిశ్శబ్దంగా ఉండడం హిందువులను అవమానించడమే అవుతుందనీ ఆవేదన వ్యక్తం చేశారు. గో హత్యలను అడ్డుకోలేరు. గోమాత హత్యలను అడ్డుకోవాలని చూస్తున్న వారిపై విద్రోహ శక్తులు కాల్పులు జరిపితే స్పందించలేరనీ, హిందూ ఆలయాల పై దాడి జరిగితే "పిచ్చి" ప్రకటనలు చేస్తారు. ఇంత చేతగాని కాంగ్రెస్ ప్రభుత్వానికి హిందువుల ఐక్య శక్తి చూపే సమయం ఆసన్నమైందనీ పేర్కొన్నారు .గోరక్షకుడు ప్రశాంత్ పై కాల్పులు జరిపిన దుండగులను వెంటనే అరెస్టు చేయాలి. రాష్ట్రవ్యాప్తంగా గో హత్యలను చిత్తశుద్ధితో అడ్డుకోవాలి. లేకుంటే జరిగే పరిణామాలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఖచ్చితంగా బాధ్యత వహించవలసి ఉంటుందనీ రితేష్ రాథోడ్ హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో నిర్మల్ జిల్లా ప్రధాన కార్యదర్శులు యాతలం చిన్నారెడ్డి, కరిపే విలాస్ కుమార్,జిల్లా ఉపాధ్యక్షులు సత్యం చంద్ర కాంత్, జిల్లా కార్యాలయ కార్యదర్శ రాచకొండ సాగర్,జిల్లా మీడియా కన్వీనర్ బుర్ర రమేష్ గౌడ్,బీజేపీ సీనియర్ నాయకులు మేడిసేమ్మే రాజు, సామ రాజేశ్వర్ రెడ్డి, ఆడేపూ సుధాకర్,కమల్ నయన్,శ్రావణ్ రెడ్డి,నిర్మల్ పట్టణ అధ్యక్షులు సుంకరి సాయి, ప్రధాన కార్యదర్శి విజయ్ గిల్లి,బీజేపీ నిర్మల్ నాయకులు జమాల్,జుట్టు దినేష్,తిరుమల చారి, తదితరులు పాల్గొన్నారు.

# ఒంటికి.. రెంటికి.. బయటకు వెళ్లాల్సిందే





**- 115 విద్యార్థులకు ఒక్కటంటే ఒక్కటి మరుగు దొడ్డి టాయిలెట్ లేని పాఠశాల**

**- తప్పనిసరి పరిస్థితి లో అపరిశుభ్ర పరిసరాల్లో ఒంటికి రెంటికి బయటకు వెళ్తున్న విద్యార్థులు**

**- అసంపూర్తి కౌంపాండ్**

**- సమస్య లకు నిలయం గా పాఠశాల**

**- పట్టించుకోని అధికారులు నాయకులు**

తలమడుగు అక్టోబర్ 23( నిజం చెపుతాం ప్రతినిధి): అది ఓ ప్రభుత్వ పాఠశాల అందులోను చిన్న పిల్లలు చదివే ప్రైమరీ పాఠశాల ఆ పిల్లలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని రకాల సౌకర్యాలు ముఖ్యం గా టాయిలెట్స్ మరుగు దోడ్లు కలిగి ఉండాలి కానీ దీనికి భిన్నంగా ఉంటుంది ఆ పాఠశాల అదే తలమడుగు మండల కేంద్రం లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఇక్కడ దాదాపు గా 115 మంది విద్యార్థులు చదువును అభ్యసిస్తున్నారు అయితే ఈ విద్యార్థులకు ఒక్కటి అంటే ఒక్కటి కూడా టాయిలెట్ మరుగు దొడ్డి లేని పరిస్థితి ఇది నమ్మడానికి నమ్మశక్యంగా లేకున్నా ఇదే నిజం మండల కేంద్రం లో ప్రధాన రహదారికి అనుకోని అలాగే ఎమర్వో ఎంపీడీఓ ఆఫీసులకు కూత వేటు దూరం లో ఉన్న ఈ పాఠశాల ను పట్టించునే నాథుడే లేదు దీంతో విద్యార్థులు ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు కలకృత్యాల కొరకు బాలురైతే సమీప ఖాళీ స్థలాలకు వెళ్తుండగా బాలికల బాధలు మాత్రం వర్ణణాతీతం ప్రభుత్వ పాఠశాలలో పేద విద్యార్థులే ఎక్కువగా చదువుతుంటారు మరుగుదొడ్లు మూత్రశాలలు లేకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు మూత్రశాలలు లేకపోవడంతో కాలకృత్యాలు తీర్చుకోవడానికి నరక యతన అనుభవిస్తున్నారు బాలురు కలకృత్యాలు తీర్చుకోవడం కోసం బయటకు వెళ్తుండటంతో ఏదైనా ప్రమాదం జరుగుతుందోనని ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు ఇప్పటికైనా అధికారులు స్పందించి బాలబాలికలకు వేర్వేరుగా టాయిలెట్స్ మరుగు దోడ్లు నిర్మించాలనీ కోరుకుంటున్నారు

## అసంపూర్తిగా ప్రహరీ గోడ..

పాఠశాల చుట్టూ రక్షణ కోసం ప్రహరీ గోడను నిర్మించగా దాని నిర్మాణం మధ్యలోనే ఆగిపోయింది సరిగ్గా ప్రధాన రహదారి వైపు ఉండే ప్రహరీ గోడ అసంపూర్తిగా ఉండడం తో పిల్లలు ఇంటర్వెల్ సమయం లో దాని గుండానే బయటకు వస్తున్నారు నిత్యం వందలాది వాహనాలు రాకపోకలు సాగిస్తున్న రహదారి వైపు విద్యార్థులు వెళ్తుండడం తో విద్యార్థులకు ఎటునుండి ప్రమాదం పొంచి వస్తుందో అని ఉపాధ్యాయులు పిల్లల తల్లితండ్రులు భయపడుతున్నారు ఇప్పటికైనా ప్రజా ప్రతినిధులు అధికారుల పట్టించుకోని అసంపూర్తిగా మిగిలిన ప్రహరీ గోడ ను పూర్తి చెయ్యాలని వేడుకుంటున్నారు

## ఉన్నతాధికారులు స్పందించాలి....

గోంటిముక్కుల రూపేందర్. విద్యార్థిని తండ్రి

ప్రభుత్వ పాఠశాల లో మౌలిక వసతులు కల్పించాల్సిన బాధ్యత ప్రజా ప్రతినిధుల అధికారుల మీద ఉంది విద్యార్థుల భవిష్యత్ ను దృష్టిలో ఉంచుకొని ఇప్పటికైనా వెంటనే స్పందించి విద్యార్థుల సంఖ్య కు అనుగుణంగా టాయిలెట్స్ మరుగు దోడ్లలను త్వరిత గతిన నిర్మించాలి అసంపూర్తిగా ఉన్న పాఠశాల ప్రహరీ గోడనే పూర్తి చేసి విద్యార్థుల కు రక్షణ కల్పించాలి

# ముదిగొండ మండల పరిధిలోని రైతులకి వ్యవసాయ శాఖ వారి విజ్ఞప్తి

- వ్యవసాయ శాఖ అధికారి ఎస్. సరిత.



పాలేరు, ముదిగొండ. అక్టోబర్ 23 ( నిజం చెపుతాం న్యూస్)ముదిగొండ మండల పరిధిలోని రైతులందరికీ తెలియజేయునది ఏమనగా వ్యవసాయ యాంత్రీకరణ పథకం 2025- 26 కింద ముదిగొండ మండలానికి

1 మ్యానువల్ స్ప్రేయర్లు -230
2 పవర్ స్ప్రేయర్లు - 32
3 పవర్ టిల్లర్లు -1
4 బ్రష్ కట్టర్లు -2
5 పవర్ ఫీడర్ -1

వీటికి గాను 24/10/2025 న .ముదిగొండ మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో అప్లికేషన్లు స్వీకరించబడును చిన్న సన్న కారు మరియు ఎస్సీ ఎస్టీ మరియు మహిళా రైతులకు 50 శాతం సబ్సిడీ పెద్ద రైతులకు 40 శాతం సబ్సిడీ మీద ఇవ్వబడును. దీనికి కావలసిన పత్రాలు

1). ఆధార్ కార్డు జిరాక్స్ - 3
2). పట్టాదారు పాస్ బుక్ -3
3 ). రైతు పాస్ ఫోటోలు - 3

తీసుకొని రాగలరు.

వ్యవసాయ శాఖ అధికారి ఎస్.సరిత.

# రాష్ట్రంలో శాంతి భద్రతల పరిస్థితి క్షీణిస్తుంది దని ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి ఆరోపణ




అక్టోబర్ 23 :నిర్మల్ జిల్లా ప్రతినిధి నిజం చెప్పుతాం రాష్ట్రంలో శాంతిభద్రతల పరిస్థితిపై బీజేపీ ఆందోళన రాష్ట్రంలో శాంతిభద్రతల పరిస్థితి క్షీణిస్తోందని బీజేపీ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి అభిప్రాయపడ్డారు. గో సంరక్షణలో భాగంగా దాడికి గురై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వ్యక్తిని సికింద్రాబాద్ యశోద ఆసుపత్రిలో ఆయన సహచర ఎమ్మెల్యేలతో కలిసి పరామర్శించారు. బాధితుడి ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, శాంతిభద్రతల పరిరక్షణలో ప్రభుత్వం మరింత కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. హింసాత్మక ఘటనలపై నిష్పాక్షికంగా దర్యాప్తు జరిపి, నిందితులను చట్టం ప్రకారం శిక్షించాలన్నారు. గో సంరక్షణ చట్టాల అమలు పట్ల ప్రభుత్వం మరింత జాగ్రత్తగా ఉండాల్సిన అవసరం ఉందని తెలిపారు.రాష్ట్రంలో ప్రజల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని, సామాజిక శాంతి స్థాపనకు అన్ని వర్గాలు సహకరించాలని మహేశ్వర్ రెడ్డి అన్నారు. బీజేపీ ప్రజలతో కలసి శాంతి, సామరస్యానికి కట్టుబడి ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు రామారావు పటేల్, పాల్వాయి హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే గెలుపుకు సమీక్ష సమావేశంలో పాల్గొన్న మాజీ జెడ్పీటిసి కొప్పుల సైదిరెడ్డి

హుజూర్నగర్ మండలం అక్టోబర్ 23 నిజం చెపుతాం న్యూస్ రూరల్ హుజూర్నగర్ మండలం అమరవరం గ్రామ బిఆర్ఎస్ మాజీ జెడ్పీటిసి కొప్పులు సైదిరెడ్డి జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో భాగంగా మాగంటి సునీత గెలుపు కై మాజీ మంత్రివర్యులు సూర్యాపేట ఎమ్మెల్యే గుంతకల్లు జగదీశ్వర్రెడ్డి ఆదేశం సారం వంటిది నరసింహారెడ్డి గారు ఆదేశాలతో ఈరోజు జూబ్లీహిల్స్ రాగి లక్ష్మారెడ్డి గారి ఇంట్లో మాజీ మంత్రివర్యులు ఎన్నికల సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగినది ఈ సమావేశంలో మన హుజూర్నగర్ మాజీ జెడ్పీటిసి కొప్పుల సైదిరెడ్డి మరియు మండల ప్రధాన కార్యదర్శి సయ్యద్ అబ్దుల్ నబి మండలం మైనార్టీ నాయకులు మహమ్మద్ మునీర్ తమ్మిశెట్టి గోపి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు



# ట్రాఫిక్ ఇంచార్జ్ ఎస్సైగా కృష్ణ చైతన్య

**- నారాయణపేట జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఐపీఎస్ ఆదేశాల మేరకు నారాయణపేట టౌన్ ట్రాఫిక్ ఇంచార్జిగా (%=ూX%) రిజర్వ్ సబ్ ఇన్స్పెక్టర్ శ్రీ కృష్ణ చైతన్యను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.**



నారాయణపేట జిల్లా ప్రతినిధి అక్టోబర్ 23 ( నిజం చెపుతాం)జిల్లా కేంద్రంలో వాహన రద్దీ, ట్రాఫిక్ నియంత్రణ, రోడ్డు భద్రత చర్యలను మరింత బలోపేతం చేయడం కోసం ఈ నియామకం చేపట్టినట్లు ఎస్పీ తెలిపారు. టౌన్ లో ఎలాంటి ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఎస్ఐ కి సూచించారు. ట్రాఫిక్ నిబంధనలు కచ్చితంగా అమలులో ఉండేలా, ప్రజలకు అవగాహన కల్పించే దిశగా కృషి చేయాలని ట్రాఫిక్ ఎస్సైకి సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ు "జిల్లాలో ట్రాఫిక్ నియంత్రణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని, ప్రజలకు ఎలాంటి ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చూడాలని మరియు ప్రజలు ట్రాఫిక్ నియమాలను పాటించేలా పోలీసులు కృషి చేయాలి" అని అందుకు ప్రజలు సహకరించాలని ఎస్పీ తెలిపారు.

# సాంకేతిక విద్యపై పట్టు సాధించాలి...

నారాయణపేట జిల్లా ప్రతినిధి అక్టోబర్ 23 ( నిజం చెపుతాం)విద్యార్థులు సాంకేతిక విద్యపై పట్టు సాధించాలని నారాయణపేట మండలం జాజాపూర్ ఉన్నత పాఠశాల ఎచ్ ఎం.భారతి అన్నారు.గురువారం జాజాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏ బుక్ ఆన్ డిజిటల్ లార్నింగ్ పుస్తకాలను విద్యార్థులకు పంపిణీచేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడు తూ ఏ బుక్ఆన్ డిజిటల్ లర్నింగ్ పుస్తకాలు ఆరో తరగతి నుండి 9వ తరగతి వరకు విద్యార్థులకు ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. ఈ పుస్తకాలలో డాటా సైన్స్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ డిజిటల్ థింకింగ్ మరియు డిజిటల్ సిటిజన్షిప్ అనే అంశాలు ఉన్నాయని తెలిపారు.ఆ అంశాలను విద్యార్థులకు తెలియజేసినచో నేటి సమాజంలో శాస్త్ర రంగంలో అభివృద్ధి చెందుతారని అన్నారు.



ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విజయ మంగళ, మధుసూదన్, హెచ్ భాను ప్రకాష్, లక్ష్మణ్, ప్రతాప్, నరసింహ, నిర్మలా, శశిరేఖ, శిరీష, శ్రీదేవి పాల్గొన్నారు.

# గోసంరక్షుడు సోనుసింగ్ పై కాల్పులు జరిపిన వారిని కఠినంగా శిక్షించాలి

**- ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్**





అక్టోబర్ 23 నిర్మల్ జిల్లా ప్రతినిధి నిజం చెపుతాం హైదరాబాదులో గో రక్షకుడు ప్రశాంత్ సింగ్ సోను పై కాల్పులు జరిపిన దుండగులను కఠినంగా శిక్షించాలని ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ డిమాండ్ చేశారు.గురువారం హైదరాబాద్ లో ని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సోనూసింగ్ పరామర్శించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి తో పాటు ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు తో కలిసి సోనూసింగ్ ను పరామర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో హిందువులకు రక్షణ లేకుండా పోతుందన్నారు. సోనూ సింగ్ పై దాడి వెనుక ఉన్న వారిని తక్షణమే పోలీసు యంత్రాంగం గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. ప్రశాంత్ సింగ్ లాంటి గో రక్షకులపై అసత్య ప్రచారాలు మానుకోవాలన్నారు. హిందువుల మనోభావాలకు ముడిపడినటువంటి గోవులను రక్షించాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం పై ఉందన్నారు.సోను సింగ్ కుటుంబాన్ని బిజెపి పార్టీ తరుపున ఆదుకుంటామన్నారు. తక్షణమే కాల్పులు జరిపిన దుండగులను పట్టుకోవాలని లేని పక్షం లో ఆందోళన పోరాటాలను తీవ్రతరం చేస్తామన్నారు.

## ఈవీఎం గోదాంను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో అక్టోబర్ 23 (నిజం చెపుతాం)కలెక్టరేట్ సమీపంలో గల ఈవీఎం గోదాం కేంద్రాన్ని సాధారణ తనిఖీల్లో భాగంగా గురువారం జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అన్ని రిజిస్టర్లను తనిఖీ చేశారు. సీసీ కెమెరాల పనితీరు పరిశీలించారు. పోలీసు సిబ్బంది నిరంతరం మెరుగైన భద్రతను నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, అధికారులు సర్వరాజ్, రాజశ్రీ, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# గోరక్షకుడు ప్రశాంత్ సింగ్ పై కాల్పులు జరిపిన ఎంఐఎం గుండాల పై కఠిన చర్యలు తీసుకోవాలి...

గండిపేట్, అక్టోబర్ 23 ( నిజం చెపుతాం): గోరక్షకుడు ప్రశాంత్ సింగ్ సోను పై ఎంఐఎం గుండాలు జరిపిన కాల్పుల ఘటనకు రాష్ట్ర డీజీపీ ఆఫీస్ వద్ద ధర్నాకు వెళ్లిన భాజపా నాయకులను అరెస్టు చేయడం ఎంతవరకు సమంజసం అని బిజెపి ఎస్సీ మోర్చా కార్యాన్ ఇన్చార్జి మజ్జి. పూర్ణచంద్రరావు అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో గో హంతకుల ఆగడాలు పెరిగాయని, కాంగ్రెస్ ప్రభుత్వం ఎంఐఎం రజాకార్ల అజెండా ను అమలు పరుస్తుందని ఆయన తీవ్రంగా విమర్శించారు. ఘటనకు నిరసనగా గురువారం ఉదయం లకిడీకపూల్ లోని రాష్ట్ర డిజిపి కార్యాలయం వద్ద బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రామ్ చందర్ రావు నాయకత్వంలో ధర్నాకు వెళితే బిజెపి కార్యకర్తలను పోలీసులు అరెస్టు చేసి నాంపల్లి పోలీస్ స్టేషన్కు తరలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో రజాకార్ల పాలన కొనసాగుతుందని ఆరోపించారు. గోరక్షకుడు ప్రశాంత్ సింగ్ సోను పై ఎంఐఎం గుండాలు కాల్పులకు పాల్పడడం తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఆయన ఈ సందర్భంగా హెచ్చరించారు. కాల్పులకు పాల్పడిన ఎంఐఎం గుండాలను వెంటనే అరెస్టు చేసి శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. లంగర్ హౌస్ డివిజన్ బిజెపి అధ్యక్షుడు డి శ్రీకాంత్ రావు, గోల్కొండ డివిజన్ అధ్యక్షుడు సతీష్ కుమార్, యువ మోర్చా కార్యాన్ కన్వీనర్ వి. ప్రశంత్, అల్వాల ఇంద్రసేనారెడ్డి, రాఘూర్ వినీత్ సింగ్ ధర్నాకు వెళ్లిన బిజెపి నాయకుల ను పోలీసులు అరెస్టు చేసి నాంపల్లి పోలీస్ స్టేషన్ కు తరలించి, సొంత పూచి కత్తు పై వారిని విడుదల చేశారు.



## భారతీయ జనతా పార్టీ గోల్కొండ జిల్లా కార్యదర్శిగా పాండు కుమార్

గండిపేట్, అక్టోబర్ 23 (నిజం చెపుతాం): భారతీయ జనతా పార్టీ గోల్కొండ జిల్లా కార్యదర్శిగా యు. పాండు కుమార్ నియామకమయ్యారు. ఈ సందర్భంగా పాండు కుమార్ మాట్లాడుతూ పార్టీ పెద్దలు నాపై నమ్మకం ఉంచి నన్ను భారతీయ జనతా పార్టీ గోల్కొండ జిల్లా కార్యదర్శిగా నియమించిన రాష్ట్ర అధ్యక్షులు



కిషన్ రెడ్డి, గోల్కొండ జిల్లా అధ్యక్షులు ఉమా మహేందర్, జిల్లా సీనియర్ నాయకులు, సహకరించిన డివిజన్ నాయకులకు కార్యకర్తలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పార్టీలో కష్టపడిన వారికి గుర్తింపు లభిస్తుందని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో బిజెపి పార్టీ గెలుస్తుందని గోల్కొండ కోటపై బీజేపీ జెండా ఎగరవేస్తామని ఈ సందర్భంగా తెలిపారు.

# జాతీయస్థాయి సాఫ్ట్ బేస్ బాల్ క్రీడలకు, గాయత్రీ విద్యానికేతన్ విద్యార్థులు ఎంపిక...

రామగుండం అక్టోబర్ 23,(నిజం న్యూస్) ఈ నెల18,19 తేదీలలో.. కోరుట్లలో..జరిగిన రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ సాఫ్ట్ బేస్ బాల్ క్రీడల్లో గాయత్రి విద్యానికేతన్ విద్యార్థులు ఎ.లాస్య ప్రియ,ఎ.మహిమ, కే.తనీష్ 9వ తరగతి పెద్దపెల్లి జిల్లా తరఫున రాష్ట్రస్థాయిలో.. ప్రాతినిధ్యం వహించి, ఉత్తమ ప్రతిభ చూపి జాతీయస్థాయికి అర్హత సాధించారు.వీరు నవంబర్ మహారాష్ట్రలో..జరిగే జాతీయ స్థాయి పోటీలలో పాల్గొంటారు. ఈ..ఎంపిక పట్ల,గాయత్రి విద్యాసంస్థల చైర్మన్ అల్లంకి శ్రీనివాస్ విద్యార్థుల యొక్క ప్రతిభను మరియు నైపుణ్యత శైలిని అభినందించారు.ఈ కార్యక్రమంలో..పాఠశాల కరస్పాండెంట్ ఎ.రజనీ దేవి,ప్రిన్సిపాల్ విజయ్,వ్యాయామ ఉపాధ్యాయులు ఎ. అజయ్ కుమార్,బి. మంజుల సంతోషాన్ని వ్యక్తం చేసి, అభినందించారు.





# సింగరేణి కళాకారుడుకి అరుదైన,ఘన సన్మానం..





రామగుండం అక్టోబర్ 23, (నిజం న్యూస్) త్వరలో..ఉద్యోగ విరమణ చేయబోతున్న సింగరేణి కళాకారుడు ఆర్.జి.3 ఏరియా ఓ.సి.పి1 కన్వేయర్ ఆపరేటర్ కొండ్ర రాధాకృష్ణ ను ఘనంగా సన్మానించారు.సెంటినరీ కాలనీ సి.ఈ.ఆర్ క్లబ్ లో నిర్వహిస్తున్న భూపాలపల్లి,ఆర్.జి 3 ఏరియాల ప్రాంతీయ స్థాయి సాంస్కృతిక పోటీలలో..నిరీక్షణ క్రియేషన్స్ అధినేత చంద్రపాల్ ఆధ్వర్యంలో..రెండు ఏరియాల కళాకారులు రాధాకృష్ణను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథులు కవ్వంపల్లి స్వామి,పర్వ శ్రీనివాస్ లు మాట్లాడుతూ..రాధాకృష్ణ ఒక క్రమశిక్షణ కలిగిన క్రీడా, కళాకారుడని,1992 లో సింగరేణి సంస్థలో.. ఉద్యోగంలో చేరినప్పటి నుండి కళలలో రాణిస్తూనే క్యారంబోర్డు,టేబుల్ టెన్నిస్,హాకీ క్రీడాకారుడిగా రాణించి కోల్ ఇండియా స్థాయి పోటీలలో పాల్గొని, పలు పతకాలు సాధించడని,కోల్ ఇండియా సాంస్కృతిక పోటీలలో జానపద గాయకుడిగా,గజల్ గాయకుడిగా పాల్గొని పతకాలు సాధించడాని కొనియాడుతూ..ఉద్యోగ విరమణ పేరుతో ఒక మంచి కళాకారుడిని కోల్పోవడం బాధాకరమైన ఉద్యోగ విరమణ అనేది అనివార్యమని అన్నారు.కాగా..ప్రాంతీయ స్థాయి సాంస్కృతిక పోటీలలో కళాకారుల ప్రదర్శనలు పలువురిని ఆకర్షించాయి.ఈ కార్యక్రమంలో.. కళాకారులు ఏఐటీయూసీ కేంద్ర కార్యదర్శి కవ్వంపల్లి స్వామి,స్పోర్ట్స్ సూపర్ వైజర్ పర్వ శ్రీనివాస్, నిరీక్షణ క్రియేషన్స్ బాధ్యులు చంద్రపాల్, మేజిక్ రాజాలతో పాటు, అంజి,దేవయ్య,కే. ఎల్.ఎన్. ప్రసాద్,సదానందం,తాళ్లపల్లి నారాయణ, ఆడిచర్ల శ్రీనివాస్,మహేందర్,రాయమల్లులతో పాటు,రెండు ఏరియాల కళాకారులు పాల్గొని,రాధాకృష్ణ కు శుభాకాంక్షలు తెలియచేసారు.

# ఎంపీ ఆర్ కృష్ణయ్య ప్రియ శిష్యుడు జక్కాచంద్రమోహన్

**- బీసీ రక్షక్ దళ్ రాష్ట్ర అధ్యక్షుడు జన్మదిన వేడుకలు**

జద్చర్ల అక్టోబర్ 23, (నిజం చెపుతాం)హైద్రాబాద్ బీసీ భవన్ లో ఎంపీ ఆర్ కృష్ణయ్య ప్రియ శిష్యుడు జక్కాచంద్రమోహన్ బీసీ రక్షక్ దళ్ రాష్ట్ర అధ్యక్షుడు జన్మదిన వేడుకలుహైద్రాబాద్ బీసీ వెల్ఫేర్ భవన్ లో ఎంపీ ఆర్ కృష్ణయ్య ప్రియ శిష్యుడు జక్కాచంద్రమోహన్బీసీ రక్షక్ దళ్ రాష్ట్ర అధ్యక్షుడు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారుఈ సందర్భంగా ఎంపీ ఆర్ కృష్ణయ్య మాట్లాడుతూ నేషనల్ బీసీ ఫ్రంట్ బీసీ సంఘం బీసీ యువజన సంఘం బీసీ విద్యార్థి జేఏసీ సంఘాల్లో గత 15 సంవత్సరాలుగా బీసీల కోసం అలుపెరుగని పోరాటాలు చేశారని బిసి విద్యార్థి సంఘాన్ని బలోపేతం చేయడానికి ఎంతో కృషి చేశారని భవిష్యత్తులో పెద్ద ఎత్తుకు ఎదగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని ఎంపీ ఆర్ కృష్ణయ్య గారు తెలిపారు



ఈ సందర్భంగా జక్కా చంద్ర మోహన్ మాట్లాడుతూ త్వరలోనే బీసీల రిజర్వేషన్ల సాధనకై పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్%c% ఫీజు రియంబర్స్మెంట్ కోసం త్వరలోనే పెద్ద ఎత్తున ఉద్యమాన్ని చేపడతానని జక్కా చంద్ర మోహన్ తెలిపారుఈ కార్యక్రమంలో తదితరులు బిసి ఉద్యమ నాయకులు పాల్గొన్నారు

# పల్లె డాక్టర్ సునీత ఆధ్వర్యంలో బాలు తండాలో ఆరోగ్య

**- ధర్మారావుపేట సబ్సెంటర్ పరిధిలో వైద్య శిబిరం**

నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి అక్టోబర్ 23(నిజం న్యూస్)నర్సంపేట మండలంలోని ధర్మారావుపేట సబ్సెంటర్ పరిధిలోని బాలు తండాలో ఈరోజు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ జ్యోతి ఆదేశాల మేరకు పల్లె డాక్టర్ సునీత ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు.ఈ శిబిరంలో ఎన్ సి డి స్క్రీనింగ్, బీపీ, షుగర్ పరీక్షలు, అలాగే మలేరియా, డెంగ్యూ టెస్టులు నిర్వహించగా, సాధారణ జ్వరం, దగ్గు వంటి వ్యాధులకు మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ జ్యోతి మాట్లాడుతూ,"ఎన్ సి డి ప్రోగ్రామ్ అంటే ఒక వ్యక్తి నుండి మరొక వ్యక్తికి వ్యాపించని దీర్ఘకాలిక వ్యాధుల నిర్ధారణకు సంబంధించినది. ఇవి జన్యు, పర్యావరణ, జీవనశైలి కారణాల వల్ల సంభవిస్తాయి. ప్రపంచవ్యాప్తంగా మరణాలకు ఇవే ప్రధాన కారణాలు కావడంతో భారత ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని ప్రారంభించింది" అని తెలిపారు.అలాగే ఆమె అన్నారు, "30 సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్కరూ క్రమం తప్పకుండా రక్తపోటు, మధుమేహం, రొమ్ము, గర్భాశయ, నోటి క్యాన్సర్లకు సంబంధించిన పరీక్షలు చేయించుకోవడం ద్వారా వ్యాధులను ముందుగానే గుర్తించి, చికిత్స పొందవచ్చు" అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎంటీ సూపర్వైజర్ దామోదర్ రెడ్డి, హెల్త్ అసిస్టెంట్లు కనకలక్ష్మి, సుజాత, భాస్కర్, ఆశా వర్కర్ పద్మ తదితరులు పాల్గొన్నారు



# కమిషనర్ ఆధ్వర్యంలో స్టాఫ్ మీటింగ్

జద్చర్ల అక్టోబర్ 23, (నిజం చెపుతాం)కమిషనర్ ఆధ్వర్యంలో గురువారం స్టాఫ్ మీటింగ్ పెట్టడం జరిగినది ఈ మీటింగ్ లో చర్చించిన అంశాలు ఇందిరమ్మ ఇండ్ల పురోగతి గురించి సాంక్షన్ అయిన వారు తప్పకుండా ఇల్లు నిర్మించుకునే విధంగా ప్రతి ఒక్క వార్డ్ ఆఫీసర్ మోటివేషన్ చేయగలరు తక్కువ ఇంటి స్థలం ఉన్నవారు కూడా ఇల్లు నిర్మించుకునేందుకు ప్రభుత్వము వెసులుబాటు కల్పించడం జరిగినది ఇంటి టాక్స్ అందరు బకాయిలు లేకుండా చెల్లించే విధంగా ప్రోత్సహించగలరు ట్రేడ్ లైసెన్సులు అందరూ తీసుకునే విధంగా వార్డ్ ఆఫీసర్లు కృషి చేయవలెను అక్రమ నిర్మాణాలు జరగకుండా వార్డులో ప్రతిరోజు బిల్ కలెక్టర్ మరియు వార్డ్ ఆఫీసర్లు గమనించగలరు ఇండ్లను రివిజన్ చేయాలని బిల్ కలెక్టర్లు తెలియజేయడం జరిగినది పిఎం ఎవైజియా టార్గెట్ 100% అయ్యే విధంగా కృషి చేయాలి అని స్టాఫ్ మీటింగ్లోసిబ్బందికితెలియజేయడం జరిగినది ఈ సమావేశంలో మున్సిపల్ మేనేజర్ లక్ష్మన్, ప్రవీణ్ , ఆర్ ఐ, లు అన్ని సెక్షన్ అధికారులు పాల్గొనడం జరిగింది





# కాల్వ రామిరెడ్డికి ఉత్తమ సామాజికవేత్త పురస్కారం



జడ్చర్ల అక్టోబర్ 23 (నిజం చెపుతాం) ప్రతి సంవత్సరం వివిధ రంగాల్లో విశేష కృషి చేసిన వారికి తెలంగాణ ఆర్ట్స్ కల్చరల్ అకాడమీ వారు పురస్కారాలను అందజేస్తుంటారు. ఈ సంవత్సరం సామాజిక సేవ రంగంలో చేసిన కృషికిగాను పట్టణానికి చెందిన కాల్వ రామిరెడ్డికి సామాజిక సేవ విభాగంలో ఉత్తమ సామాజికవేత్త పురస్కారాన్ని ఈనెల 26 ఆదివారం హైదరాబాదులోని భారతీయ విద్యాభవన్ ఆడిటోరియం లో ఈ పురస్కారాన్ని అందివ్వనున్నారని ఒక ప్రకటనలో తెలిపారు. కాల్వ రామిరెడ్డి గత కొన్ని సంవత్సరాలుగా వివిధ సామాజిక కార్యక్రమాల ద్వారా నిరుపేద విద్యార్థులకు,పేద ప్రజలకు చేయూతనిచ్చి సహాయం చేస్తున్నారు.బాదేపల్లి జడ్చర్లలోని శ్రీ రంగనాయక స్వామి దేవాలయం అభివృద్ధి కోసం ఆయన చేసిన కృషివెలకట్టలేనిది..అనిర్వచనీయం... అభినందనీయం.. శ్రీరంగనాయక స్వామి దేవాలయం పెద్దగుట్ట శ్రావణమాస ఉత్సవాలు ఘనంగా జరపడానికి ఆయన మనసుపెట్టి పని చేసారు. నిరంతరం ఒక తపస్సు లాగా దీక్ష బూని కనీవినీ ఎరుగని రీతిలో శ్రావణమాస ఉత్సవాలు చేసారు. పెద్ద గుట్ట మీద భక్తుల సౌకర్యార్థం మంటపాన్ని నిర్మించారు. కోనేటిని శుభ్రం చేయించి, పునర్నిర్మాణానికి పూనుకున్నారు. లక్షలాదిగా తరిలి వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులూ కలగకుండా నిత్య అన్నదానం.. వాహనాలు ఏర్పాటు.. త్రాగునీరు వంటివి సమకూర్చారు. జడ్చర్ల నియోజకవర్గంలో క్రీడాకారులకు వారికి అవసరమైన క్రీడా సామాగ్రిని అందించడంతో పాటు, అర్థిక సహకారం అందిస్తూ వారిని ప్రోత్సహిస్తున్నారు. పట్టణంలో గల మినీ స్టేడియంలో క్రీడాకారుల కోసం ఫ్లై వాక్ అసోసియేషన్ అనే సంస్థను స్థాపించి మైదానంలో అన్ని రకాల క్రీడల అభివృద్ధి కోసం కృషి చేస్తున్నారు. ముఖ్యంగా క్రికెట్ క్రీడాకారుల కోసం సొంత ఖర్చులతో క్రికెట్ నెట్,టర్ఫ్ వికెట్, ఫ్లడ్ లైట్స్ తో పాటు మైదానంలో అన్ని వైపులా లైట్లను అమర్చారు. ఫుట్ బాల్ క్రీడాకారుల కోసం పోల్స్ చేయించారు. అథ్లెటిక్స్ క్రీడాకారుల కోసం సామాగ్రిని అందించడంతో పాటు ప్రోత్సాహకాలు అందజేసారు. అలాగే యోగా,లాఫింగ్ ,వాకర్స్ కోసం సదుపాయాలు కల్పించారు.ప్రభుత్వ పాఠశాలల్లో, హాస్టల్లో చదివే విద్యార్థులకు బోధనా సామాగ్రితో పాటు హాస్టల్ లో ఫ్యాన్లు వంటివి అందజేశారు.

ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థుల ప్రతిభను గుర్తించి వారిని ప్రోత్సహించారు.

# పాములు కనిపిస్తే చంపకండి స్నేక్స్ క్యాచర్ శ్రీకాంత్



జడ్చర్ల అక్టోబర్ 23 (నిజం చెపుతాం) మిడ్జిల్ మండల కేంద్రంలో రిటైర్డ్ ప్రధాన ఉపాధ్యాయులు సామెల్ ఇంట్లో నుండి ఇంటి నిర్మాణానికి పెట్టిన ఇటుకలల్లో నాగుపాము కనిపించినది. వెంటనే స్నేక్ టీం జడ్చర్ల బూర్గుల రామకృష్ణారావు డిగ్రీ కళాశాల ప్రొఫెసర్ సదాశివయ్యకి చెప్పడంతో వారి స్టూడెంట్ వేముల గ్రామానికి చెందిన శ్రీకాంత్ డిగ్రీ రెండవ సంవత్సరం అదే కలశాలలో బి. జెడ్స్ రెండవ సంవత్సరం చదువుతున్నాడు. అతను వెంటనే వచ్చి నాగుపామును పట్టుకొని డబ్బలో వేయడం జరిగినదిఇటువంటి పాములను ఎన్నో పట్టానని చెబుతున్నాడు శ్రీకాంత్. వారి గురువు డాక్టర్ సదాశివయ్య శిక్షణచే పాములను పట్టుకోవడం నేర్చుకున్నాను అని గతంలో చాలా పాములు పట్టి అడవిలో వదిలిపెట్టడం ,కళాశాల ల్యాబ్ లో పెట్టడం జరిగిందని ఇంట్లో గాని, కార్యాలయాల్లో గాని ,పాఠశాలల్లో పాములు వచ్చినప్పుడు ప్రమాదకరంగా ఉన్న సందర్భాల్లో మాకు తెలియజేస్తే మేము సురక్షితంగా పాములను పట్టుకుంటాము అని తెలిపారు. సెల్ ఫోన్ నెంబర్. 6305452891


# జిల్లా ఉపాధి శాఖ ఆధ్వర్యంలో జాబ్ మేళా



మహబూబాబాద్, అక్టోబర్.23, టౌన్ రిపోర్టర్ (నిజం న్యూస్)జిల్లా ఉపాధి కార్యాలయం ఆధ్వర్యంలో మరీనా పెయింట్ ప్రైవేటు లిమిటెడ్, కరీంనగర్, కంపెనీలో ఖాళీగా ఉన్న అడ్మిన్ మేనేజర్, అకౌంట్స్, టెలికాలర్, స్టోర్ ఇంచార్జ్, హెచ్.ఆర్.టీమ్, డేటా ఎంట్రీ, లీగల్ టీమ్, ఆఫీస్ సబార్డినెట్ తదితర పోస్టులకు అర్హత కల్గిన 18-35 వయసు గల స్త్రీ,పురుష అభ్యర్థులకు ఉద్యోగవకాశాలను కల్పించుటకు తేది: 25.10.2025 న జిల్లా ఉపాధి కార్యాలయంలో జాబ్ మేళ నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి అధికారి టి. రజిత నేడు ఒక ప్రకటనలో తెలిపారు అర్హత, ఆసక్తి కల్గిన అభ్యర్థులు తేది: 25.10.2025 న ఉదయం 10.30 గం. ల నుండి మధ్యాన్నం 2.00 గం.ల వరకు జిల్లా కలెక్టరేట్ లోని ఎంప్లాయ్మెంట్ కార్యాలయంలో జరుగు జాబ్ మేళాకు తమ విద్యార్హతల సర్టిఫికెట్లు, రెజ్యూమ్ తో హాజరై ఈ అవకాశాన్ని సద్వినియోగపరచుకోవాలని జిల్లా ఉపాధి అధికారి కోరారు మరిన్ని వివరాలకు జిల్లా ఎంప్లాయ్ మెంట్ కార్యాలయంలో సంప్రదించి వివరాలు పొందవచ్చునని అన్నారు.

# కార్మికులు వారి కుటుంబాలు ఆరోగ్యంగా ఉంటేనే బొగ్గు ఉత్పత్తి సాధ్యం అవుతుంది..

**- సింగరేణి ఆసుపత్రుల్లో వైద్యం కోసం వచ్చే రోగులకు సరైన సౌకర్యాలు కల్పించాలి..**



రామగుండం అక్టోబర్ 23,( నిజం న్యూస్)మణుగూరు, గోదావరిఖని ఆసుపత్రుల్లో జరిగిన సంఘటనలకు కారకులైన వారిపై చర్యలు తీసుకోవాలి.ఏడు నెలలుగా నిలిచి పోయిన మెడికల్ బోర్డు ను వెంటనే నిర్వహించాలి. చీఫ్ మెడికల్ ఆఫీసర్ ను కోరిన గుర్తింపు సంఘం ఏఐటియుసి ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్.సింగరేణి లో కార్మికులు వారి కుటుంబాలు ఆరోగ్యంగా ఉంటేనే బొగ్గు ఉత్పత్తి సాధ్యం అవుతుందని,నిర్లక్ష్యం గా వ్యవహరిస్తే సంస్థ మనుగడకు ప్రమాదమని, కార్మికులకు,వారి కుటుంబాలకు,రిటైర్డ్ ఉద్యోగులకు సింగరేణి ఏరియా ఆసుపత్రుల్లో మెరుగైన వైద్యం అందించేందుకు చర్యలు తీసుకోవాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ సింగరేణి చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కిరణ్ రాజ్ ను కోరారు. గురువారం కొత్తగూడెం సింగరేణి ప్రధాన ఆసుపత్రి ని సందర్శించి అనంతం సి.ఎం.ఓ తో సింగరేణి లో ఉన్న ఆసుపత్రుల్లో జరుగుతున్న పరిణామాల పై మాట్లాడారు.సింగరేణి ఆసుపత్రుల్లో వైద్యం కోసం వచ్చే రోగులకు సరైన వైద్య సేవలు అందక కార్మికులు, వారి కుటుంబాలు, రిటైర్డ్ ఉద్యోగులు అనేక అవస్థలు పడుతున్నారని, వెంటనే యాజమాన్యం అన్ని రకాల మెడిసిన్స్ తో పాటు వైద్య పరీక్షలు నిర్వహించేందుకు వైద్య పరికరాలు ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.ఇటీవల గోదావరిఖని, మణుగూరులో జరిగిన సంఘటన లకు, కారకులైన వారిపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.అదేవిధంగా గత కొన్ని నెలలుగా మెడికల్ బోర్డు నిర్వహించడం లేదని, చాలా మంది కార్మికులు తీవ్ర అనారోగ్యానికి గురవడం వల్ల వారు విధులు నిర్వహించక అనేక అవస్థలు పడుతున్నారని వెంటనే మెడికల్ బోర్డు ఏర్పాటు చేసి వారికి, న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు.ఆసుపత్రుల్లో డాక్టర్ లు దురుసుగా వ్యవహరిస్తే సహించేది లేదని ఆయన పేర్కొన్నారు.ఉత్పత్తి దాహంతో కార్మికుల ఆరోగ్యాన్ని దెబ్బ తీయొద్దని,వారు ఆరోగ్యంగా ఉంటేనే బొగ్గు ఉత్పత్తి సాధ్యం అవుతుందని ఆయన అన్నారు.ఇంకా ఈ కార్యక్రమంలో.. ఏఐటియుసి కేంద్ర కార్యదర్శి వంగ వెంకట్ తో పాటు,తదితరులు ఉన్నారు.

# మాజీ ఎమ్మెల్యే డా. రాజయ్య ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీలో చేరిన టి. వెంకటస్వామి

వేలేరు అక్టోబర్ 23(నిజం న్యూస్ )హన్మకొండ జిల్లా వేలేరు మండల కేంద్రానికి చెందిన తాటి కాయల వెంకటస్వామి తెలంగాణ తొలి ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే డా. టి రాజయ్య ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి కీర్తి వెంకటేశ్వర్లు, మల్కిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి, మారబోయిన రాజు గౌడ్,అదరి వెంకన్న,వేలేరు గ్రామ కన్వీనర్ సూత్రపు సంపత్,ఎండిఫారుక్, ఇట్టబోయిన సంపత్ ,బొల్లం ప్రభాకర్,కొయ్యడ చిరంజీవి,బిఆర్ఎస్ ముఖ్య నాయకులు,పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.



# నేడు జరగనున్న బీసీ ధర్నాలో బీసీ లందరూ పాల్గొనాలి

**-బీసీ ఆజాద్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు క్యాతం మహేందర్**



జయశంకర్ భూపాలపల్లి(నిజం చెపుతాం)అక్టోబర్ 23: బీసీల రిజర్వేషన్ కోసం 24నా జరగనున్న ఛలో ఇందిరా పార్క్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బీసీ ఆజాద్ ఫెడరేషన్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు క్యాతం మహేందర్ ప్రైవేట్ వేదిక లో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ.. అక్టోబర్ 24 వ తేదీన బీసీలకు 42 శాతం రిజర్వేషన్ సాధించాలని జస్టిస్ ఈశ్వరయ్య, రిటైర్డ్ ఐఏఎస్ చిరంజీవిలు, విశారదన్ మహరాజ్ తలపెట్టిన ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కార్యక్రమంలో అధిక సంఖ్యలో బీసీ సంఘాలు, కుల సంఘాలు బీసీ కులస్తులు గ్రామస్థాయి నుంచి మండల జిల్లా స్థాయి వరకు ప్రతి ఒక్క బీసీ బిడ్డ పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. గత 75 సంవత్సరాలుగా బీసీ ప్రజానీకం విద్యా ఉద్యోగ రాజకీయ రంగాలలో ఎందుకు నష్టపోతున్నాం ఎలా నష్టపోతున్నాం ప్రతి ఒక్కరు తెలుసుకోవాలి తెలుసుకొని వాటిని సాధించే దిశగా ముందుకు సాగాలని అన్నారు. ఇప్పటివరకు నష్టపోయింది చాలు ఇకనుంచి అయిన వారి పిల్లల భవిష్యత్తు కోసం నిస్వార్థంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ ఆజాది ఫెడరేషన్ జిల్లా నాయకులు కృష్ణ, రమేష్, బిక్షపతి, సలీం ,లక్ష్మణ్ కుమార్, ఉమర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి కేసును శాస్త్రీయ ఆధారాలతో పూర్తి చేయాలి

**- జిల్లాఎస్పీ సుధీర్ రంగనాథ్. కేకన్, ఐపీఎస్**




మహబూబాబాద్, అక్టోబర్,23, క్రైమ్ రిపోర్టర్ (నిజ%శీ% న్యూస్)మహబూబాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలో గురువారం రోజు జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ సుధీర్ రంగనాథ్. కేకన్, ఐపీఎస్ ఆధ్వర్యంలో జిల్లా క్రైమ్ మీటింగ్ ఘనంగా నిర్వహించబడింది. ఈ సమావేశానికి జిల్లా పరిధిలోని అన్ని డీఎస్పీలు, సీఐలు, ఎస్సైలు పాల్గొన్నారు ఈ సందర్భంగా ఎస్పీ జిల్లా వ్యాప్తంగా నమోదైన క్రిమినల్ కేసుల దర్యాప్తు పురోగతిని సమీక్షించారు పెండింగ్లో ఉన్న కేసులు, మహిళా భద్రత, సైబర్ నేరాలు, అక్రమ రవాణాలు, గంజాయి నియంత్రణ చర్యలు, మరియు ప్రజా శాంతి భద్రత అంశాలపై సమగ్రంగా చర్చించారు. ప్రతి అధికారి నుండి వారి పరిధిలోని కేసుల వివరాలు తెలుసుకొని, దర్యాప్తు వేగవంతం చేయాలని, న్యాయం జరుగేలా ప్రతి కేసును శాస్త్రీయ ఆధారాలతో పూర్తి చేయాలని ఎస్పీ ఆదేశించారు. అలాగే, చట్టం అమలు పరంగా కఠినంగా ఉండడమే కాకుండా, ప్రజలతో సత్సంబంధాలు కొనసాగిస్తూ సేవా దృక్పథంతో పనిచేయాలని సూచించారు ఇటీవల జిల్లాలో రైతుల కోసం నిర్వహించిన యూరియా పంపిణీ కార్యక్రమం విజయవంతంగా, ప్రశాంతంగా జరిగేలా కృషి చేసిన పోలీస్ అధికారులకు మెమెంటో మరియు శాలువా కప్పి ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు ఈ అభినందనలు పోలీస్ స్టేషన్ లో ఉన్న ప్రతిఒక్కరికి వర్తిస్తుందని అన్నారు. ఈ సందర్భంలో విధుల్లో క్రమశిక్షణ, సమన్వయం, నిబద్ధతతో పాల్గొన్న అధికారుల పాత్రను ప్రశంసిస్తూ, మహబూబాబాద్ జిల్లా పోలీస్కు రాష్ట్రస్థాయిలో పేరు తెచ్చినందుకు అభినందించారు క్రైమ్ మీటింగ్ అనంతరం, కోర్ట్ డ్యూటీ లో అద్భుతంగా పనిచేసిన సీడో సిబ్బందికి ప్రశంసా పత్రాలను ఎస్పీ స్వయంగా అందజేశారు. విధుల్లో చూపిన నిబద్ధత, సమయపాలన, మరియు న్యాయ వ్యవస్థతో సమన్వయం చూపినందుకు అధికారులను ప్రోత్సహిస్తూ, ఇతర సిబ్బందికి స్ఫూర్తిదాయకంగా నిలవాలని సూచించారు ఈ కార్యక్రమంలో అదనంగా డీఎస్పీలు, సీఐలు, ఎస్సైలు, మరియు వివిధ యూనిట్ల ఇన్చార్జ్ అధికారులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో వేగం పెంచాలి జిల్లా కలెక్టర్





జయశంకర్ భూపాలపల్లి(నిజం చెపుతాం)అక్టోబర్ 23: గురువారం రేగొండ మండలం, లింగాలలో ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణ ప్రగతి ప్రాథమికోన్నత పాఠశాల, నర్సరీ, పారిశుధ్య పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లింగాలలో నిర్మాణం పూర్తి అయిన ఇండ్లు ప్రారంభోత్సవాలు చేసేందుకు సిద్ధం చేయాలని గనిర్మాణశాఖ అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఇందిరమ్మ ఇండ్లు లబ్ధిదారులు అల్లం స్వరూప, దొంగల సునీల్, పేరాల లలిత తదితరులు ఇళ్లను పరిశీలించారు. గ్రామంలో 50 ఇండ్లు మంజూరు చేశామని, ఇప్పటివరకు 7 ఇండ్లు పూర్తయ్యాయని మిగిలిన ఇండ్లు వివిధ దశల్లో నిర్మాణంలో ఉన్నాయని తెలిపారు. గృహ నిర్మాణ శాఖ అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేస్తూ నిర్మాణ పనులను వేగవంతం చేయాలని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన లబ్ధిదారులను ఇసుక సమస్య ఉందా స్లాబు ఎప్పుడు వేస్తారు, ఇప్పటివరకు ఎంత బిల్లు వచ్చింది వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఇప్పటివరకు దశల వారిగా బిల్లులు వచ్చాయని లబ్ధిదారులు తెలిపారు. మిగిలిన బిల్లులకు తక్షణమే ఎంబిలు రికార్డ్ చేస్తూ ప్రతిపాదనలు సమర్పించాలని ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మొక్కలు పంపిణీ చేసి ఇంటి ఆవరణలో మొక్కలు పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు మొక్కలు పెంచాలని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు శాలువా కప్పి జిల్లా కలెక్టర్ ను అభినందించారు. అనంతరం ప్రాథమికోన్నత పాఠశాలను, నర్సరీని పరిశీలించారు. గ్రామంలో సేకరించిన తడి పొడి వ్యర్థాలను డంపింగ్ యార్డ్ లకు తరలించాలని,డంపింగ్ యార్డును వినియోగంలో తీసుకురావాలని ఆదేశించారు. నర్సరీలో మొక్కలు పరిశీలించిన ఆయన ఖాళీ స్థలాల్లో మొక్కలు నాటాలని సూచించారు. తరగతిగదుల్లోకి వెళ్లి విద్యార్థులతో మాట్లాడారు. వారు చదువుతున్న పాఠాలను అడిగి తెలుసుకున్నారు. చదువులో ప్రతిభ కనబర్చాలని, విద్యపై ఆసక్తి పెంచుకోవాలని విద్యార్థులకు కలెక్టర్ సూచించారు. విలువలతో కూడిన విద్యను అందిపుచ్చుకునేలా ప్రోత్సహించాలని సూచించారు. సమాజంలో మంచి వ్యక్తులుగా ఎదగాలంటే క్రమశిక్షణ, పట్టుదల అవసరం అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులకు విద్యా ప్రమాణాలను బలపరిచేలా సూచనలు చేశారు. పిల్లలకు మంచి విద్యను అందించాలని ఆదేశించారు. ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులతో పాఠాలు చదివించి అభినందించారు. విద్యార్థుల హాజరు శాతం తక్కువగా ఉందని ఎక్కువగా వచ్చే విధంగా కృషి చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం విద్యార్థులు హాజరు శాతం తక్కువగా ఉందని బడిబాటిలో చేర్పించారా లేదని ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులను అమ్మానాన్న ఏం చేస్తుంటారని చేస్తుంటారని, మీరు బాగా చదువుకొని వృద్ధిలోకి రావాలని సూచించారు. ఈ కార్యక్రమాల్లో గృహ నిర్మాణ శాఖ పిడి లోకిలాల్, తహసిల్దార్ శ్వేత, ఎంపీడీవో వెంకటేశ్వర్లు, పాఠశాల హెచ్ఎం సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులకు నిరుపేద కుటుంబాలకు డబుల్ బెడ్రూం లు వెంటనే మంజూరు చేయాలి

**- జాతీయ అధ్యక్షుడు డాక్టర్ మంగళపల్లి హుస్సేన్**

**- రాష్ట్ర ప్రభుత్వం వెంటనే డబల్ బెడ్ రూములు మంజూరు చేయాలి హ్యూమన్ రైట్స్ డిమాండ్**




తొర్రూరు అక్టోబర్ 23(నిజం చెప్పుతాం)గురువారము స్థానిక మున్సిపల్ కేంద్రం చర్లపాలెం రోడ్డు మహబూబాబాద్ జిల్లా ఏర్పాటుచేసిన డబల్ బెడ్ రూమ్లో ను ఈరోజు సందర్శించిన హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ సోషల్ సర్వీస్ ఫర్ చేంజ్ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షుడు డాక్టర్ మంగళపెల్లి హుస్సేన్ టీం సభ్యులతో కలిసి డబుల్ బెడ్ రూములను పరిశీలన చేసి వారు గత కొద్దిరోజుల నుంచి చేస్తున్న దీక్షను సంఘీభావం తెలిపి మాట్లాడుతూ. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి. రాష్ట్ర మంత్రివర్యులు. స్పందించి స్థానిక శాసన సభ్యురాలు ఎమ్మెల్యే ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి అర్హులకు నిరుపేద కుటుంబాలకు తెల్ల రేషన్ కార్డు అర్హులకు ప్రభుత్వ ఉద్యోగం లేని కుటుంబాలకు మాత్రమే డబల్ బెడ్రూంలో మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. కొద్దిరోజుల నుంచి నిరంతర ప్రక్రియగా రాత్రింపగలు కష్టపడుతూ మహిళలు చేస్తున్న పోరాటానికి నిస్వార్థంగా అర్హులకు గుర్తించి స్థానిక అధికారుల సమక్షంలో ఎలాంటి వివక్షత లేకుండా కులమత బేధం లేకుండా పార్టీలకతీతంగా కేటాయించాలని హ్యూమన్ రైట్స్ కమిటీ ద్వారా కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు వైస్ ప్రెసిడెంట్ మిట్టపల్లి రాజకుమార్. గంధం లాలయ్య. మహబూబాబాద్ జిల్లా కమిటీ సభ్యులు గార వీరస్వామి. వరంగల్ జిల్లావేణు. నెల్లికుదురు మండలం శ్రీను. కృష్ణ. బాధితులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమ తరహాలో బిసి రిజర్వేషన్ల పోరాటానికి ఏకం కావాలి

- బిసిల్లారా ఇకనైనా మేల్కోండి...
- సకలజనుల తరహాలో ఉద్యమిద్దాం...
- బీసీ సంఘం జిల్లా అధ్యక్షులు, బిసి జెఏసి చైర్మన్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్



నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి అక్టోబర్ 23(నిజం న్యూస్)వరంగల్ జిల్లా నర్సంపేట పట్టణంలో బిసి సంక్షేమ సంఘం పట్టణ కార్యదర్శి గాండ్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో వరంగల్ జిల్లా అధ్యక్షులు నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్, డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ హాజరై బిసి రిజర్వేషన్ల పోరాటం రాష్ట్రంలో రోజు రోజుకు ఉధృతం అవుతున్న సందర్భంగా బిసిలంతా ఏకం కావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా డ్యాగల శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో రోజు రోజుకు బిసి రిజర్వేషన్ల పోరాటం ఉగ్రరూపం దాలుస్తుందని ఈ అవకాశాన్ని ఒడిసి పట్టుకుని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు వనుకు పుట్టే విధంగా ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం సకలజనుల సమ్మె తరహాలో బిసి జెఏసి ఆధ్వర్యంలో రాజకీయ పార్టీల జెండాలు పక్కన పెట్టి బిసి జెఏసి ఆధ్వర్యంలో బిసి జెండాలు పట్టుకుని రిజర్వేషన్లు సాధించుకునే వరకు ఉద్యమం చేసే సమయం ఆసన్నమైనదని అన్నారు. వరంగల్ గడ్డ అంటేనే పోరాటాల పురిటిగడ్డ అని అందులో నర్సంపేటకు ప్రత్యేక స్థానం ఉంటుందని గుర్తుచేశారు. వరంగల్ జిల్లా వ్యాప్తంగా బిసి లు కులాలకు అతీతంగా మేల్కోని 42 శాతం రిజర్వేషన్ల పోరాటంలో ఇప్పటికైనా బిసి లు రాజకీయ పార్టీలకు అతీతంగా జెండాలు పక్కన పెట్టి కులాలకు అతీతంగా అందరూ ఏకమై బిసి జెండాలు పట్టుకుని ఏకం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు చెన్నూరి రవి ముదిరాజ్, జిల్లా యూత్ అధ్యక్షుడు కడారి సురేష్ యాదవ్, బీసీ కార్మిక సంఘం నాయకులు బండి వెంకటేశ్వర్లు, చెన్నారావుపేట మండల మహిళా అధ్యక్షురాలు బండి విజయ, నర్సంపేట పట్టణ కార్యదర్శిలు గాండ్ల శ్రీనివాస్, శీరంశెట్టి రాజేందర్ లు పాల్గొన్నారు.

## తెలంగాణ రాజ్యాధికార పార్టీ లో చేరిన నందగిరి రమాదేవి గౌడ్





సంస్థాన్ నారాయణపురం,అక్టోబర్23,(నిజం చెపుతాం) తెలంగాణ రాజ్యాధికార పార్టీ వ్యవస్తాపక అధ్యక్షులు శాసనమండలి సభ్యులు,తీన్మార్ మల్లన్న ఆధ్వర్యంలో సీనియర్ జర్నలిస్టు నందగిరి రమాదేవి గౌడ్,కి పార్టీ కండవా కప్పి పార్టీలో చేర్చుకున్నారు.తెలంగాణ రాజ్యాధికార పార్టీ సీనియర్ నాయకులు బొంగు వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో పార్టీలో చేయడం చాలా సంతోషంగా ఉందని,పార్టీలో చేరేందుకు కృషి చేసిన బొంగు వెంకటేష్ గౌడ్,కి రమాదేవి గౌడ్ ధన్యవాదాలు తెలియజేశారు.తెలంగాణ రాజ్యాధికార పార్టీలో మహిళలకు సముచిత స్థానం ఉంటుందని పార్టీని గ్రామీణ స్థాయికి తీసుకెళ్లాలని ముఖ్యంగా మహిళలకు రాజ్యాధికార పార్టీలో 33 శాతం రిజర్వేషన్లు కల్పించాలని తెలంగాణ రాజ్యాధికార పార్టీలో మహిళల పాత్ర ఉండాలని ఆమె కోరారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు,తదితరులు,పాల్గొన్నారు.

## 42% బీసీ రిజర్వేషన్ చట్టాన్ని 9వ షెడ్యూల్లో చేర్చాలని మహాధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి..

- బాలు మహరాజ్-ధర్మ సమాజ్ పార్టీ మండల నాయకులు..



భూదాన్ పోచంపల్లి, అక్టోబర్ 23నిజం చెపుతాం (మహేష్) :- భూదాన్ పోచంపల్లి మండల కేంద్రంలో బీసీ ఎస్సీ ఎస్టీ జాక్ ఆధ్వర్యంలో 42 శాతం బీసీ రిజర్వేషన్ల సాధన కొరకు అక్టోబర్ 24న హైదరాబాద్ లో జరగబోయే ధర్నా కార్యక్రమం గురించి ప్రెస్ మీట్ నిర్వహించారు ఈ కార్యక్రమంలో దళితజన యువ సమాఖ్య మండల నాయకులు మస్కు బాలు మహరాజ్ మాట్లాడుతూ 24న జస్టిస్ ఈశ్వరయ్య, రిటైర్డ్ ఐఏఎస్ ఆఫీసర్ చిరంజీవి, బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ డా.విశారధన్ మహరాజ్, బాలరాజ్ గౌడ్ అన్ని బీసీ సంఘాల మద్దతుతో ఇందిరాపార్క్ వద్ద నిర్వహిస్తున్న భారీ ధర్నా కార్యక్రమానికి బీసీలందరు ఐక్యంగా పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం భవిష్యత్తు ప్రణాళిక మహా పోరాటాన్ని ప్రకటించినందున బీసీ ఎస్సీ ఎస్టీలందరు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో పోచంపల్లి మండల నాయకులు కొమ్ము సాయి కిరణ్ మహరాజ్, పాముకుంట్ల ప్రణయ్ మహరాజ్, దుబ్బాక భాస్కర్, దేవిగారి మహేష్, బొడ్డు సాయికిరణ్, చుక్క భాస్కర్, నూనె సాయి, కుక్క సంపత్, ఎర్రవాల గిరిబాబు, వంగూరి లింగస్వామి, మోగిలిపాక అనిల్, కొమ్ము రవి, జక్కి యాదగిరి, బొడ్డు భాస్కర్ తదితరులు పాల్గొన్నారు..

## పాఠశాల విద్యార్థులకు సోలార్ స్టడీ లాంప్స్ పంపిణీ





సంస్థాన్ నారాయణపురం,వావిళ్ళపల్లి,అక్టోబర్ 23,(నిజం చెబుతాం): సంస్థాన్ నారాయణపురం మండల పరిధిలోని వావిళ్లపల్లి గ్రామంలోని ఉన్నత ప్రాథమిక పాఠశాలలో నాంది కమ్యూనిటీ వాటర్ సర్వీస్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉచితంగా సోలార్ స్టడీ లాంప్స్ పంపిణి చేశారు.జిల్లా సరిహద్దు గ్రామాల్లో ఒకటి వావిళ్లపల్లి గ్రామం.మౌలిక వసతులకు దూరంగా ఉన్నది.విద్యార్థులు మెరుగైన వసతులు,ప్రోత్సాహన్ని కల్పిస్తే ఉన్నత విద్య చదువుకునే వారి సంఖ్య పెరుగుతుంది అని ప్రధానోపాధ్యాయులు అశోక్ రెడ్డి అన్నారు.సుమారు 10 వేల విలువ గల సోలార్ స్టడీ లాప్స్ విద్యార్థులకు అందించిన ఎన్ సి డబ్ల్యు ఎస్ సంస్థ వారికి పాఠశాల ఉపాధ్యాయ బృందం ధన్యవాదములు తెలిపారు.ఎన్ సి డబ్ల్యు ఎస్ అధికారి గిరి బాబు మాట్లాడుతూ ఆరోగ్యావంతమైన మనిషి రోజుకి 3-5 లీటర్ల నీరు త్రాగాలి.విద్యార్థులు ఆరోగ్యంగా ఉండాలి అంటే నిత్యం తమ చేతులను పరిశుభ్రం గా ఉంచుకోవాలి.స్వచ్ఛమైన త్రాగునీరు,చేతుల పరిశుభ్రత పైన అవగాహనా కల్పించారు.ఈ కార్యక్రమం పాఠశాల ఉపాధ్యాయులు,ప్లాంట్ ఆపరేటర్ రాము,గ్రామస్తులు గణేష్,పవన్,సాయి తదితరులు,పాల్గొన్నారు.


## స్కూల్ పిల్లలకు పెన్నులు పెన్సిళ్లు అందజేత



వలిగొండ అక్టోబర్ 23(నిజం చెపుతాం) మండల పరిధిలోని వేములకొండ గ్రామానికి చెందిన యాదాద్రి భువనగిరి జిల్లా మహిళా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షురాలు కెసిరెడ్డి నీరజ వెంకటేశ్వర్ రెడ్డి గురువారం స్కూల్ విద్యార్థిని, విద్యార్థులకు పెన్నులు, పెన్సిల్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు ఏర్పుల వెంకటేశం, మండల పరిషత్తు కో ఆప్షన్ సభ్యులు షేక్ రసూల్, నాయకులు బత్తుల శంకరయ్య, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# భువనగిరి తాసిల్దార్‌కు రైతుల సమస్యలపై వినతి

- కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను అమలు...?
- వరి కొనుగోలు కేంద్రాలు వెంటనే ప్రారంభించాలి...??
- రైతుల ఎలాంటి ఇబ్బందులు కలిగించకుండా వెంఠనే ధాన్యాన్ని కొనుగోలు చేయాలి...
- భువనగిరి జిల్లా అధ్యక్షులు ఊట్కూరు అశోక్ గౌడ్



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో: అక్టోబర్ 23(నిజం చెపుతాం)భారతీయ జనతా పార్టీ జిల్లా శాఖ పిలుపు మేరకు కిసాన్ మోర్చా పట్టణ,మండల శాఖ ఆధ్వర్యంలో భువనగిరి స్థానిక తాసిల్దార్ కు రైతుల సమస్యలపై మెమొరండం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి భారతీయ జనతా పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు ఊట్కూరు అశోక్ గౌడ్ పాల్గొని ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో వరంగల్ రైతు డిక్లరేషన్ లో రైతులకు ఇచ్చిన అన్ని హామీలను విస్మరించి గత 22 నెలలుగా రైతాంగానికి తీవ్ర అన్యాయం చేస్తుంది అని అన్నారు. ప్రధానంగా ఎటువంటి ఆంక్షలు లేకుండా 2 లక్షల రూపాయల వ్యవసాయ రుణమాఫీని అధికారంలోకి రాగానే అమలు చేస్తామని చెప్పి మాట తప్పిందని అన్నారు,రైతు భరోసా పేరుతో ఎకరాకు ఖరీఫ్ రబీ కలుపుకొని ఏడాదికి 15000 ఇస్తామని మేనిఫెస్టోలో పేర్కొని నేటి వరకు రైతులకు చెల్లించకుండా కాలయాపన చేస్తుందని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా వానకాలకు వరి కోతలు మొదలైన సందర్భంగా వెంటనే కొనుగోలు కేంద్రాలని ప్రారంభించాల్సిందిగా డిమాండ్ చేసారు. రుణమాఫీ కానటువంటి రైతులకు వెంటనే రుణమాఫీ చేయవలసిందిగా కోరారు.యాసింగి సీజన్లో కొనుగోలు చేసిన ధాన్యానికి వెంటనే బోనస్ వేయాల్సిందిగా డిమాండ్ చేసారు, ప్రధానమంత్రి ఫసల్ భీమాని వెంటనే అమలు చేయాల్సిందిగా డిమాండ్ చేస్తున్నాం అని అన్నారు.వరంగల్ రైతు డిక్లరేషన్ లో పది రకాల పంటలకు బోనస్ ఇచ్చి రైతన్ననికి అండగా నిలబడతామని చెప్పి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి తర్వాత కేవలం వడ్లకు మాత్రమే ఇస్తామని అంటున్నారు, సన్న వడ్లకు మాత్రమే ఇస్తామని రైతాంగాన్ని మోసం చేసిందని అన్నారు,త్వర త్వరగా రైతులకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చకపోతే భారతీయ జనతా పార్టీ జిల్లా సహాయ పక్షాన భారీ ఎత్తున ఆందోళన చేపడుతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో భువనగిరి పట్టణ అధ్యక్షులు రత్నపురం బలరాం,మండల శాఖ అధ్యక్షులు చీర్క సురేష్ రెడ్డి,జిల్లా ఉపాధ్యక్షులు జైనపల్లి శ్యాంసుందర్ రెడ్డి,పట్నం శ్రీనివాస్,మేడి కోటేష్,కిసాన్ మోర్చాక్ పట్టణ మండల అధ్యక్షులు తాడూరి బాలస్వామి,పడమటి మాణిక్యం రెడ్డి,జిల్లా కౌన్సిల్ మెంబర్ బబ్బురి సురేష్ గౌడ్,మండల ప్రధాన కార్యదర్శిలు నాగు వినోద్ కుమార్ మాటూరు అనిల్ గౌడ్,నాయకులు పాదరాజు ఉమాశంకర్,పట్నం కపిల్,వడ్డెబోయిన వెంకటేష్,మట్ట ఆంజనేయులు,వెంకటేష్ నాయక్,బూరుగు మణికంఠ,కొల్లోజు సతీష్,ఉడుత భాస్కర్,రత్నపురం శ్రీశైలం,ఎదగాని సంతోష్,మల్లికార్జున్,ఉషా కిరణ్,కనుకుంట్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి, సంక్షేమని చూసి ప్రతిపక్ష పార్టీ నాయకులు ఓర్వలేకపోతున్నారు : ప్రభుత్వ విప్ బీర్ల.





తుర్కపల్లి, అక్టోబర్ 23(నిజం చెపుతాం) : మండలంలోని వాసాలమర్రి గ్రామంలో మార్నింగ్ వక్ కార్యక్రమాన్ని నిర్వహించారు ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య .ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను చూసి ప్రతిపక్ష పార్టీ నాయకులు ఓర్వలేక పోతున్నారని... ప్రభుత్వం పై దుష్ప్రచారాన్ని చేస్తున్నారని అన్నారు. గ్రామంలో 141 ఇందిరమ్మ ఇండ్లకు గాను 94 ఇండ్లు నిర్మాణ దశలో ఉన్నాయని అన్నారు. 10 ఇండ్లకు నాలుగు లక్షల వరకు బిల్లు అకౌంట్లో పడిందని అన్నారు. గ్రామంలో ప్రాథమిక ,ఉన్నత పాఠశాలలు భవనాలు అసంతృప్తిగా ఉన్నాయని వాటిని కూడా త్వరలో పూర్తి చేస్తామని అన్నారు. గ్రామంలో ప్రతి ఇంటికి తిరుగుతూ ఇల్లు ఏ దశలో ఉంది......ఎన్ని బిల్లులు మంజూరయ్యాయి..... సమస్యలు ఏమైనా ఉన్నాయా.... అని ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు.లబ్ధిదారులకు ఏదైనా సమస్య ఉంటే సంబంధిత అధికారులను పిలిచి పరిష్కరించాలని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లను త్వరితగతిన పూర్తి చేసుకోవాలని, లబ్ధిదారులను కోరారు.గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు మొదటగా పూర్తి చేసుకున్న ఇంటి యజమానికి యాట పొట్టేలుతో సహా, పట్టు వస్త్రాలను అందజేస్తామని అన్నారు. అనంతరం వాసాలమర్రి గ్రామ పరిధిలోని పలువుల మైసమ్మ తల్లి దేవాలయం వద్ద సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు .ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హనుమంతరావు,మదర్ డైరీ చైర్మన్ గుడిపాటి మధుసూదన్ రెడ్డి, ఆర్డిఓ కృష్ణారెడ్డి ,ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య మహేందర్ రెడ్డి ,తహసిల్దార్ దేశ నాయక్, ఎంపీడీవో లెంకల గీతారెడ్డి ,కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ధనావత్ శంకర్ నాయక్, కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి పలుగుల శ్రీనివాస్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు భాస్కర్ నాయక్, మండల మహిళా అధ్యక్షురాలు తుమ్మల మమత తిరుపతిరెడ్డి ,జిల్లా ఎగ్జిక్యూటివ్ నెంబర్ డొంకని వెంకటేష్ యాదవ్, ఓబిసి జిల్లా కోఆర్డినేటర్ దేవరుప్పల ఐలయ్య, మండల ఉపాధ్యక్షులు భూక్య రాజారాం నాయక్, పనగట్ల సుదర్శన్ గౌడ్ ,బొత్త రాములు, ఓ బి సి మండల అధ్యక్షుడు రామగొని వెంకటేష్ గౌడ్, యూత్ అధ్యక్షుడు వల్లపు రమేష్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు సోన్నాయిల రఘు,పవన్ రాజ్ , మారగొని శ్రీరామ్మూర్తి, బోరెడ్డి మహిపాల్ రెడ్డి, గడ్డమీది నిఖిల్ గౌడ్, సముద్రాల వెంకటేష్, ఎలగల వెంకటేశ్వర్లు, బాలు యాదవ్ ,వంగ నారాయణరెడ్డి ,గుర్రాల కనకరాజు, చాడ కరుణాకర్ రెడ్డి ,దానబోయిన నరేష్,మాడోత్తు సుధాకర్ నాయక్, విద్యుత్ ఏఈ బిక్షపతి, ఎంపీఓ వెంకటేశ్వర్లు, ఎస్సై తక్యుద్దీన్ ,ఏటీఎం రమణ ,ఏపీఓ ఎర్ర నారాయణ, ,గ్రామస్తులు పాల్గొన్నారు.

## డ్రైనేజీలను శుభ్రం చేయించిన మాజీ కౌన్సిలర్ పంగారెక్క స్వామి



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో: అక్టోబర్ 23(నిజం చెపుతాం)భువనగిరి పట్టణ మున్సిపల్ పరిధిలోని స్థానిక 8వ వార్డు జంఖాన్ గూడెంలో మురికి కాలువలను వెంచర్ యజమానులు మూసివేయటంతో డ్రానేజీ చివరి వీధిలో మురికి కాలువలు పూర్తిగా మోరీ నీళ్ళు నిలిచి కుల్లి పోయిన దుర్వాసన రావడంతో అక్కడి ప్రాంత ప్రజలకు చాలా ఇబ్బందులకు గురవుతున్నారని తాజా మాజీ కౌన్సిలర్ పంగరెక్క స్వామి పురపాలక సిబ్బందితో శుభ్రం చేయించి మురుగు కాలువలో నిల్వ ఉన్న మురుగు నీటిని తొలగించే కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో కోప్షన్ సబితా గోపాల్,సానిటరీ ఇన్స్పెక్టర్ రజిత,జవాన్ నర్సింగ రావు, మున్సిపల్ సిబ్బంది వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## ఉచిత గాలికుంటు వ్యాధి టీకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి



తుర్కపల్లి, అక్టోబర్ 23(నిజం చెపుతాం) : ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల పశు వైద్యాధికారి డాక్టర్ రామచంద్రారెడ్డి అన్నారు. గురువారం తుర్కపల్లి మండలం గోపాలపురం గ్రామంలో జాతీయ గాలికుంటు నివారణ కార్యక్రమంలో భాగంగా ఉచిత గాలికుంటు నివారణ వ్యాధి టీకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశువుల్లో గాలికుంటు వ్యాధి సోకడం వలన పశువుల్లో పాల ఉత్పత్తి తగ్గిపోవడం అబార్షన్ కావడం జరుగుతుందని అన్నారు. రైతులు తీవ్రంగా ఆర్థికంగా నష్టపోవడం జరుగుతుందని రైతులందరూ ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో దత్తాయి పెల్లి డాక్టర్ రామారావు ఎస్ శేఖర్, ఎల్ ఎస్ ఏ రాఘవేందర్, ఎండి శంషుద్దీన్ ,గోపాలమిత్రలు ఎన్ వీరు,తలారి బాలేష్, రైతులు పాల్గొన్నారు.

# సాధువెల్లిలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



యాదగిరిగుట్ట,అక్టోబర్23(నిజంచెపుతాం) మండలంలోని సాధువెల్లి గ్రామంలో అజీవ రైతు ఉత్పత్తిదారుల (ఎఫ్ పీ ఓ) ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గురువారం ఆజీవ ఎఫ్ పి ఓ డైరెక్టర్ కోక్కుల కొండ అరుణ, ఏఈఓ ప్రణయ్ రెడ్డితో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే రైతులు ధాన్యాన్ని గిట్టుబాటు ధరకు అమ్ముకోవాలని రైతులకు సూచించారు. దళారుల మాటలు నమ్మి మోసపోవద్దన్నారు.ఈ కార్యక్రమంలో జీపిఓ ఆంజనేయులు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సుంకె ప్రసాద్,సీఈఓ మహేష్,మీస వెంకటేశం, హమాలీ సంఘం నాయకులు సుంకె నరసింహులు, ఏనుగుల నర్సింగరావు,సుధాకర్,బిక్షపతి మరియు రైతులు పాల్గొన్నారు.

# విలేకరులను ఇబ్బందులకు గురిచేస్తున్న వ్యక్తుల పట్ల మీడియా ఐక్యతను చాటాలి

**- పత్రిక విలేఖరి సింగం కృష్ణ**



సంస్థాన్ నారాయణపురం,అక్టోబర్23,(నిజం చెపుతాం):విలేకరులకు ఇబ్బందులు కలిగిస్తున్న వ్యక్తుల పట్ల మీడియా అంత ఐక్యం కావాలి ప్రముఖ పత్రిక విలేఖరి సింగం కృష్ణ.ఈ నేపథ్యంలో ఆయన మాట్లాడుతూ సమాజంలో ప్రింట్,ఎలక్ట్రానిక్ మీడియా నాలుగో స్తంభంగా పనిచేస్తుంది.సమాజంలో జరుగుతున్న అన్యాయాలను ప్రశ్నిస్తూ సమాజాభివృద్ధికి మీడియా సోదరులందరూ కలిసికట్టుగా పని చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు.నీతి నిజాయితీతో పని చేసే విలేకరులను సమాజంలో కొంతమంది వ్యక్తులు విలేకరులను అవమానింపజేసేలా సమాజానికి కీడు చేసే వ్యక్తులతో దుష్ప్రచారాలు చేసి దిగజారుడు పనులకు పునుకున్నారని,ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.మీడియా ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా పనిచేస్తూ సమాజ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తుందని జర్నలిస్టులలో ఏ ఒక్క వ్యక్తికి కూడా సమస్యలు,ఇబ్బందులు ఎదురైన మీడియా అంతా ఏకమై సహాయ సహకారాలను అందించుకుంటూ అంతా ఏకమై సమస్యలను ఎదుర్కోవాలని ఆయన కోరారు.

# రైతులను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం



ఆలేరు అక్టోబర్ 23 (నిజం చెపుతాం) కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు రైతులకు ఇచ్చిన హామీలను ఏ ఒక్కటినీ అమలు చేయకుండా రైతులను నట్టేట ముంచిందని యాదాద్రి భువనగిరి జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి చంద మహేందర్ గుప్తా ఆవేదన వ్యక్తం చేశారు.రైతు సమస్యలు పరిష్కరించాలని బీజేపీ ఆలేరు మండల పట్టణ కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో గురువారం ఆలేరు తహసిల్దార్ కార్యాలయం ఎదుట నిర్వహించిన ధర్నా కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాలను వేగవంతం చేయాలని,ధాన్యానికి బోనస్ ఇవ్వాలని (దొడ్డు %ం% సన్న రకాలు) భూమిలేని రైతు కూలీలకు రూ.12,000 సాయం అందించాలని,రైతు భరోసా ఎకరానికి రూ.15,000 చెల్లించాలని,2 లక్షల రుణమాఫీని షరతులు లేకుండా అందరికీ అమలు చేయాలని డిమాండ్ చేశారు.అదే విధంగా ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకాన్ని రాష్ట్రంలో అమల్లోకి తీసుకువచ్చి పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.అనంతరం రైతు సమస్యలపై వినతి పత్రం ఎమ్మార్వో ఆంజనేయులుకు అందజేశారు.మండల పట్టణ అధ్యక్షులు పూజారి కుమారస్వామి గౌడ్, నంద గంగేష్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు అన్ని వసతులు కల్పించాలని, తడిసిన ధాన్యానికి గిట్టుబాటు ధర ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మండల పట్టణ ప్రధాన కార్యదర్శులు శేషత్వం అమరేందర్, ఎలగల వెంకటేష్, జిల్లా నాయకులు వడ్డేమాన్ నరేందర్, బందెల సుభాష్, తోట మల్లయ్య, సురేష్, కుమ్మరిండ్ల లక్ష్మి నరసింహారెడ్డి, కంతుల శంకర్, తెరల శంకర్, మండల నాయకులు కంతి రవి, శేషత్వం అర్చన, వడ్డేపల్లి కిషన్, కట్ట అమరేందర్ రెడ్డి, అంకం శ్రీనివాస్, గిరిబోయిన పరుశరాములు, నేరెళ్ల రాజు, గాజుల సారయ్య, పిన్నింటి రవీందర్ రెడ్డి, జాలపు రాజిరెడ్డి, ఎగ్గిడి సంపత్, శివ, జన్నె శ్రీను, కళ్లెపు మధు, స్వామి తదితరులు పాల్గొన్నారు.

# ఆలేరు పట్టణంలో హొటళ్ల తనిఖీలు







**- ట్రేడ్ లైసెన్స్‌పై అవగాహన**

ఆలేరు అక్టోబర్ 23 (నిజం చెపుతాం)యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలో గురువారం రోజున హొటళ్లపై తనిఖీలు నిర్వహించారు.పట్టణంలోని భాను మేస్,ఆర్.ఆర్. బిర్యానీ సెంటర్ లలో అధికారులు పరిశీలనలు నిర్వహించి,పరిశుభ్రత మరియు అనుమతులపై సమీక్షించారు.ఈ సందర్భంగా పట్టణ వ్యాప్తంగా ఉన్న అన్ని షాపు యజమానులకు ట్రేడ్ లైసెన్స్ తప్పనిసరిగా తీసుకోవాలని అవగాహన కల్పించారు.వ్యాపారం నిర్వహించేందుకు లైసెన్స్ తీసుకోవడం అవసరమని,లైసెన్స్ లేకుండా వ్యాపారం చేస్తే చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో శ్రీయుత కమిషనర్ బి.శ్రీనివాస్,మేనేజర్ బి.జగన్ మోహన్ మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆలేరు బీజేపీ నాయకుల ఆగ్రహ దహన నిరసన



ఆలేరు అక్టోబర్ 23 (నిజం చెపుతాం)గో సంరక్షకులపై తుపాకి కాల్పులు జరిపిన గుండాలను కఠినంగా శిక్షించాలని డీజీపీ కార్యాలయానికి వెళ్లిన రాష్ట్ర బీజేపీ అధ్యక్షులు నాగం రామచంద్రరావు ని మరియు ఇతర బీజేపీ నాయకులను పోలీసులు అక్రమంగా అరెస్ట్ చేసి జైలుకు తరలించడాన్ని ఆలేరు పట్టణ మరియు మండల బీజేపీ నాయకులు తీవ్రంగా ఖండించారు.ఈ సందర్భంగా ఆలేరు పట్టణంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేస్తూ బీజేపీ నాయకులు ఆగ్రహ నిరసన వ్యక్తం చేశారు.ప్రభుత్వ తీరును తీవ్రంగా విమర్శిస్తూ ప్రజాస్వామ్య హక్కులను అణగదొక్కే ప్రయత్నమని ఆందోళన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు నంద గంగేష్,మండలాధ్యక్షుడు పూజారి కుమారస్వామి,పట్టణ ప్రధాన కార్యదర్శులు సుంకరి సృజన్ కుమార్ గౌడ్,వెలగల వెంకటేష్,జిల్లా సెక్రటరీ కమిటికారి కృష్ణ,జిల్లా కౌన్సిల్ సభ్యుడు వడ్డేమాన్ నరేందర్,జిల్లా నాయకులు దశరథ,సముద్రాల శ్రీనివాస్,శక్తికేంద్ర ఇంచార్జ్ వడ్డేపల్లి కిషన్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో ప్రజాబాట కార్యక్రమం



వలిగొండ అక్టోబర్ 23 (నిజం చెపుతాం) ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన విద్యుత్ శాఖ ప్రజాబాట కార్యక్రమాన్ని గురువారం స్థానిక విద్యుత్ ఏఈ జె.నరసింహ ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ సందర్భంగా ఏఈ మాట్లాడుతూ ప్రతి మంగళ, గురు, శనివారాలలో విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ల మధ్య ఉన్న లూజు వైర్ల సమస్యలతో పాటు చెట్ల పొదలను తమ సిబ్బందితో కలిసి తొలగిస్తున్నట్లు ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో లైన్మెన్లు పబ్బు కృష్ణ, నల్ల రాములు, అసిస్టెంట్ లైన్మెన్ పరుశురాం, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# ఘనముగా వైభవంగా మహబూబ్ సుహానీ దర్గా గంధోత్సవం


**- మైనారిటి కమిటీ ఆధ్వర్యములో**

**- గంధాన్ని ఊరేగిస్తున్న ముస్లిం, మైనార్టీ కమిటీ సభ్యులు**

**డిండి అక్టోబర్ 23, నిజంచెపుతాం:డిండి మండల కేంద్రాములో**






గ్యార్మీ మాసాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలోని మహబూబ్ సుహానీ దర్గా వారోత్సవాములో భాగముగా నేడు గంధోత్సవ కార్యక్రమాన్ని డిండి పట్టణ ముస్లిం, మైనార్టీ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా స్థానిక షాదీఖానా నుంచి గండోత్సవము బయలుదేరిన స్వామి వారి గంధో త్సవం ఖవ్వాలి భక్తి పాటలు, డప్పు చప్పుళ్ల నడుమ ఊరేగిస్తూ అర్ధరాత్రి వరకు దర్గాకు చేరుకుంది. స్వామికి గంధం, దట్టీలు, పూలు, మాలీదా సమర్పించి భక్తులు తమ మొక్కులను తీర్చుకు న్నారు. శుక్రవారం దర్గా వద్ద భక్తులకు అన్నదానం కార్యక్రమము ఉంటుందని కమిటీ అధ్యక్షులు షేఖ్ ఉమర్ తెలిపారు. ఇట్టి గండోత్సవమునకు వివిధ రాజకీయ పార్టీల నాయకులు గ్రామ ప్రజలు భక్తులు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ కమిటీ అధ్యక్షుడు ఉమర్, ప్రధాన కార్యదర్శి ఖయ్యూం, కాంగ్రెస్ పార్టీ మండల మైనారిటి అధ్యక్షులు మహమ్మద్ అబ్దుల్ ఖాదర్, సీనియర్ నాయకులు పోలా వెంకటేష్, బాధమోని శ్రీనివాస్ గౌడ్, బి ఆర్ యస్ పట్టణ యూత్ అధ్యక్షులు రశీద్, పట్టణ అధ్యక్షులు గిరమోని శ్రీను, అయ్యుబ్ ఖాన్, ఖదీర్, అబ్దుల్ కలీమ్, అబ్దుల్ సలీమ్, నసీర్, నీరంజన్, జవ్వద్, ఖయ్యుమ్, అబ్దుల్లా, బాబా, జహం గీర్, ఇస్మాయిల్, యూత్ కమిటీ సభ్యులు అవైజ్, సోహైల్,మొహమ్మద్ అఫ్నాన్, మొయిన్, జానీ, సమీర్, జహీర్, ఫిర్దోస్, హుస్సేని, ఇంతియాజ్, బాబా, షేఖ్ సోహెల్, సయ్యద్ బాబా, హాజీ, మీట్టు, ఆసీఫ్, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు సరైన భోజనం అందించాలి

**- బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు పన్నాల చంద్ర శేఖర్ రెడ్డి**



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో: అక్టోబర్ 23(నిజం చెపుతాం)భారతీయ జనతా యువ మోర్చా యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు పట్నం కపిల్ ఆధ్వర్యంలో మోటకొండూరు మండలం జ్యోతిబా పూలే బాలికల గురుకుల కళాశాలలో గత కొంత కాలంగా విద్యార్థినిలు చాలా ఇబ్బందులు పడుతుంటారు అని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత్ రావుకి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు పన్నాల చంద్ర శేఖర్ రెడ్డి మాట్లాడుతూ...మహాత్మ జ్యోతి రావు గురుకుల కళాశాలలో చదువుకున్న విద్యార్థులు మా దృష్టికి తీసుకువచ్చిన విషయం మీకు తెలియజేస్తున్నాము అని గత 17 రోజులుగా వంట మాస్టర్ లేకుండా వారి కింద పని చేసే మహిళలతో వంట వండించడం జరుగుతుంది వాళ్ళకి వంట చేసి చేయరాక నానా అవస్థలు పడుతూ... పిల్లలకు ఏదో రకంగా వండి పెట్టడం జరుగుతుంది దానివల్ల పిల్లలు తినలేక పస్తులు ఉండలేక పోతున్నారు. ఆ అన్నం తిని అనారోగ్యానికి గురై చాలా మంది విద్యార్థులు ఇంటి బాట పట్టారు అని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి విద్యా శాఖను మీ దగ్గర ఉంచుకొని ఎన్నో అద్భుతాలు సృష్టిస్తానని చెప్పి కనీసం విద్యార్థులకు కడుపునిండా భోజనం లేని దుస్థితిలో ఉన్నరాని ప్రభుత్వం వెంటనే ఇట్టి సమస్యను పరిష్కరించాలని తెలిపారు.ఈ సమస్యను స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ విప్,బీర్ల ఐలయ్య వెంటనే స్పందించి పరిష్కరించాలి అన్నారు, విద్యార్థులకు మంచి భోజనం అందించే విధంగా చూడాలని కోరారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి చందా మహేందర్,యువ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి దయ్యాల కుమారస్వామి,యువర్ మోర్చా నాయకులు కొలిచిలిమా మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

# కృష్ణాజిల్లాలో కురుస్తున్న భారీ వర్షాలు





**- మునిగిపోయిన రహదారులు**

**- అవస్థలు పడుతున్న ప్రజలు**

**- లోతట్టు ప్రాంతాలు జలమయం**

మచిలీపట్నం, నిజం న్యూస్, కృష్ణా జిల్లా బ్యూరో బంగాళా ఖాతంలో అల్పపీడన ద్రోణి కారణంగా కృష్ణా జిల్లాలో గత రెండు రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్నాయి.జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా వర్షాలు కురుస్తుండటంతో ప్రజల సంచారం వేల వేల బోయింది.మరీ ముఖ్యంగా రోజువారి జీవనోపాధి కోసం కష్టపడే నిరుపేదలు,కార్మికులు,చిరు వ్యాపారస్తులు అల్లాడి పోయారు.బుధవారం రాత్రి నుండి ప్రారంభమైన వర్షం గురువారం మధ్యాహ్నం 2 గంటల వరకు ఏక ధాటిగా కురుస్తూనే ఉంది.అప్పుడప్పుడు మాత్రమే ప్రజలకు కాస్త ఉపశమనం కలిగించే విధంగా కొద్దిసేపు తెరపించటం,తిరిగి భారీ వర్షం కురవటం జరిగింది.జిల్లా కేంద్రం మచిలీపట్నంలో దాదాపు 11 సెంటీ మీటర్ల వర్షం కురిసిందంటే ఏ స్థాయిలో భారీ వర్షం కురిసిందో అర్థం చేసుకోవచ్చు.పట్టణంలో ప్రధాన రహదారి కోనేరు సెంటర్ నుండి జిల్లా పరిషత్ వరకు.అలాగే కోనేరు సెంటర్ నుండి కోటావారి తుల్ల సెంటర్,చింతచెట్టు సెంటర్ వరకు రోడ్లు పూర్తిగా మునిగి పోయాయి.డ్రైనేజీలు పొంగి పొర్లు తున్నాయి.పారిశుధ్యం అస్తవ్యస్తంగా మారింది.లోతట్టు ప్రాంతాలు జలమయం కాగా,ప్రధాన రహదారులతో పాటు, అంతర్గత రహదారులు సైతం నీటి మునిగాయి.బస్టాండ్ లో మోకాలు లోతు వరకు నీరు నిలిచి పోయింది.ప్రయాణికులు నానా అవస్థలు పడ్డారు.రోడ్లపై తిరగటానికి కూడా వీలు లేకుండా పెద్ద ఎత్తున వర్షపు నీరు నిలిచిపోవడంతో ప్రజలు నానా అవస్థలు పడ్డారు.ద్విచక్ర వాహనాలు మొరాయించటంతో కొందరు వాహన దారులు నిలిచిన నీటిలో వాహనాలను తీసుకు వెళ్లలేక నానా ఇబ్బందులు పడ్డారు.ఏకధాటిగా కురుస్తున్న భారీ వర్షాలు కారణంగా ముందస్తు జాగ్రత్త కోసం జిల్లాలో ప్రైవేటు, కార్పొరేటు,ప్రభుత్వ విద్యాసంస్థలకు జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ సెలవు ప్రకటించారు.అలాగే కళాశాలలకు సైతం ఆయా విద్యా సంస్థలు సెలవులు ప్రకటించారు.గంటల తరబడి వర్షపు నీరు రహదారులపై నిలిచి ఉండటంతో జన సంచారం ఉదయం పూట చాలా తక్కువగా కనిపించింది.

# ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి మర్యాదపూర్వకంగా కలిసిన సానా సతీష్



కాకినాడ, అక్టోబర్ 23 (నిజం ప్రతినిధి):ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ని గురువారం రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో దేవాలయాల అభివృద్ధి, సనాతన సంప్రదాయాల పరిరక్షణ, భక్తుల సౌకర్యాల పెంపు వంటి అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. సతీష్ బాబు ప్రాంతీయ దేవాలయాల అభివృద్ధికి అవసరమైన నిధుల కేటాయింపు, యాత్రికులకు అవసరమైన మౌలిక సదుపాయాల ఏర్పాటుపై మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. మంత్రి గారు ఈ ప్రతిపాదనలను సానుకూలంగా పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఇద్దరు నేతలు ఆధ్యాత్మిక పర్యాటకాన్ని ప్రోత్సహిస్తూ రాష్ట్రం సాంస్కృతిక వారసత్వాన్ని నిలబెట్టే దిశగా ప్రభుత్వము కృషి కొనసాగిస్తుందని తెలిపారు.

# ఆదిత్య డిగ్రీ కళాశాలలో క్యాన్సర్ పై అవగాహన సదస్సు

**- ఆరోగ్యకరమైన అలవాట్లే వ్యాధులను దూరం చేస్తాయి.**
**- డా.అడబాల మాధవి.**




కాకినాడ, అక్టోబర్ 23 (నిజం ప్రతినిధి):స్థానిక ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాల జాతీయ సేవా పథకం మరియు కాకినాడ ఐడిఏ సంయుక్త ఆధ్వర్యంలో రొమ్ము క్యాన్సర్ నివారణ మరియు బాలికల సాధారణ సమస్యల పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి ఈ వి ఎల్ నాయుడు తెలిపారు.క్యాన్సర్ అవగాహన మాసోత్సవాలలో భాగంగా యుక్తవయస్సులో బాలికలకు రొమ్ము క్యాన్సర్ నివారణ మరియు మహిళల సాధారణ సమస్యలపై అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి డాక్టర్ నాయుడు అధ్యక్షత వహించగా, గౌరవ అతిథిగా ఐ డి ఏ కార్యదర్శి డాక్టర్ అడ్డాల సత్యనారాయణ, ముఖ్యఅతిథిగా ఆత్మీయ హాస్పిటల్ గైనకాలజిస్ట్ డాక్టర్ అడబాల మాధవి విచ్చేశారు. అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ నాయుడు మాట్లాడుతూ ఈ విధమైన అవగాహన కార్యక్రమాలు చాలా అవసరమని, ముందు జాగ్రత్తలు తీసుకోవడానికి ఉపయోగపడతాయని అన్నారు. ఈ కార్యక్రమానికి గౌరవ అతిథిగా విచ్చేసిన కాకినాడ ఐడిఏ కార్యదర్శి డాక్టర్ అడ్డాల విద్యార్థులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఆహార నియమాలపై ప్రసంగించారు.ముఖ్య అతిథి డాక్టర్ మాధవి మాట్లాడుతూ రొమ్ము క్యాన్సర్ రొమ్ము కణజాలంలో కణాలు అసాధారణంగా మరియు అదుపులేకుండా పెరగడం వలన ఏర్పడే కణితి (గడ్డ) రొమ్ము క్యాన్సర్. ఇది శరీరంలోని ఇతర భాగాలకు కూడా వ్యాపించవచ్చు అని వివరించారు వ్యాధి లక్షణాలను తెలియజేశారు. రేడియేషన్ థెరపీ, కీమోథెరపీ,హార్మోన్ థెరపీ,టార్గెటెడ్ థెరపీ వంటి అంశాలతో పాటు, క్యాన్సర్ రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు మరియు స్త్రీ సంబంధమైన సాధారణ వ్యాధుల గురించి మాట్లాడారుఈ కార్యక్రమాన్ని నిర్వహించిన ఎన్ ఎస్ ఎస్ , ఐ డి ఏ బృందాన్ని ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, డిగ్రీ కళాశాలల సెక్రెటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణా రెడ్డి అభినందించారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సత్యనారాయణ, ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం అధికారులు టి తేజేశ్వరరావు, డి అశ్విని మరియు వాలంటీర్లు పాల్గొన్నారు.

# బ్రాందీ షాపులను తనిఖీ చేస్తున్న ఎమ్మెల్యే చిన్నరాజప్ప

కాకినాడ, అక్టోబర్ 23 (నిజం ప్రతినిధి): పెద్దాపురం లో గల బ్రాందీ షాపుల్లో ఎమ్మార్పీ ధరలు, అమ్మకాలను ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప గురువారం పరిశీలించారు. నాణ్యమైన, బ్రాండెడ్ మద్యాన్ని మాత్రమే విక్రయించాలని, అధిక ధరలకు అమ్మకాలు సాగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఆయన వివిధ రకాల మద్యం సీసాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో రాజా సూరి బాబు రాజు, నిమ్మకాయల రంగనాగ్, నూనే రామారావు స్థానిక నేతలు పాల్గొన్నారు.




## జన్మభూమి ఎక్స్ ప్రెస్ హాల్ట్ సాధించిన అనితర సాధ్యుడు ఎమ్మెల్యే నల్లమిల్లి



తూర్పుగోదావరి జిల్లా (అనపర్తి)చల్లా శ్రీనివాస్.. జిల్లా బ్యూరో.. అక్టోబర్, 23.,నిజం చెపుతాం న్యూస్.. అనపర్తి ప్రాంత ప్రజల చిరకాల వాంఛ అనపర్తి రైల్వే స్టేషన్ కు జన్మభూమి ఎక్స్ ప్రెస్ హాల్ట్. అనపర్తి రైల్వే స్టేషన్ నుండి అటు విశాఖపట్నం గానీ, ఇటు విజయవాడ, హైదరాబాద్ తదితర ప్రాంతాలకు నిత్యం వేలాదిమంది వ్యాపార కలాపాల కోసం అనపర్తి రైల్వే స్టేషన్ ద్వారా ప్రయాణాలు కొనసాగిస్తుంటారు. అయితే అటు రాజమండ్రి ఇటు సామర్లకోటలకు 26 కిలోమీటర్ల దూరంలో మాత్రమే ఉండడం చేత ఈ స్టేషన్ కి సూపర్ ఫాస్ట్ ఎక్స్ప్రెస్ లు తక్కువ సంఖ్యలో హాల్ట్ సౌకర్యం ఉండడంతో ప్రయాణికులు తరచుగా ఇబ్బంది పడుతున్నారు. అప్పట్లో నల్లమిల్లి మూలారెడ్డి ఎమ్మెల్యేగా ఉండగా అనపర్తికి తిరుమల ఎక్స్ప్రెస్ వంటి ట్రైన్లకు ఆయన హాల్ట్ సౌకర్యం ఇప్పించారు. తర్వాత ఏ ప్రజా ప్రతినిధి ఒక్క ట్రైన్ హాల్ట్ కూడా సాధించలేకపోయారు . మరలా 2014లో నల్లమిల్లి మూలారెడ్డి తనయుడు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత అప్పటి ఎంపీ మురళీమోహన్ సహకారంతో శేషాద్రి ఎక్స్ప్రెస్, రత్నాచల్ ఎక్స్ప్రెస్ ల హాల్టులు ఇప్పించి ప్రయాణికుల కష్టాలు తీర్చగలిగారు. అయితే జన్మభూమి ఎక్స్ప్రెస్ హాల్ట్ కూడా ఉంటే ఎక్కువ ప్రయోజనం ఉంటుందని ప్రయాణికులు కోరడంతో ఆనాడు ఆయన అందుకోసం కూడా గట్టి ప్రయత్నాలు చేశారు. ప్రయత్నం ఫలించే ముంగిట కేంద్రంలో అనుకోని రాజకీయ కారణాలతో ఆ ప్రయత్నానికి బ్రేక్ పడింది.తర్వాత వచ్చిన వైసీపీ ప్రభుత్వ పాలనలో ఈ దిశగా ఎటువంటి ప్రయత్నాలు జరగలేదని స్థానికులు నిరుత్సాహం వ్యక్తం చేశారు. మరలా 2024 ఎన్నికల ప్రచారంలో నల్లమిల్లి రామకృష్ణారెడ్డి పురందేశ్వరిలకు ప్రయాణికులు మొరపెట్టుకోవడం వారు సాధించి తీరుతామని హామీఇచ్చారు.గెలిచిన మరుక్షణమే జన్మభూమి ఎక్స్ప్రెస్ హాల్ట్ కోసం ఎమ్మెల్యే నల్లమిల్లి గట్టి ప్రయత్నాలు మొదలుపెట్టారు. ఎంపీ పురందేశ్వరితో కలిసి ఢిల్లీ వెళ్లి రైల్వే మంత్రిని కలిసి విజ్ఞప్తి చేశారు.వారు దపాలుగా రైల్వే శాఖకు సదరు విషయాన్ని నివేదించారు కాకపోతే అటు సామర్లకోటకు గానీ ఇటు రాజమండ్రి కి గానీ కేవలం 25 కిలోమీటర్ల దూరంలో మాత్రమే అనపర్తి రైల్వే స్టేషన్ ఉండడం చేత సూపర్ ఫాస్ట్ ఎక్స్ప్రెస్ కి మరొక హాల్టివ్వడం అంత చిన్న విషయం కాదు. క్లిష్టతరమైన పని అయినప్పటికీ అసాధ్యాన్ని సుసాధ్యం చేయడం ఎమ్మెల్యే నల్లమిల్లికి వెన్నతో పెట్టిన విద్య అన్నట్లు హాల్ట్ సాధించారు.ఇచ్చిన మాట కోసం ఎందాకైనా వెళ్లే తత్వం ఎమ్మెల్యే నల్లమిల్లిదని, పట్టు వదలని విక్రమార్కుడిగా నిత్యం జన్మభూమి ఎక్స్ప్రెస్ హాల్ట్ కోసం పురందేశ్వరి సహకారంతో ప్రయత్నాలు కొనసాగిస్తూనే వచ్చారని అనపర్తి నియోజకవర్గ ప్రజలు ఎమ్మెల్యే నల్లమిల్లికి బ్రహ్మరథం పడుతున్నారు. తను నియోజకవర్గ ప్రజల కలను సాకారం చేయడమే లక్ష్యంగా ఆయన తన ప్రయత్నాన్ని ముమ్మరం చేశారు. ఎట్టకేలకు గంగను తెచ్చిన భగీరథుని వలె ఎమ్మెల్యే నల్లమిల్లి తన ప్రయత్నంలో అపూర్వ విజయం సాధించారు. అనపర్తి నియోజకవర్గం తో పాటు మండపేట, రామచంద్రపురం తదితర నియోజకవర్గాల ప్రజలకు కూడా ఎంతగానో ఉపయోగపడే ఈ హాల్ట్ సౌకర్యం తీసుకురావడం నల్లమిల్లి సాధించిన అతి గొప్ప విజయం గా అభివర్ణించటంలో ఎంత మాత్రం అతిశయోక్తి లేదు.ముఖ్యంగా అనపర్తి ప్రాంతం నుండి వ్యాపారాలకు వెళ్లే వర్గానికి ఈ హాల్టు ఒక వరం లాంటిది. కేవలం మాటలకే పరిమితం అవుతున్న రాజకీయ నాయకులు ఉంటున్న నేటి తరుణంలో తన తొలి హయాంలో రెండు ట్రైన్లకు రెండో దఫా మరొక ట్రైనుకి హాల్ట్ సాధించి విమర్శకుల నుండి కూడా ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ప్రశంసలు అందుకున్నారు. మరొక ప్రజాహిత హామీ నెరవేర్చి టైగర్ నల్లమిల్లిగా నిలిచిన తరుణంలో నల్లమిల్లి అభిమానులు ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డికి జేజేలు కొడుతున్నారు.

# హ్యూమానిటీ క్లబ్ ఆవిష్కరణకు తొలి అడుగులు ప్రారంభించిన మోడరన్ అధినేత లయన్ డాక్టర్ జి. వి. రావు



ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా (రామచంద్రపురం)చల్లా శ్రీనివాస్.. జిల్లా బ్యూరో... అక్టోబర్ 23..నిజం చెపుతాం న్యూస్...రామచంద్రపురం మోడరన్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ లయన్ జి.వి.రావు యూనివర్సల్ సింగిల్ ఫ్యామిలీ భావనతో త్వరలో ప్రారంభించనున్న మోడరన్ హ్యూమానిటీ క్లబ్ ఆవిష్కరణలో భాగంగా గురువారం తొలి అడుగు వేసారు.ఈ సందర్భంగా పెదపూడి మండలం గొల్లల మామిడాడకు చెందిన ప్రముఖ విద్యావేత్త, ప్రత్యూష విద్యాసంస్థల అధినేత మురళీని హ్యూమానిటీ క్లబ్ యూనిట్ చైర్మన్ గా ఆహ్వానిస్తూ ఆయన కుటుంబ సభ్యులను జి. వి. రావు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ ప్రతిపాదన పట్ల ప్రత్యూష మురళి కుటుంబ సభ్యులు సంతోషాన్ని వ్యక్తపరిచి సానుకూలంగా స్పందించినట్లు జి. వి. రావు పేర్కొన్నారు. అలాగే ప్రత్యూష మురళి ద్వారా 30 మంది సభ్యత్వం తీసుకొనడానికి కార్యచరణ రూపొందించినట్లు జి. వి. రావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని దశలవారీగా విస్తృతం చేసేలా ప్రణాళిక రూపొందించినట్లు జి. వి. రావు విలేకరులకు తెలిపారు.

# విజయవంతంగా ముగిసిన చలో విజయవాడ ధర్నా

**- ఆంధ్రప్రదేశ్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్ అసోసియేషన్ (ఏ ఎస్ హెచ్ ఏ)**

కాకినాడ, అక్టోబర్ 23 (నిజం ప్రతినిధి):గురువారం విజయవాడలోని ధర్నా చౌక్ వద్ద జరిగిన “చలో విజయవాడ” ధర్నాలో రాష్ట్రం నలుమూలల నుండి సుమారు 1000 మంది వైద్యులు, ఆసుపత్రి ప్రతినిధులు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.కాకినాడ జిల్లా నుండి 80 మంది సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం గర్వకారణం.ఈ మహా ధర్నా ద్వారా ప్రైవేట్ హాస్పిటల్స్ ఎదుర్కొంటున్న సమస్యలను ప్రజల ముందూ, ప్రభుత్వ ముందూ బలంగా ఉంచారు.తదనంతరం, ఆరోగ్యశాఖ మంత్రి గారు నేడు సాయంత్రం 4 గంటలకు ఆశ కార్యవర్గాన్ని చర్చలకు ఆహ్వానించారు




# కనకదుర్గమ్మా...అడ్డుకోవమ్మా

**- మళ్ళీ మొదలైన ఆక్రమణ**
**- చోద్యం చూస్తున్న టౌన్ ప్లానింగ్**
**- అధికారం ఎవరిదైనా ఆక్రమణదారుడి హవా..**
**- కలెక్టరేట్ ఉత్తర్వులు బేఖాతరు**
**- ఆలయచైర్మన్ ఆక్రమణలను అడ్డుకట్ట వేయాలి**



కాకినాడ, అక్టోబర్ 23 (నిజం ప్రతినిధి):
విత్తు ఒకటి నాటితే చెట్టు మరోకటి మొలవదు. అదే చందంగా తయారయ్యింది కాకినాడ నగరంలో ఆక్రమణదారుల పరిస్థితి. కాకినాడ నగరంలో పెరిగిపోతున్న జనాభాకు తోడుగా అభివృద్ధి చేయకపోయినా ఫర్వాలేదు కానీ ఆక్రమణలు మాత్రం తగ్గడం లేదని పలువురు ప్రజలు గోలపెడుతున్నారు. ఈ కోవలోనే స్థానిక సినిమారోడ్డు సంతచెరువువద్ద కొలువైన కనకదుర్గమ్మవారి ఆలయం నిలుస్తుంది . ఈ ఆలయం చెంత మురుగు డ్రైనేజీని ఆక్రమించి గత వైసీపీ హయాంలో దుకాణాలు నిర్మించారు. అంతేకాదు ఇక్కడ వున్న అమ్మవారి గుడికి అడ్డం వస్తుందన్న నెపంతో గత వైసీపీ పాలకులు కౌన్సిల్ తీర్మానంతో ఏర్పాటు చేసిన తెలుగుదేశంపార్టీ వ్యవస్థాపకుడు, మాజీ ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు విగ్రహాన్నే అక్కడ నుంచి తొలగించారు. అటువంటిది ఈ గుడిపక్కనే ఉన్న కొబ్బరికాయల వ్యాపారి సాక్షాత్తు గుడి ప్రాంగణాన్ని ఆక్రమించేసి వ్యాపారం సాగిస్తుంటే ఆలయ ఈవోగానీ, పాలక మండలిగానీ నోరుమెదకపోవడం దారుణమని భక్తులు పేర్కొంటున్నారు. కనకదుర్గమ్మ గుడివద్ద ఉన్న ఆక్రమణలపై ఈ ఏడాది జనవరి 27న కలెక్టరేట్లో ఫిర్యాదు చేయగా ఆర్.సి.నెం.0577/2025-జి4 పేరుతో నమోదైంది. అనంతరం ఫిబ్రవరి 1న ఇక్కడున్న ఆక్రమణదారుడైన కొబ్బరికాయల వ్యాపారిని అక్కడనుంచి తొలగించగా, పలుకుబడి ఉపయోగించి లాబీయింగ్ చేసినా ఫలితం దక్కలేదు. తిరిగి తోపుడు బండిపై వ్యాపారం మొదలెట్టాడు. దాదాపు పది నెలలు గడుస్తుండగా దసరా ఏర్పాట్లు పురస్కరించుకుని తోపుడు బండిని కాస్తా పక్కనబెట్టి మళ్ళీ యధావిధిగా గుడి ప్రాంగణం వద్ద ఆక్రమణలకు సిద్ధమయ్యాడు. కలెక్టరేట్ అధికారులు ఆదేశించినా ఇక్కడ మళ్ళీ పాగా వేసేందుకు కొబ్బరికాయల వ్యాపారి బరితెగింపు మొదలైంది. ఈ ఆక్రమణ విషయమై సచివాలయ సిబ్బంది వెళ్లి దుకాణం తొలగించాలని కోరగా, తాను ఏళ్ల తరబడి వ్యాపారం చేస్తున్నానని, తనకు గుడి చైర్మన్, జనసేన నాయకుడు తోట సుధీర్ అండదండలున్నాయని చెప్పడం విశేషం. కానీ ఇలా రాజకీయ నేతల పలుకుబడి ఉపయోగిస్తుంటే, వారికి తెలిసి జరుగుతోందా లేక వారిని పక్కదారి పట్టిస్తున్నారో తెలియని పరిస్థితి నెలకొంది. ఇక్కడ కొబ్బరికాయల వ్యాపారం చేస్తున్న దుకాణదారుడు దేవదాయశాఖకు చెందిన వేలంపాటలో పాల్గొని డబ్బులు కూడా బాకీపడినట్టు ఆలయ ఈవో తెలిపారు. అంతేకాకుండా ఈ ఆలయం గుమస్తా గుడి మూసేసిన అనంతరం ఇక్కడ కొబ్బరికాయల కొట్టువద్ద అధికంగా కనిపించడం దేనికి సంకేతమో దేవదాయశాఖ అధికారులకే తెలియాలి. అంతేకాకుండా ఇక్కడ జరుగుతున్న లాలూచీ వ్యవహారంపై దేవదాయశాఖ అధికారులు దృష్టిసారించాలి. బకాయిదారులపట్ల ఈవో చూసి చూడనట్టు వ్యవహరించడంపై అనేక అనుమానాలకు తావిస్తోంది. ఆలయ ప్రతిష్టకు భంగం వాటిల్లేలా వ్యవహరిస్తున్న ఈ వ్యవహారంపై ఆలయ చైర్మన్ తోట సుధీర్ ఇకనైనా దృష్టిసారించి ఆక్రమణలకు అడ్డుకట్ట వేయాలని భక్తులు కోరుతున్నారు.

# నకిలీ మద్యాన్ని విక్రయిస్తే ఉపేక్షించం




కాకినాడ, అక్టోబర్ 23 (నిజం ప్రతినిధి):కూటమి ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు నాణ్యమైన మద్యాన్ని సరఫరా చేస్తోందని, నకిలీ మద్యాన్ని విక్రయిస్తే వారిని ఏ మాత్రం ఉపేక్షించేది లేదని తెలుగుదేశం పార్టీ కాకినాడ పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పెంకే శ్రీనివాస్ బాబా స్పష్టం చేశారు. తెదేపా కార్యాలయంలో గురువారం ఏర్పాట చేసిన మీడియా సమావేశములో ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రత్యేక మద్యం విధానాన్ని తీసుకువచ్చి, నాణ్యమైన మద్యాన్ని అందుబాటులోకి తెచ్చిందన్నారు. ముఖ్యంగా, అక్రమ మద్యం అమ్మకాలను అరికట్టేందుకు, నాణ్యతను తెలుసుకునేందుకు ప్రభుత్వం ‘ఏపీ ఎక్సైజ్ సురక్ష యాప్’ను రూపొందించిందని తెలిపారు.మద్యాన్ని కొనుగోలు చేసే ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా బాటిల్‌పై ఉన్న క్యూఆర్ కోడ్‌ను ఈ యాప్ ద్వారా స్కాన్ చేసి, తాము కొనుగోలు చేసేది నకిలీ మద్యమా లేక నాణ్యమైనదా అన్న విషయాన్ని తెలుసుకోవచ్చని శ్రీనివాస్ బాబా పేర్కొన్నారు. ఈ యాప్ వినియోగంపై ప్రతి గ్రామంలోనూ ప్రజలకు విధిగా అవగాహన కల్పించాలని ఆయన పిలుపునిచ్చారు.తమ ప్రభుత్వం నకిలీ మద్యం తయారీ ఎక్కడా జరగకుండా, అలాంటి మద్యం అమ్మకాలు జరగకుండా పకడ్బందీగా చర్యలు తీసుకుందని, అందులో భాగంగానే క్యూఆర్ కోడ్‌తో కూడిన యాప్‌ను అందుబాటులోకి తెచ్చిందని శ్రీనివాస్ బాబా వివరించారు. ఈ సమావేశములో ఇ ఏ నాయుడు, పెంకే సత్యనారాయణ పాల్గొన్నారు.

# కాకినాడలో యూత్ హాస్టల్ ఏర్పాటు చేయాలి

**- కేంద్ర మంత్రిని కోరిన కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్**

కాకినాడ, అక్టోబర్ 23(నిజం ప్రతినిధి): జిల్లా కేంద్రం కాకినాడలో కేంద్ర ప్రభుత్వ యూత్ హాస్టల్ పథకం కింద అధునాతన సౌకర్యాలతో యూత్ హాస్టల్ ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని కాకినాడ పార్లమెంట్ సభ్యుడు తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆయన గురువారం కేంద్ర క్రీడలు, యువజన సర్వీసుల శాఖ మంత్రి మాన్సుఖ్ మాండవియాకు లేఖ రాశారు. సముద్ర తీర ప్రాంతం ఉన్న కాకినాడ నగరం పర్యాటకంగా, పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతుందన్నారు, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో కాకినాడ, అమలాపురం, రాజమండ్రి తదితర ప్రాంతాల్లో అత్యధికంగా ఉన్న యువత కు ఉపయోగకరంగా ఉండేలా అత్యాధునిక హంగులతో కాకినాడలో యూత్ హాస్టల్ ఏర్పాటు చేయాలని కోరారు. తద్వారా స్థానిక యువతకు ఉపయోగకరంగా ఉండడంతో పాటు, ఇతర రాష్ట్రాల క్రీడలు, స్టడీ టూర్, విజ్ఞాన విహార యాత్రలు కోసం వచ్చే యువతకు సురక్షితమైన వసతి కల్పించేందుకు అవకాశం ఏర్పడుతుందని ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ తెలిపారు.



# ఈనెల 26న విశ్రాంత ఉద్యోగుల గోల్డెన్ జూబ్లీ వేడుకలు




కాకినాడ, అక్టోబర్ 23(నిజం ప్రతినిధి): ఈనెల 26వ తేదీన కాకినాడ అర్బన్ తహశీల్దార్ కార్యాలయంలో ఉన్న పెన్షన్ భవనంలో ఏపీ స్టేట్ గవర్నమెంట్ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఉమ్మడి తూర్పు జిల్లా బ్రాంచి గోల్డెన్ జూబ్లీ వేడుకలను నిర్వహిస్తున్నారు. ఈ వేడుకలకు జిల్లాకు చెందిన ప్రజా ప్రతినిధులు, అధికారులు అధిక సంఖ్యలో హాజరవుతారని చెప్పారు. గురువారం పింఛనుదారులు భవనంలో జిల్లా అధ్యక్షులు కే పద్మనాభం, రాష్ట్ర సంఘం అధ్యక్షుడు పీఎస్ఎస్ఎన్వి శాస్త్రిలు విలేకరులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పద్మనాభం, శాస్త్రిలు మాట్లాడుతూ గోల్డెన్ జూబ్లీ వేడుకలు సందర్భంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. కొన్ని కార్యకలాపాలు సభ్యులకు స్వచ్ఛందంగా నిర్వహిస్తుందని వాటిని వివరించారు. ప్రతినెల క్రమం తప్పకుండా సభ్యుల సమావేశం నిర్వహించి చేసిన కార్యక్రమాలు చేయబోయే వాటిని తెలియజేస్తున్నామన్నారు. వచ్చే 2026 జనవరి, ఫిబ్రవరిలో సభ్యులకు లైఫ్ సర్టిఫికెట్లను జారీ చేస్తామన్నారు. అలాగే ప్రముఖులు, జాతీయ నేతలు జయంతులను ఘనంగా నిర్వహిస్తున్నమన్నారు. డిసెంబర్ 15 పింఛన్దారుల దినోత్సవం నిర్వహిస్తామని చెప్పారు. కావున వేడుకలను పింఛనుదారులు కుటుంబ సభ్యులతో హాజరు కావాలని పద్మనాభం, శాస్త్రిలు కోరారు ఈ సమావేశంలో జిల్లా సంఘం ప్రధాన కార్యదర్శి టీ నూకరాజు, రాష్ట్ర సంఘం కార్యదర్శి షేక్ ఇబ్రహీం, అసోసియేషన్ల ప్రెసిడెంట్లు ఎన్ వెంకట్రావు, సిహెచ్వి సరోజిని, జిల్లా సంఘం కోశాధికారి వి శేషగిరి, రాష్ట్ర కార్యదర్శి షాజిదా తదితరులు పాల్గొన్నారు.